Vol. XI
No. 5

31st July, 1974
(Wednesday)
9 Sravan, 1896 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

### CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 361 |
| Starred Qn. Sl. No. 909 - Postponed for further supplementaries. | .. | |
| Short-notice Questions and Answers: | .. | 388 |
| Written Answers to Questions (Unstarred Questions.) | .. | 393 |
| Calling attention to matters of Urgent Public Importance: re: Shortage of tractor tyres in the State. | .. | 408 |
| Papers laid on the Table: Summary of recommendations of the Administrative Reforms Commission (November 1969). | .. | 413 |
| Announcement: re: Time for receipt of amendments to | .. | 413 |
| 1. A. P. Factories and Establishments (National, Festival and other Holidays) Bill, 1974. | | |
| 2. A. P. (Andhra Area) Irrigation Works (Levy of Compulsery Water Cess) Amendment Bill, 1974. | | |
| 3. A. P. Re-enacting and Repealing Bill, 1974. | | |
| Statement (by Minister for Health and Medical) re: Adulteration of Ghee. | | 413 |

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL.B

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

| | Pages |
|---|---|
| Business of the House. | 414 |
| Government Bills : | |
| 1. Registration (Andhra Pradesh Amendment) Bill, 1974. (Passed) | 414 |
| 2. Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1974 - (as passed by the Legislative Council) — Passed. | 424 |
| Message (from the Chairman, Legislative Council) : | |
| re : Returning, without any recommendation, the A. P. Appropriation (No. 4) Bill, 1974. .. | 450 |
| Announcement : | |
| re: Last date for withdrawal of nominations for all Committees. .. | 451 |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DFBATES

## OFFICIAL REPORT

---

Fiftyseventh day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 31st July, 1974.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair.)

### ORAL ANSWERS TO QUESTIONS

8.30-a.m.

#### Establishment of a Demonstration sponge Iron Plant in Kothagudem

991—

*4584 Q.-Sri V. Srikrishna (Mangalagiri) (Put by Sri A. Sriramulu):—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether the Government propose to establish a Demonstration Sponge Iron Plant at Kothagudem with the assistance of the United Nations Development Programme;

(b) if so, what is the capital outlay and the annual production of the said plant; and

(c) the probable employment potential under the Plant?

The Minister for Public Works (Sri Ch Venkata Rao deputised Minister for the Industries) :-

(a) Yes Sir.

(b) The capital outlay of the project is estimated to be of the order of about Rs. 4 crores and the annual production capacity of the plant is 30,000 tonnes.

(c) The project is estimated to generate direct employment of about 300 persons and indirect employment of about 2,000 persons.

(శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—అధ్యక్షా, దీనికి కామన్ వెల్తు కంట్రీస్ గాని, ఇతర కంట్రీస్ గాని మనకు ఏదైనా సహాయం చేస్తున్నవా? ఇది కేవలం పబ్లిక్ రంగంలోనా? జాయింట్ రంగంలోనా?)

శ్రీ సి హెచ్. వెంకటరావు:-యునైటెడ్ నేషన్స్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ అని ఒకటి—యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ అని

---

* An asterisk before the name indicates confirmation by the Member.

ఒకటి—యీ రెండూ మనకు సహాయం చేస్తున్నవి. ఇది మన కంట్రీలో మొదటి ప్రాజెక్టు. It is the first of its kind in the country Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (గూడూరు) :—దీని నిర్మాణ కార్యక్రమం ఎపుడు ప్రారంభమవుతుంది? ఇది ఎప్పటికి పూర్తవుతుంది?

శ్రీ సి హెచ్. వెంకటరావు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేటు గవర్నమెంట్, యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ వారితో అగ్రిమెంట్ అయినది. 74 అక్టోబరులో —The experts are expected to arrive, As soon as they arrive the necessary work will commence?

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, అది పబ్లిక్ సెక్టారులో ఉన్నది అనుకొంటున్నాను. ప్రపంచంలో ఇది చాలా హైలీ ఎడ్వాన్స్డు టెక్నాలజీ. ఇది ప్రభుత్వ వెంచర్‌లో ఉండటం కరెక్ట్. జాయింట్ వెంచర్‌లో ఇంకొక ప్రాజెక్టుకు అవకాశం ఉన్నది. ఏ దేశంవారైనా వచ్చి హెల్ప్ చేస్తామంటే జాయింట్ వెంచర్‌కు మీరు యాక్సెప్టు చేస్తారా?

శ్రీ సి హెచ్. వెంకటరావు :—ఇది ప్రభుత్వ రంగంలో పెట్టడం జరుగుతున్నది. యునైటెడ్ నేషన్స్‌వారు 1 3 కోట్లు అసిస్టెన్స్ ఇస్తున్నారు. దానితో మనం పెడుతున్నాం. అది సక్సెస్‌ఫుల్‌గా జరిగినప్పుడు మిలిగినవికూడ పెట్టడానికి అభ్యంతరం లేదు. మన దేశంలో ఇది మొదటిసారిగా పెడుతున్నాము. బాగా జరుగుతుందని అనుకొంటున్నాము. ఇతర దేశాలవారు ఎవరైనా వచ్చి పెడతామంటే అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు.

## Expansion of the Sigareni Colleries

902—

*4297 Q.-Sri Nallapareddy Sreenivasul Reddy:—Will the hon. Minister for Industries be pleased to state:

(a) whether there is any proposal to expand the Singareni Colleries to set up coal production;

(b) what is the estimated cost of the expansion programme;

(c) whether the Central Govt. will share the expenditure;

(d) what is the state's share of investment in the Colleries; and

(e) whether the expansion programme will be completed in Fifth Plan Period?

Sri Ch. Venkata Rao:—(a) Yes, Sir.

(b) Rs. 60 crores.

(c) Yes, Sir.

(d) Rs. 5 crores in the share capital.

(e) The Management of the Singareni Colleries Company is taking all necessary steps in the matter and it is hoped that it will be completed during the V Plan Period.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ ఎక్స్‌పేన్షన్ కార్యక్రమం వల్ల ఎంతమందికి అధికంగా మీరు ఉద్యోగాలు చూపగలుగుతారు ?

శ్రీ జె. వెంగళరావు :—ఇంకా సుమారు 40 వేలమందికి అదనంగా వస్తుంది. ఇపుడు 30 వేలమంది ఉన్నారు. ప్రెజంట్ ప్రొడక్షన్ 5 6 మిలియన్ టన్స్. ఐదవ ప్రణాళికలో యీ ఎక్స్‌పాన్షన్ అయితే—12 మిలియన్ టన్స్.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—రాష్ట్ర ప్రభుత్వముయొక్క వాటా ఎంత ? కేంద్ర ప్రభుత్వంయొక్క వాటా ఎంత ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—రాష్ట్ర ప్రభుత్వం ఐదవ ప్రణాళికలో 5 కోట్ల రూ.లు షేర్ కేపిటల్ క్రింద కంట్రిబ్యూషన్ ఇస్తున్నది. సెంట్రల్ గవర్నమెంట్ 4.7 కోట్లు షేర్ కేపిటల్‌గా, 27 కోట్లు లోన్‌గా ఇస్తున్నది. టోటల్ ఎక్స్‌పేన్షన్ ప్రోగ్రామ్‌కు మొత్తం 60 కోట్లు అవుతుంది.

శ్రీ జి. భూపతి (నేరెళ్ళ) :—సింగరేణి కాలరిస్‌లో గత రెండు సంవత్సరాలనుండి బొగ్గు ఉత్పత్తి తగ్గిందా ? అందుకుగల కారణాలు ఏమిటి ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—లేదు. పెరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—సింగరేణి కాలరీస్ వారు ఆ చుట్టుప్రక్కల సర్వే చేశారు. అశ్వరావుపేట ఏరియా దగ్గర కొంత మంచి బొగ్గు పడిందని వినికిడి. అక్కడ కూడ ఎక్స్‌టెండ్ చేయటానికి, క్రొత్త పిట్స్ త్రవ్వటానికి ప్రభుత్వం దగ్గర ప్లాన్ ఏదైనా ఉందా ? ఉంటె ఆ వివరాలు చెబుతారా ?

శ్రీ జె. వెంగళరావు :—ఇపుడు ఎక్స్‌పేన్షన్ - మణుగూరు ప్రాంతంలో - గోదావరికి అవతల చర్ల, గౌరిదేవిపేట ప్రాంతంలో—ఆదిలాబాదు జిల్లాలో చెన్నూరు ప్రాంతంలో రామగుండం ప్రాంతంలో ఎక్కువగా ఎక్స్‌పేన్షన్ వస్తుంది. అశ్వరావుపేట ప్రాంతానికి వచ్చేటప్పటికి చాలా కాలం పడుతుంది.

## Starting of one unit of Oboresin at Karimnagar

903—

* 4490 Q.– Sri D.Venkatesam (Kuppam):—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether it is a fact that the Small Industries Extensions Traning Institute has suggested to Government to start one Unit of Oboresin, a liquid form of chillies at Karimnagar;

(b) if so, what would be the estimated cost of this Project; and

(c) whether the Government will consider to start one such Project at Guntur also where large quantity of chillies are produced?

Sri Ch. Venkata Rao:— (a) Yes, Sir. It is Oloresin and not oberasin.

(b) Rs. 7.00 lakhs.

(c) Yes, Sir, as soon as the supply of alcohol position is improved.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఛిల్లీస్ ప్రొడక్షన్ మనకు ఎక్కువ వుంది ఫారెన్‌కు ఎక్స్‌పోర్టు జరిగే అవకాశం వుంది అని ప్లానింగు మంత్రిగారు చెప్పారు. అటువంటప్పుడు ఇటువంటి ప్రతిపాదన ప్రభుత్వదృష్టిలో ఉన్నదా? ఉంటే అది ఎక్కడ స్టార్టు చేయాలని అనుకొంటున్నారు?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—దానికి సంబంధించిన స్కీము ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో వుంది. ఎవరయినా ప్రయివేట్ ఎంటర్‌ప్రైసర్స్ వస్తే ఆ స్కీము ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ డి. వెంకటేశం :—గవర్నమెంటు సెక్టార్‌లో పెట్టే ఆలోచనలేదా?

శ్రీ సిహెచ్. వెంకటరావు :— ఆ స్కీము ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉంది. ప్రయివేట్ ఎంటర్‌ప్రిజర్స్ వస్తే వారికి ఆ స్కీము ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ డి. వెంకటేశం :— ఆ ఛిల్లీస్ ప్రొడక్షన్ దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ రంగంలో ప్రభుత్వం పెట్టేదానికి యోచనచేసి, వెంటనే దానిని ప్రారంభించటానికి యోచన చేస్తారా?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—అది ఆలోచిస్తాము.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఇప్పుడు గుంటూరులో మొత్తం ఎంత క్వాంటిటీ ఛిల్లీస్ దొరుకుతున్నాయో చెప్పగలరా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :—సెపరేట్ క్వశ్చన్.

## Serving of Special Food to the duty Doctors in the K.G.Hospital, Visakhapatnam

904—

* 4265 Q.—Sri P. Sanyasi Rao —Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the reason why the special food usually given to the duty doctors, is not being given in the King George Hospital, Visakhapatnam ;

(b) the reason for the failure on the part of the Superintendent to take steps on the objections expressed by Doctors several times when the diet that is being served to the patients is given to the Doctors; and

(c) whether it is a fact that the Duty Doctors refused to take food supplied by the Hospital consequent to the failure of the Superintendent to take any action on the complaints of the Duty Doctors

* The Minister for Health and Medical (Sri K. Rajamallu) : —
(a) Food is being supplied to the Assistant Surgeons on duty in the King George Hospital, Visakhapatnam.

(b) The diet given to the Medical Officers is specially prepared in the kitchen and supplied to them the stainless steel carriers. The

Superintedent of the hospital is taking all measures to improve the quality of food in consulting with the Assistant Surgeons and Dietician.

(c) No Sir.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, అసలు ఇవ్వటంలేదండి. ఆ డాక్టర్స్ అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకొన్నారు, దానిమీద డాక్టర్స్ తీర్మానం చేసి పంపించారు. మంత్రిగారు ఇస్తున్నట్లుగా సమాధానం చెప్పారు. నేను వేసిన ప్రశ్నకు సమాధానం లేదు. అసలు వారికి ఇస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ :—ఇస్తున్నారు.

శ్రీ పి. సన్యాసిరావు :—ఇస్తే నేను ఎందుకు ప్రశ్న వేయవలసివస్తుంది ?

శ్రీ కె. రాజమల్లు :—అధ్యక్షా, నేను వారు అడిగిన ప్రశ్నకు సమాధానం-ఇస్తున్నారు అని మళ్ళీ చెబుతున్నాను. వారికి ఏమి ఇస్తున్నారంటే-అదికూడ చెబుతున్నాను—

In the evening they are provided with two slices of bread with jam or two Vadas or Bajji or Pakoda with special Coffee. They are served with dinner at 8-00 p. m. either vegetarian or non-vegetarian depending upon the individual taste and requirement. The Menu consisting of two chapathies, adequate quantity of fine rice, two boiled eggs or omlet or meet or fish. two plantains for vegetarian, one veg. curry Sambar, chetny and curd. At 6-00 p.m,..

శ్రీ పి. సన్యాసిరావు:—మంత్రిగారు చాలా బాగా చెప్పారు. వడ గాని, 8-40 a.m.
యిడ్లీ గాని స్లైసెస్ అన్నీ ఏమీ రోజు సప్లయి చేస్తున్నారో చెప్పలేదు. అసలు రోగులకు యిచ్చే ఆహారం వారికి పెట్టడం వల్ల బాయ్‌కాట్ చేస్తూ తినడంలేదు. ఈ విషయం మీకు తెలుసునా తెలియకపోతే నాకు తెలియదు అని చెప్పడం చాలా మంచిది. ఎవరో వ్రాసి యిచ్చినది వారు చదవడం మంచిది కాదు.

శ్రీ కె. రాజమల్లు :—ఎవరో వ్రాసి యిచ్చినది కాదు. నేను పూర్తి వివరాలు తెలుసుకొన్నాను. వారి యిన్‌ఫర్మేషన్ పొరపాటు. ఏ మాదిరిగా యిప్పుడు హాస్పటల్‌లో జరుగుతున్నది ఆ విషయం చెప్పడం జరిగింది. ఎవరో వ్రాసినది అంటే ఎట్లా ?

Sri M. R. Deen (Visakhapatnam-1) :—Is it a fact that the Superintendent, King George Hospital has reported several times to the Director of Medical Services, Andhra Pradesh to enhance from Rs. 3/- to Rs. 8/- to the special doctors. (2) Whether it is a fact that patients in the Men's Special are not supplied food ?

Sri K. Rajamallu :—I myself visited Osmania General Hospital. I am particularly visiting kitchens and seeing what the food is being prepared for the doctors. That is very good according to me.

We have not received any complaint from the Doctors that proper food is not given to them.

శ్రీ డి. వెంకటేశం :—మంత్రిగారు సమాధానంలో సివిల్ అసిస్టెంటు సర్జన్స్‌కు ఫుడ్ ఇస్తామని చెబుతున్నారు. వాస్తవమే. యిస్తున్నారు. You are supplying the food on par with the other patients. But no special food is given to the Asst. Surgeons who are on duty. Secondly, we the Legislators are being provided with the hospital facilities. మేము వెడితే స్పెషల్ రూమ్ అని గదిఇస్తారు గాని You are not eligible for food అంటున్నారు, అదే జనరల్ వార్డులో ఉంటే మాకు ఫుడ్ ఇస్తారు. ఈ పరిస్థితులు ప్రభుత్వం పునరాలోచించి Legislators may also be provided food eventhough we are in paying rooms. Will Government enquire into the matter whether the answer given by the hon. Minister stating that special food, catagory-wise stated, has been supplied to the Assistant Surgeons. If that particular food is not supplied, will the Government look into the matter.

Sri K. Rajamallu :—I have already said that proper food is being supplied to the Doctors. I will certainly examine. As far as complaints are concerned. I have not received any complaints. According to the rules and regulations, we are making arrangements for the Legislatores. I will keep this point in view. I will examine.

A, Sriramulu (Eluru):-What is the Menu of food given to patients. Does the Government think that the patients can take anything that is supplied.

Sri K. Rajamallu;—Patients, complaints are there Sir. Because the amount that has been given each patient was only Rs. 1-50, Government have recently, 6 months back, enhanced to Rs. 2-50. Simple white-rice and some mutton, some veg. daal are given to the ordinary patients.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—వారు చెప్పినది యివ్వడం లేదు. ఇన్ పేషంట్స్‌కు మటన్ అంటున్నారు. మటన్ యివ్వడం అనేది సహజంగా జరగదు. ఇచ్చినాకూడ వారానికి ఒకరోజు యిచ్చేదివుంటుంది. పెద్దలిస్ట్ చదివారుస్పెషలుగా మేము ఫుడ్ యిస్తామని. పేషెంట్స్‌కు యిస్తున్న ఫుడ్ యిస్తునందువల్ల డాక్టరు అలిగారని ప్రశ్నలో యున్నది. పేషెంట్స్‌కు కనీసం 10 వ వంతు అయినా యిస్తున్నారా ? లెజిస్లేటర్స్ హాస్పిటల్‌లో చేరినప్పుడు వెంకటేశంగారు చెప్పినది కరెక్టు. అటెండెంట్ వుండడు. ప్రభుత్వం మాకేమి జవాన్ యివ్వలేదు. హైదరాబాద్‌లో జబ్బువచ్చి ఉస్మానియా ఆస్పత్రిలో చేరినాకూడ ఫుడ్ వారు ఇవ్వరు. బైట నుంచి భోజనం తెప్పించుకోవాలంటే చిన్న పని కాదు. 12 రోజులు నేను హాస్పటల్‌లో యున్నాను. కాస్ట్‌లీ ఫుడ్ కాదు మామూలు ఆహారం అయినా లెజిస్లేటర్స్‌కు యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :—అది ఏర్పాటు చేస్తాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఆహారంకోసం కేటాయించిన సొమ్ములో లాస్ట్ యియర్, బిఫోర్ లాస్ట్ యియర్ కోటి 60 లక్షల రూపాయలవరకు లాప్స్ అయినమాట వాస్తవమేనా? ఆ డబ్బు మరల ఈ సారి ఫుడ్ యివ్వడంలో ఎన్‌హాన్స్ చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— సరిపోవడం లేదంటే లాప్స్ అయ్యే ప్రశ్న ఎక్కడ వస్తుంది? రు. 1-50 పైసలు వుంటే యిప్పుడు రు. 2-50 లు చేసినారు. సరిపోనప్పుడు లాప్స్ ఎక్కడిది ?

శ్రీ వంకా సత్యనారాయణ :—As a member, I hava given information. యాజిటేషన్‌లో మోర్ దేన్ వన్ క్రోర్ రూపీస్ లాప్స్ అయిపోయింది. ప్రభుత్వం వారి అక్కౌంట్‌లో నేను వెరిఫై చేశాను. ఒకసారి చూసుకోండి. స్వామిగారు కూడ యాక్సెప్టు చేశారు. అందుచేత ఫుడ్ కోసం కేటాయించిన డబ్బు లాప్స్ అయిందనేది ఆ వేళ ఋజువు అయింది. సరిపోదని ఒక ప్రక్క గోల చేస్తుంటే లాప్స్ ఎక్కడ అంటున్నారు. డబ్బు వున్నప్పటికి సరిపోకపోవచ్చు. సరిపోవడానికి డబ్బుకు సంబంధం లేదు. డబ్బు ఎక్కువ వుంటున్నది. తక్కువ పెడుతున్నారని చాల కంప్లయింట్స్ వున్నవి. అందుచేత నేను యిచ్చే యిన్‌ఫర్మేషన్ ఒకసారి ఎసర్‌టెయిన్ చేసుకుంటారా ?

శ్రీ కె రాజమల్లు :— నాకు తెలిసినంతవరకు కొంత యిన్‌స్ట్రిమెంట్ తెప్పించేది వుండె. అది సకాలానికి రాక లాప్స్ అయిన మాట నిజమే గాని ఫుడ్ గురించి చెబుతున్నారు. తప్పనిసరిగా నేను ఆ విషయం ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ జి. కోటయ్య (చీరాల):—హాస్పటల్‌లో వున్నటువంటి రోగులకు ప రేషన్ యివ్వాలో ఒక కార్డు ఉంటుంది. అతని మంచానికి ఆ కార్డు కట్టాలి. వారికి ఏ విధమైన ఆహారం యిస్తారో ఆ రోగులకే తెలియదు. నర్సులు వారి దయాదాక్షిణ్యాల మీద తోచిన ఆహారాన్ని రోగులకు యిస్తారు. కాబట్టి ఆ కార్డు పేషంట్సుయొక్క మంచాలకు కట్టించే యేర్పాటు చేస్తారా? పేషెంట్స్‌కు యిచ్చే ప్యూర్ మిల్కు నర్సులు, డాక్టర్లు తీసుకొని పేషెంట్సుకు అమెరికానుంచి దిగుమతి అయ్యే కేర్ సంస్థయిచ్చే పవుడర్ మిల్కు యిస్తున్నారు. ఇది నిషేధిస్తారా?

శ్రీ కె. రాజమల్లు:— కేస్ షీట్స్ మంచానికి కట్టిఉంటాయి. డైట్ కూడ డాక్టరు ప్రిస్‌క్రైబ్ చేస్తారు ఫలానా ఫుడ్ యివ్వాలని. కొంతమందికి రైస్ యివ్వరు. పాలు. ఫ్రూట్స్, బనానా యివ్వాలని చెపుతారు. దాని ప్రకారంగా వారికి ఫుడ్ యివ్వడం జరుగుతున్నది. అక్కడక్కడ దొంగిలించడం జరుగుతున్నది. ఇటీవల మాకు కంప్లయిట్స్ వచ్చినాయి. వాటిని లేకుండా చేసే దానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట):— కేస్ షీట్స్ మంచాలకు కట్టిఉంటాయి అంటున్నారు. అది యదార్థమైన విషయంకాదు. డాక్టర్స్ రౌండ్స్‌కు వచ్చినప్పుడు వెనకాల తీసుకురావడం జరుగుతున్నది, మళ్ళీ కేస్ షీట్స్ పట్టుకువెళ్లడం జరుగుతున్నది. అందుచేత దానివి మంత్రిగారు ఎగ్జామిన్ చేయించడం ఎంతైనా అవసరం యున్నది.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం):— ప్రసూతి ఆస్పత్రికి వెళ్ళాను. అక్కడ గైనిక్ వార్డుకు వెళ్ళాను. అక్కడమంచి వారు కూడ రోగాలుపడే అవకాశంయున్నది అంత వాసనగా యున్నది. వారు యిచ్చే తిండి సరైనదిగా లేదు మంచాల ప్రక్కన కేస్ షీట్స్ ఉంటాయి అంటున్నారు. నాలుగు గంటలప్పుడు పోయి చూచాను కేస్ షీట్స్ దానిదగ్గరలేదు ఆ నర్స్ దగ్గరకు పోయి ఎంక్వయిరీ చేస్తే ఆ కేసు విషయం నాకు తెలిసినది.

శ్రీ కె. రాజమల్లు — దాని పేరే గైనిక్ వార్డు. అది శుభ్రంగా ఉంచాలి. నేను కూడ పోయి చూశాను. అంత క్లీన్‌గా లేదు. ఎక్కువ క్లీన్‌గా ఉంచాలని చెప్పి వచ్చాను.

శ్రీ సి. వి. కె. రావు:—హాస్పిటల్‌లో రోగులకు యిచ్చే ఆహారము విషయంలో చాల మోసం జరుగుతున్నది. కంట్రాక్టర్సు మేనేజిమెంట్ లాలూచి అయిపోయి హాస్పటల్‌లో రోగులకు కనీసమైనది కూడ పెట్టడంలేదు. కనీసము మంత్రిగారు ఎప్పుడైనా సర్‌ప్రైజ్ విజిట్ చేసి కనిపెట్టారా? కొంతమంది శాసన సభ్యులతో కూడిన కమిటి ఏర్పరచి దీనిపైన ఎంక్వయిరీ రిపోర్టు తీసుకుంటారా?

శ్రీ కె. రాజమల్లు — ఆరు రోజుల క్రితం టి బి హాస్పటల్ సర్‌ప్రైజ్ విజిట్ చేశాను. అక్కడ బియ్యం చూశాను అన్నం ఉడుకుతూ యున్నది. చూశాను నాకు అనుమానం వేసినది నేను వెంటనే వారిని పిలిచి అడిగాను. ఈ బియ్యం అన్నమేనా ఉడికేది అని అడిగాను. వారంతా కాస్త నీళ్ళు మ్రింగడం మొదలుపెట్టారు. డాక్టర్సును నర్సులను పిలిచాము. ఆ కంట్రాక్టరు ఉడికిన తరువాత అదేమాదిరిగా వుంటుంది అన్నాడు ఉంటుందా ఉండదా అని చూడ దలిచాను. అక్కడే పొయ్యిమీద నీరు వేడిచేసి బియ్యం వేసి అన్నం వండిస్తే దానికి దీనికి జమీన్ ఆస్మాన్ ఫరక్ యున్నది. అందుకని వెంటనే ఆయన మీద యాక్షన్ తీసుకొన్నాను ఆయనను ఉద్యోగం నుంచి డిస్‌మిస్ చేయడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు: — శాసన సభ్యులతో కూడిన కమిటీ వేసి యిన్‌వెస్టిగేట్ చేయిస్తారా?

శ్రీ కె. రాజమల్లు —ఒక కమిటీ యిదివరకే యున్నది పెద్ద హాస్పటల్స్, చిన్న హాస్పటల్స్, తాలూకా లెవెల్ హాస్పటల్స్, డిస్ట్రిక్టు లెవెల్ హాస్పటల్స్ మొత్తం పోయి చూసి యిటువంటి అవకతవకలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నాము మళ్లీ వేరే కమిటి అక్కరలేదు

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు):— హాస్పటల్స్‌లో వాటర్ సప్లయి సరిగా వుండడంలేదు. గైనిక్‌వార్డు చాలా డర్టీగా ఉండడానికి కారణం అదే. ఎనిమా అది చేసిన తరువాత వాటర్ సప్లయి చేయడంలేదు ఈ విధంగా ఉండడం వల్ల చాల అశుభ్రత, అనారోగ్యం కూడ రావడానికి కారణం అవుతున్నది దాని విషయం ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ కె. రాజమల్లు:—ఎక్కడైతే వాటర్ సోర్స్ లేవో అక్కడ బావులు త్రవ్వడానికి డబ్బు ఎలాట్ చేశాము బావులు త్రవ్వుతున్నారు హైదరాబాద్

సిటీలో వేరే ఏ హైనా ఒక చేయండిగాని హాస్పటల్స్‌లో ఎటిమ్యాయిన్ — 24 గంటలు వాటర్ సప్లయిచేయాలని చెపితే మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ గారు ఒప్పుకున్నారు. వారు డిపార్టుమెం టుకు యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—గత మే మొదటి 8-50 a.m. వారంలో హాస్పిటల్‌లో వుంటుండగా యీ డయట్ మొదలయిన విషయాలను గురించి నేను ఒక లెటర్ మినిస్టర్ గారికి ఎడ్రెస్ చేశాను మినిస్టర్ గారు బడ్జెట్ స్పీచ్‌లో ఆఫీసర్స్ దగ్గరకు మీరు వెళ్లకూడదు, వ్రాయకూడదు, నాకే వ్రాయకూడదు, నాకే వ్రాయండి, నేను చూస్తాను అని యిక్కడ చెప్పారు. ఇప్పటికి నాకు దానిగురించి జవాబులేదు. ఎందుచేత జవాబు లేదు? మనవి జేస్తారా?

శ్రీ కె. రాజమల్లు:—చూస్తాను, నాకు జ్ఞాపకం లేదు.

శ్రీ ఎ. శ్రీరాములు :— మినిస్టర్‌గారు ఇప్పుడే ఒక కమిటీ వుంది అన్నారు. ఈ కమిటీ ఎన్ని హాస్పటల్స్ విజిట్ చేసింది? రిపోర్టు ఏమైనా ఇచ్చిందా?

శ్రీ కె. రాజమల్లు:— ఈ కమిటీ వేసి ఎక్కువ కాలం కాలేదు. ఇంతలో బడ్జెట్ సెషన్ వచ్చింది. అన్ని ప్రాంతాలూ వెళ్లి చూసి రావడం అనిగాక, ఏ ప్రాంతానికి చెందిన ఎం. ఎల్. ఏస్ ఆ ప్రాంతంలో వున్న హాస్పిటల్స్‌కు వెళ్లి— పాత కమిటీస్‌లాగా, తమాషాగా వుండడానికి వీలులేదు, స్వయంగా వెళ్ళి, ఆ హాస్పిటల్స్ చూసి అక్కడి పరిస్థితులను రిపోర్టు ద్వారా పంపిస్తే యాక్షను తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:—మంత్రిగారి సమాధానంలో విశాఖపట్నములో మెనూ చూశాను అన్నారు; ఇక్కడ దగ్గర వుండి వండించి తేడా చూశాను అన్నారు. మెనూ వారు తిని చూశారా? జైలులో వున్నప్పుడు ఆ వార్డెన్‌ను, సూపరింటెండెంట్‌ను తినిపించేవారు. కనీసం మంత్రిగారు తిని చూస్తే రుచి తెలుస్తుంది. ఆ పని చేశారా ?

శ్రీ కె. రాజమల్లు:— వంట వండేటప్పుడు కమ్మటి వాసన వచ్చింది. కాబట్టి బాగానే వుండి వుంటుంది.

శ్రీ పి. సన్యాసిరావు:— మొదట్లో లేదన్నారుగాని, తరువాత వాస్తవాన్ని అంగీకరించినందుకు అభినందనలు. కాని ఇక్కడ వారు అసలు తినలేదు. ఇక్కడ రెండు ముఖ్య విషయాలున్నాయి. ఈ డాక్టర్సు అందరూ కూడా హాస్పిటల్‌లో యిచ్చే భోజనం తినడంలేదు. అది నేను ఇప్పటికి గ్యారంటీ చేయగలను. దానికి మంత్రిగారు నిలబడగలరా? రెండవది— అసలు యీ పరిస్థితి యీ విధంగా ఎందుకు దిగజారిపోతున్నదో మంత్రిగారు సరిగా తెలుసుకోవాలి. సూపరింటెండెంటు పెద్దల ఇళ్లకు నెలకయ్యేదానినంతావంపించి మిగతాది పేరుకు మాత్రం పెడుతున్నమాట మంత్రిగారికి తెలుసునా? తెలియకపోతే తెలుసుకునే ప్రయత్నంచేస్తారా? న్యాయం కలుగజేస్తారా?

శ్రీ కె. రాజమల్లు:— వారు చెప్పేదానికి కాదనడంగాని, అవుననడంగాని అటువంటి సమాధానానికి ఏమీ వారు గాలిపై ఆధారపడి చెబుతున్నారు. నేను ప్రత్యేకంగా స్వయంగా చూస్తాను. ఈ డాక్టర్సుకు మంచి ఫుడ్ యివ్వడం జరుగుతున్నది. ఈరోజు వరకు ఆ విషయమై నావద్దగాని, డిపార్టుమెంటువద్ద గాని కంప్లైయింట్స్ లేవు.

### REGULARISATION OF THE SERVICES OF HEALTH VISITORS IN CUDDAPAH DIST

905—

*4575 Q — Sri D. Krishna Reddy (Narsaraopet);— Will the hon. Minister for Health and Medical be pleased to refer to the Answer given to L.A.Q. No. 2573 on 1-12-71 and state:

(a) the reasons for not regularising the services of the qualified Health Visitors in Cuddapah district though the matter is pending since more than six years;

(b) whether it is a fact that many of the Health Visitors retired from service even without their services being regularised;

(c) whether it is also a fact that the services of some of the Health Visitors who are juniors were regularised;

(d) if so, the reasons therefor; and

(e) the time still required by the Government for regularising their services ?

* Sri K. Rajamallu;— (a) Out of 35 Health visitors working in Cuddapah District the services of 11 Health visitors have already been regularised. Proposals for regularisation of services of 6 Health visitors have been received by the Director of Medical Services on 29-6-74 and they are under scrutiny. Regarding the remaining 18 Health visitors the District Medical and Health Officer, Cuddapah has been asked to expedite the proposals.

(b) No Sir. The services of one Health visitor Smt. S. E. David were not regularised before her retirement in April 1974, as her service record prior to 1961 was not available.

(c) The services of some of the Junior Health visitors have been regularised without prejudice to the seniority of their seniors if any. The regularisation of Health visitors will not at all affect the interests of their seniors, as the relative seniority of Health visitors will be fixed after their services are regularised.

(d) The reasons are:-

1. Non-receipt of proposals from the subordinate officers for all Health visitors.

2. Incomplete proposals.

3. Overaged Health visitors for whom relaxation of age rule is required.

4. Regularisation of long periods of absence of some Health visitors.

(e) The Director of Medical Services is competent to regularise the services of Health visitors. As soon as complete proposals are received from and the subordinate officers, action will be taken by him to regularise the services of the remaining Health visitors.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఇప్పుడు జూనియర్ హెల్త్ విజిటర్స్ సర్వీసెస్ రెగ్యులరైజ్ చేసినందువల్ల సీనియర్స్ ఎఫెక్టు కాలేదు ఉన్నారు. అది అన్యాయంగదా. ఎవరయితే అఫీసెస్‌కు వెళ్లి, సేవగా చెల్లి విధి చేస్తారో అటు వంటి వారికి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. కన్సర్న్డ్ ఆఫీసర్సు నుంచి ప్రపోజల్స్ రాకపోతే వారిపై మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? రిటైర్ అయ్యేంతవరకు ఒక కేసులో సర్వీసు రెగ్యులరైజ్ కాలేదంటే అది మనం తల వంచుకోవలసిన పరిస్థితే గదా. సర్వీసు రిజిస్టర్ కనిపించలేదనే సాకులు చెప్పడం కాకుండా కన్సర్న్డ్ ఆఫీసరుపై చర్య తీసుకున్నారా? ఆ రిజిస్టరు ఎవరు పోగొట్టారో కనుక్కున్నారా ?

శ్రీ కె. రాజమల్లు :—గౌరవ సభ్యులు చెప్పింది నిజమే. గత 20 సంవత్సరాలనుంచి రెగ్యులరైజ్ కాలేదు. ఈ ఆరు నెలలో హెచ్ ఆఫ్ ది హెల్త్ విజిటర్స్ 600 రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ఏ ఆఫీసర్సు అయితే రికార్డ్సు పంపించాలో వారికి షో కాజ్ నోటీసెస్ యిష్యూ చేయమని నేను చెప్పాను.

Sri A. Sriramulu:—The main cause for this trouble is making temporary appointments; otherwise there is nothing for regularisation. If there is a clear vacancy and regular appointments, the question of regularisation would not arise. Will the Government consider to stop temporary appointments because it is the sole cause for this trouble?

Sri K. Rajamallu:—Yes, in future there will be no scope for temporary appointments, at all.

శ్రీ వంకా సత్యనారాయణ :—రిటైర్ అయ్యేంతవరకు రెగ్యులరైజ్ కాని ఒక కేసును మంత్రిగారు ఉదహరించారు. స్పెసిఫిక్‌గా కేసువున్నప్పుడు, యీ కేసులో ఏ ఆఫీసర్ అయితే రికార్డు పంపించలేదో వారికి షోకాజ్ నోటీసు యిచ్చారా? ఎందుకు నీపై చర్య తీసుకోకూడదని అతనికి షోకాజ్ నోటీసు యిచ్చారా?

శ్రీ కె. రాజమల్లు :—ఈ విషయం కూడా మొన్ననే—This came up to surface. I have asked the Departments to enquire and take action against the concerned officers.

శ్రీ డి. వెంకటేశం :—ఇది కేవలం ఒక్క హెల్త్ విజిటర్స్‌కే గాకుండా, దాదాపు 34 కేడర్సుకూ సంబంధించి—మెడికల్ హెల్త్ సర్వీసెస్‌లోవున్న వారికి సర్వీసెస్ రెగ్యులరైజ్ కాలేదు. ఎడ్‌హాక్ రూల్సు ఫైనలైజ్ కానందువల్ల—63 సంవత్సరం నుంచి వీరియొక్క సర్వీసెస్ రెగ్యులరైజ్ కాలేదు. దీనిని గురించి మంత్రిగారికి నేను 10-7-74 వ తేదీన ఒక రిప్రజెంటేషన్ కూడా చేశాను. దానిపై మంత్రిగారు తీసుకున్న చర్యలేమిటి? ఈ ఫైలు పదకొండు సంవత్సరాలుగా బయటకు రానందుకు కారణాలేమిటి?

శ్రీ కె. రాజమల్లు :—నేను ఇదివరకే చెప్పాను. గత 20 సంవత్సరాల నుంచి కాలేదు. వారి రికార్డ్సు లేవు. డిటెయిల్స్ దొరకలేదు. వారు యిచ్చిన ఉత్తరంపైనే నేను వ్రాశాను—వెంటనే రెగ్యులరైజ్ చేయడానికి ఎడ్‌హాక్ రూల్సు ప్రిపేర్ చేయమని రెగ్యులరైజ్ చేయడానికి అడ్డంకిగా వుంటే వాటిని వెంటనే చేయమని తాకీదు యిచ్చాను.

శ్రీ పి సన్యాసిరావు :—హెల్తు విజిటర్స్ వున్నారు—భార్య శ్రీకాకుళంలో హెల్త్ విజిటర్‌గా వుంటే, భర్త విశాఖపట్నంలో క్లర్కుగా పని చేస్తూ వుంటారు. ప్రభుత్వం జి. ఒ. వుంది—మీ డిపార్టుమెంటు ఎడబాటు కలగ జేస్తున్నది మీరయినా దీనిని ఇప్పుడు సరిదిద్దుతారా? వారిద్దరినీ కలపడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. రాజమల్లు :—మేము ఇద్దరినీ ఒకేచోట వుంచడానికే ఆర్డర్సు ఇస్తున్నాం.

శ్రీ డి. వెంకటేశం :—సన్యాసిరావుగారు చెప్పినట్లుగా, హెల్త్ విజిటర్ కుప్పంలో వున్నది. హజ్బెండ్ గుడివాడలో వున్నాడు. డైరెక్టరుగారు 'He would simply say, "All transfers are with the Minister, I have nothing to do; He would also add, "I have referred the matter to the Minister, please go and ask the Minister." అంటున్నారు. మినిస్టరుగారి పోర్టిఫోలియో ట్రాన్స్‌ఫర్స్ చేయడానికా, అడ్మినిస్ట్రేషన్ నడపడానికా? For administrative convenience why should the matter be not looked into by the Officers instead of by the Minister? హెల్త్ విజిటర్స్ ట్రాన్స్‌ఫర్స్ మామూలు ట్రాన్స్‌ఫర్స్ మంత్రులు చూడాలంటే, వారికి వున్న టైము ఎంతో నాకు తెలియదు—'

9-00 a.m. Mr. Speaker:—Implementing your request is something different from your representation. The Minister wanted whatever you want to represent, instead of writing to the D.M.S. you can as well write to him.

శ్రీ కె. రాజమల్లు:— ఒక వైపు సభ్యులు మొత్తం మీద యీ పని కుంటుపడుతోంది, రూల్సు లేవు, రెగ్యులేషన్సు లేవు, రికార్డ్సు లేవు అంటున్నారు.

I am interfering in all matters. I asked the departmental people not to go ahead with appointments because the complaints were based

on so many reasons, I said in order to rectify the whole thing I want to attend to every thing, I am taking keen interest and from the bottom unless it is washed we are not able to give the correct decision.

INSISTING OF ANNUAL MINIMUM GUARANTEE BY ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

906—

*4718 Q.—Sri Nallapareddi Srinivasulu Reddi:- Will the hon. Minister for Power be pleased to state ;

whether the Andhra Pradesh State Electricity Board is insisting annual minimum guarantee;

(i) from the consumers even though there is power cut;

(ii) even after the lapse of agreement period (i.e. ten years);

(iii) from the individuals (for agricultural consumption) to whom remission was granted for land revenue; and

(iv) for disconnected service connections?

The Minister for Power (Sri G. Rajaram):—(i) No, Sir.

The agreement continues to be in force even after the initial period of the agreement unless it is terminated as provided in the agreement. As long as the agreement is in force the consumers have normally to pay monthly minimum/Annual Minimum Guarantee.

(iii) No, Sir.

(iv) As per the tariffs and as per the agreement, the consumer has to pay the monthly minimum charges/Annual Minimum Guarantee even if the supply is under disconnection for default of payment arrears etc.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— పవర్ కట్ ఉన్నది కాబట్టి మినిమం గారంటీ యిన్‌సిస్ట్ చేయడం లేదన్నారు మంత్రిగారు. దీనిని గురించి వారి సమాధానం స్పష్టంగా కావాలి. పవర్ కట్ యించుమించు ప్రతి సంవత్సరం ఉంటున్నది. అక్కడ ఎన్యువల్ మినిమం గ్యారంటీ యిన్‌సిస్టు చేస్తున్నారు. అట్లా చేయకుండా వుండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారా? నిర్ణయం తీసుకుంటే ఆ ఆర్డరులు జిల్లాలకు పోలేదు. వారు మినిమమ్ గ్యారంటీ కట్టాలని ప్రెస్ చేస్తున్నారు. మంత్రిగారు పవర్ కట్ వున్నది కాబట్టి మినిమం గ్యారంటీ ప్రెస్ చేయవద్దు అని అన్ని జిల్లాలకూ టెలిగ్రాములమీద ఆదేశాలిస్తారా? ఇప్పటికే వారు వసూలుచేయడంకోసం బిల్లులు యిచ్చివుంటే వారిని—వెయివ్ చేస్తారా?

శ్రీ జి. రాజారాం :— నా సమాధానంలో యిన్‌సిస్ట్ చేయడం లేదని చెప్పానుకదా. క్రింది అధికారులకు యిదివరకే ఆదేశాలివ్వబడ్డాయి. యాక్చువల్ కన్జంప్షనుపైనే బిల్లు చేయమని చెప్పబడింది. వారు అట్లాగే చేస్తున్నారు.

మినిమం గారంటీ కట్టనంతమాత్రాన డిస్‌కనెక్ట్ చేయబడినవి వుంటే అటువంటివి మా నోటీసుకు తెస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఇప్పటికీ మినిమం గారంటీ యిన్‌సిస్ట్ చేస్తుంటే కొంతమంది కట్టేయడం కూడా జరిగింది. అట్లా కట్టేసినవారికి రీఫండ్ చేస్తారా ?

శ్రీ జి. రాజారాం :—ఏ సంవత్సరంలో మినిమం గారంటీ వసూలు చేయవద్దని చెప్పామో ఆ సమయంలో వసూలు చేసినట్లయితే ఆ డబ్బు యికముందు కట్టబోయేవాటిలో ఎడ్జస్టు చేయబడుతుంది. వేయివ్ చేయని సంవత్సరాలలో వారు కట్టినట్లయితే యివ్వడానికి వీలులేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :— ప్రతి సంవత్సరం కూడా ఎలక్ట్రిసిటీ స్కేర్సిటీ వల్ల పవర్ కట్ ఉంటుంది. పవర్ కట్ వున్నప్పుడు మినిమం గారంటీ ప్రెస్ చేయకూడదు. వెయివ్ చేయాలి. మంత్రిగారు చెప్పిన డైరెక్షనులో కట్ వచ్చిన ప్రతి సంవత్సరం కూడా మినిమం గారంటీ తీసుకోకూడదు అని లేదు.

శ్రీ జి. రాజారాం :— 68-69 లో ఎ. ఎం. జి వేయబడింది. 69-70లో ఎంతవరకు లాండు రెవిన్యూ రెమిషను యిచ్చారో అంతవరకు మినిమం గారంటీ వసూలు చేయకూడదని ఉత్తరువులు చేశాము. 71-72, 72-73 పూర్తిగా వెయివ్ చేశాము. 73 క్యాలండరు ఇయర్‌కు కూడాపూర్తిగా వెయివ్ చేయడం జరిగింది.

శ్రీ డి. వెంకటేశం :—ప్రభుత్వం 4-5 తేదీలలో ఎ. ఎం. జి. యిన్‌సిస్ట్ చేయవద్దని డెసిషను తీసుకున్నారు. ఆ ఆర్డర్సు యింతవరకుకూడా జిల్లాలకు పోలేదు. ఒక వేళ డబ్బు కలెక్టు చేసివుంటే దానిని ఎడ్జస్టు చేస్తామన్నారు. పది సంవత్సరాల స్పెషల్ గారంటీ—ఎగ్రిమెంటు పీరియడు అయిన తరువాత కూడా యిన్‌సిస్ట్ చేస్తున్నారు. అట్లా చేయకూడదని క్రింది అధికారులకు వెంటనే యిన్‌స్ట్రక్షన్సు పంపిస్తారా ?

Sri G. Rajaram :—As long as the agreement is not terminated the agreement continues to be in force. Any consumer if the wants to terminate his agreement, he can give one year's notice and get it terminated but if he does not do that, it will be presumed under the Act that the agreement continues to be in force.

శ్రీ పి హెచ్. పరశురామనాయుడు :—కన్స్యూమర్సుకూ ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఒక కాంట్రాక్టు ఉంటుంది. దానిప్రకారం వారు పవరు సప్లయిచేయాలి. వీరు డబ్బు చెల్లించాలి. కొంత బాకీపడేసరికి బోర్డువారు కరెంటు సప్లయి డిస్‌కనెక్టు చేస్తున్నారు, పెనాల్టి వేస్తున్నారు. వారంతటవారే డిస్కనెక్టు చేసి కరెంటు సప్లయి యివ్వకుండా వుండికూడా ఎ.ఎం.జి. ఛార్జస్ కట్టాలని డిమాండ్సు పంపుతున్నారు. ఇది కూడదని హైకోర్టు తీర్పులుకూడా వున్నాయి. ఉండగా కూడా బోర్డువారు ఎందుకు యీవిధంగా చేస్తున్నారు ?

శ్రీ జి. రాజారాం :— పైగా చెప్పి — ...
For non-payment of arrears towards cosumption charges or for pilferage or other violations if the service is disconnected he has to pay the annual minimum guarantee because it is the fault of the consumer and not of the Board. Therefore in such cases annual minimum guaratntee he has to pay because the agreement continues to be in force.

శ్రీ వి. కిషన్‌రావు (చేవెళ్ల) :—ఎగ్రిమెంటు అయినా రెవిన్యూ ఆఫీసు వారు మినిమం గ్యారంటీ వసూలుచేస్తున్నారు. రెవిన్యూ ఆఫీసు బాగా పనిచెయ్యడం లేదు. దానిని స్ట్రీమ్‌లైన్ చేస్తారా?

శ్రీ జి. రాజారాం :—ఇదివరకే స్ట్రీమ్‌లైన్ చేయబడింది. ఎవరికీ యిబ్బంది లేకుండా చేస్తున్నాము.

శ్రీ వి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—మినిమం గారంటీ వెయివ్ చేశాము. దానివల్ల యిబ్బందిలేదు అంటున్నారు మినిమం గారంటీ కట్టలేదని డిస్‌కనెక్ట్ చెయబడినవారు మా ప్రాంతములో చాలామంది వున్నారు. అటువంటివి వెంటనే రెస్టోర్ చేయమని మంత్రిగారు ఆర్డర్సు యిస్తారా?

శ్రీ జి. రాజారాం :—అటువంటి కేసులుంటే స్పెసిఫిక్‌గా నోటీసుకు తీసుకువస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ఎగ్రిమెంటు పీరియడు 10 సంవత్సరాలు అని ఖచ్చితంగా వుంటుంది. మంత్రిగారు ప్రిజంప్షన్ అని చెబుతున్నారు. నోటీసు యిచ్చి అగ్రిమెంటు కాన్సిల్ చేయించుకోకపోతే అది రైతు పొరపాటు, అందువల్ల ఎగ్రిమెంటు కొనసాగుతున్నట్లే భావించాలి అంటున్నారు. ఎంతమంది రైతులకు యీ విషయాలు తెలిసివుంటాయి. మినిమం గారంటీ కట్టలేక—పది సంవత్సరాలు అయినతరువాతకూడ—డిస్‌కనెక్టు చేయబడిన రైతులు అనేకమంది ఉన్నారు. డిస్‌కనెక్ట్ చేసిన తరువాత కూడా మినిమం గారంటీ యివ్వాలంటున్నారు. మళ్లా కనెక్షను కావాలంటే రీకనెక్షను ఛార్జెస్, మళ్లా మినిమం గారంటీ ఛార్జస్—యివన్నీ కట్టితేనే యిస్తారు. ఇట్టి ఘోరమైన పరిస్థితులు లేకుండా చేస్తారా—యీ విషయం పునరాలోచిస్తారా? పూర్తిగా రెమిషను వచ్చిన గ్రామాలు ఎన్ని ఉంటాయి? కొన్ని గ్రామాలలో కొన్ని సర్వే నంబర్సుకు రెమిషను వస్తుంది. కొన్ని సర్వేనెంబర్సుకు రెమిషన్సు రాదు. గ్రామం అంతటికి రెమిషను యివ్వకుండా కొన్ని సర్వేనంబర్సుకు మాత్రమే రెమిషను యిస్తే వాటికి మినిమం గారంటీ కట్టవలసినదే అంటున్నారు. ఉదాహరణ కావాలంటే గూడూరు తాలూకాలోని చిట్టాడ గ్రామంలో యీ విధంగా జరిగింది. లాండు రెవిన్యూ రెమిషను యిచ్చిన భూములకు మినిమం గారంటీ వెయివ్ చేస్తారా? పది సంవత్సరాలైన తరువాత ఎగ్రిమెంటు విషయం ఏమిటి?

9-10 a m శ్రీ జి. రాజారాం :— మొదట పది సంవత్సరాలకు ఎగ్రిమెంటు చేసుకుంటారు గ్రామం రెమ్యునరేటివ్ కావడానికి అధికంగా హార్స్ పవర్ ఇస్తారు పది సంవత్సరాలైన తరువాత కావాలంటే, వారు చెబితే, యాక్చువల్ హెచ్.పి. లెక్కలోనికి తీసుకుంటాము. ఎగ్రిమెంటు పీరియడ్ పది సంవత్సరాలు ఐనప్పటికి ఇంకా కన్సూమర్ గానే ఉంటాడు - నాకు కనెక్షన్ వద్దు. వ్యవసాయం మానుకున్నాను ఈ సర్వీస్ నాకు అవసరం లేదు అని చెబితే తప్ప. ఎందుచేతనంటే, మేము ఎడ్జస్టు చేసుకోవలసి ఉంటుంది కొంత ఎడ్వాన్స్ యాక్షన్ తీసుకోవలసి ఉంటుంది అందువల్ల పది సంవత్సరాలు ఐపోగానే ఎ. ఎమ్. జి. లేదు అనుకోడానికి లేదు. 1969-70 సంవత్సరానికి మాత్రం The agreement continues to be there unless it is specifically terminated In the year 1969-70, it was ordered that the Annual Minimum Guaranttee be waived fully or partly as the case may be in the area in which land revenue remission is granted by the Government ఫుల్లీ ఆర్ పార్ట్లీ అన్నాం. అట్లా ఎక్కడైనా జరుగకపోతే నోటీసుకు తెస్తే ఇంక్వైరీ చేస్తాం.

మిస్టర్ స్పీకర్ :— ఒక పని చేయండి. You call a meeting of some of these Legislators who are interested in this matter.

Sri G, Raja Ram :—If they write to me what all the issues they want to discuss, I will fix up a time.

Sri C. V. K Rao :—What is the superiority complex of the Minister Sir. Why should we write to him ?

Sri G. Raja Ram :—I am prepared to convene a meeting as per your directions Sir Let me know from the Members as to what particular issues they want to discuss.

Mr Speaker :—Issues are quite good in number because many issues have been raised here. I find they are not satisfiied. So, you can discuss this matter across the table, perhaps, keeping your own officers also.

Sri A. Sriramulu:—The Minister can fix up a date and write to the Members just like the Chief Minister did.

Mr· Speaker :—This is a matter coming up before the House quite a good number of days.

Sri G. Raja Ram :—According to Sri A. Sriramulu, should I call a meeting districtwise ?

Mr Speaker:—Not district-wise.

Sri A Sriramulu:—So that we can propose some subjects,

Mr Speaker :—You call Legislators whoever are interested in this aspect of Annual Minimum Guarantee and other problems and you discuss with them.

Sri C. V. K. Rao :—Let him do it Sir, before this Session ends.

Sri G. Raja Ram :—I will do it during the Session only. I do not allow Members any extra D. A.

Sri C. V. K. Rao :—It is not his grand-father's property.

Sri G. Raja Ram ;—To say that it is not my grand father's property is unparliamentary. I said I will not allow any extra D. A.

Sri C. V. K. Rao :—How is grand-father an unparliamentary word ?

Mr. Speaker —But the way of doing it, the way of..

Sri G. Raja Ram —If I use the same language, what will happen Sir ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—పవర్ కట్ ఉంది కనుక ఎ. ఎమ్. జి. ఇన్‌సిస్టు చేయడం ఉండదు. కన్‌జంప్షన్ ఎంత ఉంటుందో అంతవరకే ఛార్జీ చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని సంవత్సరాలు పవర్ కట్ ఉన్నా, భవిష్యత్తులో కూడా ఈ పద్ధతికే కట్టుబడి ఉంటారా ?

శ్రీ జి. రాజారాం :—రిస్ట్రిక్షన్స్ ఎంతవరకు ఉంటాయో అంతవరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందని చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం :—డిపార్టుమెంటులనైనా ఒప్పించవచ్చును కాని రాజారాం గారిని చొక్కారావు గారిని ఒప్పించడం కష్టంగా ఉంది. పది సంవత్సరాలని అన్నారు. అనేక చేర్వాళ్లు తీసుకుంటారు. ఎగ్రిమెంటులో ఏమి వ్రాసకున్నారో చాలామందికి తెలియదు. పిరీడ్ ఐపోయిన తరువాత రైతులే వ్రాసుకోవాలని ఎందుకు ఇన్‌సిస్ట్ చేస్తున్నారు ?

Mr. Speaker ;—You can you thrash out all these questions here on the Floor of the House during the Question Hour. You better sit at a Conference spend an hour or two and then arrive at some..

శ్రీ డి. వెంకటేశం :—ఆయన టైం చెప్పను. మమ్మల్నే చెప్పాలి అంటారు.

Mr. Speaker :—He said he would fix up a time and date and communicate it to all the Legislators.

LIBERALISED PENSION SCHEME TO TEACHERS

907—

* 4201 Q.—Sri V. Srikrishna :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that in 1970 March at the time of the withdrawal of the strike by the teachers, the Government agreed to implement the Liberalised Pension Scheme in accordance with the

agreement reached between the Teacher's Representatives and the Goverment;

(b) whether it is also a fact that the benefit of the scheme was not given to about 10,00 Teachers who retired between 19-3-1969 to 1-4-73 due to the application of the scheme only ftom 1-4-1973; and

(c) if so, whether the Government are considering about the implementation of the scheme to these 10,000 teachers also ?

The Minister for Education (Sri M. V. Krishana Rao:— (a) The question of extending Liberalised Pension Rules to non-Government School Teachers was under examination of Government at the time of the withdrawal of the strike. There was no specific agreement to implement the Liberalised Pension Scheme from any particular date. The Government and the Representatives agreed to settle this issue by negotiations.

(b) The Liberalised Pension Rules are applicable only to those teachers who retired on or after 1-4-1973

(c) The question of extending the Liberalised Pension Scheme to teachers who retired between 19-3-1969 and 1-4-1973 is separately under examination.

శ్రీ వంకా సత్యనారాయణ :—1969 నుంచి 1973 వరకు రిటైరైన ఉపాధ్యాయులకు యిస్తామని సమ్మె విరమించినప్పుడు అన్నారు. అట్లా యివ్వక పోవడంవల్ల 10 వేల మంది ఉపాధ్యాయులు ఎఫెక్టు అవుతున్నారు. వారికి కూడా అప్లయి చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— డిటైల్స్ అడిగాము. 1969 నుంచి యివ్వాలని కొంతమంది అడుగుతున్నారు. అంతకు పూర్వం రిటైరైన వారు కూడా చాలా మంది ఏ ఆధారం లేకుండా యిబ్బంది పడుతున్నారు, వారికి కూడా యివ్వాలని రిప్రెజెంటేషన్స్ వచ్చాయి. మేము సమాచారం తెప్పిస్తున్నాం. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ చూసుకుని ఎంతవరకు చేయగలమో చేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు :—1973 లో రిటైరైన వారికి బ్రతికి ఉన్నంత వరకు పెన్షన్ యిస్తామని అనడం బాగానే ఉంది. 1969 నుంచి రిటైరైన వారి సంగతి ఆలోచనలో ఉంది అంటున్నారు. వారు చచ్చేవరకు ఆలోచనతోనే పెడతారా ? ఎప్పుడు చేస్తారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—తొందరలోనే బ్రతికి ఉండగానే చేస్తాం. సమాచారం రావాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— 1-4-1973 కు అంత శాంక్టిటీ ఎందుకు వచ్చింది ? 1969 లో కాని అంతకు ముందు కాని రిటైరై బ్రతికి ఉన్న వారందరికి అప్లయి అయ్యేట్లు చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—1973 లో జి. వో. యిష్యూ చేశాము. అందుకే ఆ డేట్ పెట్టారు. మిగతాది మేము సమాచారం తెప్పిస్తున్నాం.

శ్రీ డి. వెంకటేశం :— త్వరలోనే చేస్తాం, వారు చెప్పిపోయేటప్పుడు అన్నారు. అంటే—

మిస్టర్ స్పీకర్ :— కూర్చోండి. మరల రిపీట్ చేస్తే పోతుంది.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—సి. వి. కె. రావుగారి ప్రశ్నకు చెప్పాను.

శ్రీ వంకా సత్యనారాయణ :— సమ్మె అయిన తరువాత ప్రభుత్వం, ఉపాధ్యాయులు కూర్చుని మాట్లాడుకున్నప్పుడు 1-4-1973 అనతేదీ, పిని వల్ ఒప్పుకున్నాం అన్నారు. వారు 1969 నుంచి డిమాండు చేసారు దానికి ఎంత కమిట్ మెంట్ ఉంటుందో యింతకుముందే తేల్చి ఉండాలి. ఉపాధ్యాయులలో ఈ రకంగా పోటీ పెట్టడం కాదు. రిక్రూటై ప్రతికి ఉన్న వారందరికి యిస్తే మంచిదే. ఒక టైమ్ లిమిట్ పెట్టి చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—టైము లిమిట్ అంటే సాధ్యం కాదు. యిన్ఫర్మేషను రావాలి. దానినిబట్టి ఎంతవరకు చేయగలమో పరిశీలన చేయవలసి ఉంటుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :— యిన్ఫర్మేషను హెడ్ క్వార్టర్సులోనే ఉంటుంది కదా. యిన్ఫర్మేషను రాలేదంటారేమిటి ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వేరియస్ మానేజిమెంట్సు క్రింద ఉంటుంది. వారి నుంచి రావాలి.

శ్రీ వంకా సత్యనారాయణ : — ఆ మానేజిమెంట్సుకి డబ్బు యిచ్చారు గతంలో. ఆఫీసులో భోగట్టా ఉండదా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—మేనేజిమెంట్సు నుంచే రావాలి. ఆఫీసులో 9-20 a.m. ఉండదు.

## Celebration of Birth Anniversary of Kandukuri Veeresalingam at Rajahmundry

908—

* 4715 Q.—Sri C. V. K. Rao :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the 126th birth anniversary of Kandukuri Veeresalingam was celebrated at Rajahmundry by the Minister for Education recently ; and

(b) if so, the amount of money the Government contributed for the purpose ?

Sri M. V. Krishna Rao :—(a) No, Sir.

(b) No amount has been contributed by the Government for the purpose.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, అసలు ఈ కందుకూరి వీరేశలింగం గారి జయంతి ఉత్సవాలను జరిపారని పేపరులో విపరీతంగా నేను చదివాను. మంత్రి గారు దానిలో పాల్గొన్నారు రాజమండ్రిలో కాకపోతె హైదరాబాదులో పాల్గొన్నారేమో తెలియదు. నేను అనేది ఏమిటంటే కందుకూరి వీరేశలింగం పంతులుగారు బిటిషు తొత్తు, రావు బహదూరు బిరుదుతీసుకుని బ్రిటిషువారి యొక్క ప్రాపకంతో చేశారు. అంతకంటె ఆంధ్రులు ఆంధ్ర ప్రజల భవిష్యత్తు కొఱకు త్యాగం చేసిన మనుష్యులు, అల్లూరి సీతారామరాజుగారి వంటివారి వర్ధంతులు చేయ దలచుకోలేదా ?

(iii) District Collectors;

(b) the number and names of State Government undertakings in which I.A.S., or I.P.S., Officers are posted as Managing Directors, Chairman or Vice-Chairman etc., as on 31st March 1974 and the reasons for posting these officers; and

(c) the circumstances under which the following posts have been reserved foı I.A.S., officers only;

(i) Director of Agriculture:

(ii) Director industries; and

(iii) Director of Municipal Administration.

A—

(a) I.A.S. (10) and I.P.S., (123).

(b) The following are the I.A.S./I.P.S,, Officers who are worknig as either Chairman, Vice-Chairman or Managing Director of the State Government undertakings as on 31st March, 1974.

I.A.S. (16)

1. Sri K. I. Vidyasagar, I.A.S., Chairman and Managing Director, Singareni Colleries Company Limited.

2. Sri B. N. Raman, I.A.S., Additional Managing Director, Singareni Colleries Company Limited.

3. Sri B. F. Dittia, I.A.S., Chairman and Managing Director, Hyderabad Allwyn Metal Works Limited (now Chairman and Managing Director, Andhra Pradesh Agro Industries Corporation.)

4. Sri B. Pratap Reddy, I.A.S., Vice-Chairman and Managing Director, Andhra Pradesh Agro Industries Corporation (now in Hyderabad Allwyn Metal Works Limited.

5. Sri G. R. Nair, I.A.S., Managing Director, Nizam Sugar Factory, Limited,

6. Sri M. Gopalakrishnan, I.A.S., Managing Director, Andhra Pradesh Dairy Development Corporation (now Secretary to Government, Public Works Department).

7. Sri V. P. Rama Rao, I.A.S., Managing Director, Andhra Pradesh Infrastructure Industrial Development Corporation.

8. Sri C. S. Sastry, I.A.S., Manaaing Director Andhra Pradesh Small Scale Industrial Development Corporation.

9. Sri Ajit Singh, General Manager, Andhra Pradesh State Road Transport Corporation.

10. Sri M. Venkataratnam, I.A.S. Managing Director, Andhra Pradesh Industrial Development Corporation.

11. Sri K. Madhavarao, I.A.S., Managing Director, Andhra Pradesh Leather Developmant Corporation.

12. Sri P. V. Rao, I.A.S., Managing Director, Girijan Co-operative Corporation.

13. Sri K. Umapathy, I.A.S., Secretary, Andhra Pradesh State Electricity Board.

14. Sri L. Subbiah, I.A.S., Managing Director, Andhra Pradesh Ware Housing Corporation.

15. Sri V. Changsan, I.A.S., Managing Director, Andhra Pradesh State Scheduled Castes and Scheduled Tribes Finance Corporation.

16. Sri L. Malakondayya, I.A.S., Managing Director, Andhra Pradesh Mining Corporation.

I.P.S. (2)

1. Republic Forge Company, Limited, Hyderabad.

2. Andhra Pradesh State Police Housing Corporation (P) Limited, Hyderabad.

In view of the nature and responsibilities attached to the above posts in the State undertakings, it was considered that All India Services Officers with considerable experience would be more suitable than the State Service Officers.

(c) The posts of Director of Agriculture, Director of Industries and Director of Municipal Administration are posts borne on the I.A.S. Cadre Andhra Pradesh and as such those posts will be filled up only by I.A.S., Officers or Select List Officers. The cadre strength of I.A.S., in respect of all the States will be fixed by the Government of India in exercise of the powers vested in rule 4 of the Indian Administrative Service (Cadre) Rules, 1954.

FORMATION OF A NEW TANK ACROSS GUNDAVOLU RIVER

1041—

4523 Q.—Sri Nallapareddi Srinivasulu Reddi :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that an estimate is pending sanction with the Government for the formatian of a new tank across thv river near Gundavolu in Rapur taluk of Nellore district;

(b) if so, the estimated cost of the same; and

(c) the reason for the delay in putting the scheme to execution?

A.—

(a) Yes, Sir.

(b) Rs. 2.27 lakhs.

(c) The scheme which is a new scheme could not be sanctioned for execution due to financial stringency, as many Minor Irrigation Schemes were taken up long back could not be completed so far, for want of funds and Government have decided to give priority to spill over schemes.

FIFTH FIVE-YEAR PLAN

1042—

4643 Q.—Sri C, V, K, Rao:—Will hon, the Chief Minister be pleased to state ;

(a) whatever it is not a fact that the draft Fifth Five-Year plan proposals have an outlay of Rs. 1,277 crores and whether the Planning Commission has fixed only Rs. 1,105 croses;

(b) if so, how does Government propose to effect the economic progress of the State during Fifth Plan period:

(c) whether has been alerted for more financial assistance; and

(d) if so, the results of the same?

A.—

(a) The State Government presented Planning Commission in July 1973 their Draft Fifth Five-Year Plan the outlay on which is Rs. 1,277 crores. The Deputy Chairman of the Planning Commission discussed this question with the Advisors to the Government on 28th August, 1973 when it was decided that the size of the States's Fifth Plan would be Rs 1,105 crores.

(b) to (d) Subsequently, the Deputy Chairman of the Planning Commission mentioned at the N.D.C. meeting held on 8th and 9th December 1973 thatthe Planning Commission proposes to hold a second round discussions with the States to take fully into account their needs and priorities of development and to determine the overall size of the State's Fifth Plan has not yet been finalised.

LICENCES FOR SMALL SCALE INDUSTRIES IN GUNTUR DISTRICT

1043—

1703 Q.—Shri N. Venkataratnam :—Will hon. Minister for Industries be pleased to state :

(a) the number of licences granted for the establishment of Small Scale Industries in Guntur district during the year 1970-71 and the names of their products;

(b) the name of the individules to whom licences were granted in clause(a);

(c) the amount of loans granted to each of the above industries and;

(d) the name of the machinery which inspects the said industries?

A.—

(a) and (b) 338 licences. There are a good number of products produced by the units. Since the list would run to over twenty pages if the hon. Member agrees, I will send the details to him direct.

(c) No loans have been sanctioned to these Small Scale Units. There are financial institutions such as Andhra Pradash State Finance Corporation Banks etc. from whom the units could obtain financial assistance by way of loans. The information from whom the units have obtained loans is not available.

(d) The extension officer for Industries or the Supervisor (Small Scale Industries) whoever is given Jurisdiction over the place.

HYDERABAD CHEMICALS AND FERTILIZERS LTD.

1044—

3794 Q.—Shri K. Rangadass:--Will the hon. Minister for Industries be pleased to state:

(a) the share capital of the Hyderabad Chemicals and Fertilizars Limited;

(b) the amount of share capital invested by the Government and others respectively;

(c) the present financial position of the said company, i.e., whether the assests of the company are equal at least to the share capital;

(d) whether any dealers are in arrears of any amount to the said company, if so on whose security the material has been advanced;

(e) the amount there in which is likely to be recovered;

(f) the amount taken as advance by the company up to the end of 1973 from the dealers of hope that they can supply fertilizers;

(g) the reason why the factory is not functioning properly at present;

(h) the monthly expenditure being incurred by the said company; and

(i) whether the Government can take any action to protect the company from sustaining loss?

A.—

(a) The paid-up share capital is Rs. 25.62 lakhs.

(b) Government shares; Rs.13.69 lakhs; Others Rs. 11.93 lakhs.

(c) The depreciated value of the assests of the company is less than the share capital.

(d) The following three Dealers are an arrears to the company to the extent indicated against each:—

(i) Gisan Chemicals, Hyderabad: Rs. 1.04 lakhs.

(ii) Sanco Agencies Punjab: Rs. 31,380.

(iii) Geetha Fertilizers, Hyderabad: Rs. 7,548.

The material was given on credit basis of a Sight *Draft* executed by the parties.

(e) Decrees have been obtained from the Court in the first two cases and are in the process of execution; in the third case, a compromise has been arrived at the amount due from the party now is only Rs. 2,700 which will be realised shortly.

(f) The advance taken from Dealers against supply of fertilizers as on 31st December, 1973 was Rs. 2.08 lakhs.

(g) Due to accumilated losses and want of funds for renovating the Plant and machinery the company is not able to function at full capacity at present.

(h) A little over Rs. 2 lakhs per month.

(i) The company's proposal for reconstruction assistance is already under the consideration of the Industrial Reconstruction Corporation of India and the Government will give all the possible help in the implementation of the rehabilitation programme.

GOVERNMENT HOSPITAL, VIJAYAWADA

1045—

3722 Q.—Sarvasri Asif Pasha and D. Ramarao :—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether there is any proposal to increase the bed strength of Government Hospital Vijayawada; and

(b) if so, when it is likely to be implemented?

A.—

(a) It is proposed to increase 20 beds to the commission the newly constructed Paediatric Ward in the Government Hospital Vijayawada.

(b) This proposal is expected to be implemented during 1974-75.

GANDIPALEM PROJECT IN NELLORE DISTRICT.

1046—

2834 Q.—Sri *Nallapareddl Srinivasul Reddi*:—Will the hon. Minister for Medium Irrigation be pleased to state:

(a) when the construction work of Gandipalem Project, Nellore diatrict will be taken up;

(*b*) when the same will be completed;

(*c*) the cost for the same; and

(*d*) the benefits that will be derived through the same?

(a) and (b) The Gandidalem Project is deferred for the present in view of paucity of funds. The Scheme can be considered next year 1975-76 depending on availability of funds.

(c) The estimated cost of the scheme is Rs. 148.63 lakhs.

(d) 8053 acres will be brought under irrigation.

REGISTERED UNEMPLOYED IN ARIOUS EMPLOYMENT EXCHANGES.

1047—

2148Q.—*Dr. B. Kalavathi*:—Will the hon. Minister for Labour be pleased to state:

(a) the latest figures pertaining to the number of persons who registered themselves in various Employment Exchanges in the State;

(b) the number of them that have not received call letters during the first two years and three years after such registration;

(c) the number of them appointed during the said period; and

(d) the total estimate of the back-log of unemployment?

A.—

(a) 5,02,212 (as on 30th April, 1974).

(b) Information is available as on 30th September, 1973 and is as follows:

| | | | |
|---|---|---|---|
| Two years | | | 45,358 |
| Three years | | | 18,478 |
| (c) From | 1-10-70 | to | 30-9-72=50,364 |
| | 1-10-72 | to | 30-9-74=39,460 |

(d) 6,02,213 as on 30th April, 1974 as per the live register in the Employment Exchange.

UNEMPLOYED TELUGU TYPISTS.

1048—

4302Q.—*Sri Nallapareddi Srinivasul Reddi*:—Will the hon. Minister for Labour be pleased to state:

(a) the number of Unemployed Telugu Typists on the live register of Employment Exchanges in the State of Andhra Pradesh; and

(b) whether the Government will provide them employment?

A.—

(a) 71

(b) Efforts are being made by Employment Exchanges to place them in Jobs whenever vacancies of "Telugu Typists" are notified to them.

AMENDMENT TO SECTION 33 (*c*) OF INDUSTRIAL DISPUTES ACT.

1049—

4426 Q.—*Sarvasri V.Srikrishna Vanka Satyanarayana and M. Nagi Reddi*:—Will the hon. Minister for Labour be pleased to state:

(*a*) whether the Government are aware that a legal representative of a deceased workman is not entitled to file a claim under section 33 (*c*) (2) of the Industrial Disputes Act, while the heirs of a deceased work man can file a petition under section 33 (*c*) (1) of the Industrial Disputes Act and that it is causing great hardship to the workman; and

(*b*) if so, whether the Government propose to take any steps to get section 33 (2) amended so that the legal representative of a deceased workman can also file a petition under section 33 (*c*) (2)?

A.—

(*a*) Even a legal representatives of a workman or the heirs of a deceased workman can file applications under section 33 (*c*) (2) of the Industrial Disputes Act

(*b*) Does not arise.

NON-PAYMENT OF SALARIES TO TEACHERS.

1050—

3258 Q.—*P. V. Ramana*:—Will the hon. Minister for Education be pleased to state:

(*a*) whether it is a fact that the teachers of Elementary Schools and High Schools of Anakapalli Municipality have not been paid their salaries in 1973;

(*b*) if so, the months for which they have to be paid in 1973; and

(*c*) the reasons for non-payment of salaries for the said months?

A.—

(*a*) and (*b*) No, Sir. Elementary and High School Teachers of Anakapally Municipality were paid their salaries in 1973.

(*c*) Does not arise.

HOUSING SCHEMES FOR HARIJANS AND GIRIJANS

1051—

2008 Q.—Sri *Puttala Venkatasubbaiah* :—Will the hon. Minister or Social Welfare be pleased state:

(*a*) the reasons why the Housing Schemes taken up for the Harijans and Girijans of Kotapoluru village, Sullurpet taluk have been stopped; and

(*b*) when the said schemes will be started again?

A.—

(*a*) The site selected for construction of houses at Kotapoluru was found to be low lying, flood affected and not having approach roads. Hence the Executive Engineer, Zilla Parishad asked for alternate site. In the meanwhile 1.000 houses were diverted from Nellore district to other districts reducing the total to 1,810. Hence the Colony was not taken up.

(*b*) This will be considered when the second stage of construction is taken up.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re :- SHORTAGE OF TRACTOR TYRES IN THE STATE.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా. మన రాష్ట్రంలో టైర్ల కొరతవల్ల దాదాపు 50% టు 60% ట్రాక్టర్లు మూలన పడిపోయాయి. ట్రాక్టర్ల టైర్లయొక్క కంట్రోలు రేటు 750 రూపాయలు ఉంటే మార్కెట్లో 2 వేల రూపాయలకు లభిస్తున్నాయి. ఇంత ఎక్కువ ధరకు కొని నడిపించడం రైతులకు కష్టం అవుతున్నదనే విషయం మంత్రిగారికి తెలుసు. దీని విషయంలో మంత్రి గారు అగ్రో ఇండస్ట్రీసు కార్పొరేషను చైర్మన్‌గారు ఢిల్లీ వెళ్లినప్పుడు కొంత సప్లయి కోసం ప్రయత్నం చేసినట్లు తెలిసింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాచే ఇంపోర్టు చేసుకొనడానికి ఏదైతే పర్మిట్ ఇచ్చిందో దాని ప్రకారం ఇంపోర్టు చేసుకొనడానికి స్టేట్ ట్రేడింగు కార్పొరేషను ఆఫ్ ఇండియా ఎందుకు వెనుకంజ వేస్తున్నదో తెలియడం లేదు. ఆ విధంగా తెప్పించి కంట్రోలు రేట్లుకు రైతులకు ఇవ్వడంవల్ల ఆ కార్పొరేషనుకు, ఆ కార్పొరేషను అధికారులకు లాభం ఉండదని భావించిందేమో. ఏ కారణంవల్ల ముందుకు రావడం లేదో తెలియడం లేదు. దీనివల్ల మన రాష్ట్రం తీరని నష్టం అనుభవిస్తున్నది. ఇక్కడ లభించేటటువంటి టైర్లు అయినా కంట్రోలు రేట్లుకు దొరకడం లేదు. బ్లాక్‌మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇప్పుడు మన దేశంలో తయారవుతున్నటువంటి ఫ్యాక్టరీలనుంచి టైర్లను మన స్టేట్‌కు ఇచ్చేటటువంటి కోటాలో 50% ఆఫ్ ది కోటా మన అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను ద్వారా సప్లయి చేసేదానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? లేకపోతే కేవలం బ్లాక్‌మార్కెట్లో రైతులు కొనాలీ ఇంతకంటె మార్గం లేదు. మేము ఈ క్లీన్ అడ్మినిస్ట్రేషనులో ఇచ్చే వాగ్దానాలు ఇవే—మోసం లేదని మంత్రిగారు సెలవిస్తారా?

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా. ఇవి బ్లాక్ మార్కెట్లో తప్ప ఎక్కడా రైతులకు దొరకడం లేదు. ప్రభుత్వంవారు లారీలకు, వాటికి కొంత కృషి చేసి డిస్ట్రిబ్యూషను రెగ్యులరయిజు చేసారు రైతుల విషయంలో మాత్రం రెగ్యులరైజు చేయలేక పోయారు. దానివల్ల రైతాంగం ఎక్కువ నష్టానికి గురి అవుతున్నది శ్రీ చొక్కా రావుగారు రైతు బిడ్డ. వారికి రైతులయొక్క ఇబ్బందులు బాగా తెలుసు రైతులకు ఎక్కడా కంట్రోలు రేటుకు అందడం లేదు. ట్రాక్టర్సు అన్ని ఆగ్రో యిండస్ట్రీసు ద్వారా అమ్ముతున్నాము. అటువంటప్పుడు రైతులకు స్పేర్ పార్ట్సు, టైర్సు కంట్రోలు ధరకు యివ్వవలసినటువంటి రెస్పాన్సిబిలిటీ మన మీద ఉంది. అందుచేత మన రాష్ట్రంలో రైతాంగం దగ్గర ఎన్ని ట్రాక్టర్సు ఉన్నాయో, ఎన్ని ఉత్పత్తి అవుతున్నాయో అన్నీ చూసి అవసరం అయితే డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు అప్లయి చేసి రైతులందరికీ మీరు అందించని పక్షంలో చాలా అన్యాయానికి గురి అవుతారు. కాబట్టి ప్రభుత్వం వారు చేస్తున్నటువంటి చర్యల గురించి ఒక స్టేట్ మెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. విజయ లక్ష్మి :— అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరల మాదిరిగా ఈ టైర్సు ధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. ట్రాక్టరు ఉన్న ప్రతి రైతు ధనవంతుడని మనం అనుకోవచ్చు. కాని యిప్పుడు చిన్న చిన్న రైతులు కూడా ఇన్‌స్టాల్‌మెంట్సు బేసిస్ మీద ట్రాక్టర్సును ఉపయోగిస్తున్నారు. టైర్సు ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల ట్రాక్టర్సు అన్నీ మూల పడిపోతున్నాయి. దీనివల్ల వ్యవసాయోత్పత్తి దెబ్బ తింటుంది. కాబట్టి ప్రభుత్వ కనీసం 50% అయినా రైతులకు వేరే కేటాయించి డిస్ట్రిక్టు అగ్రికల్చర్ ఆఫీసరు ద్వారా కాని కో-ఆపరేటీవ్స్ ద్వారా కాని పంపిణీ చేయాలని మనవి చేస్తున్నాను. రవాణా సంస్థకు సంబంధించినటువంటి అనుబంధ పరిశ్రమలు—టైర్ ఫ్యాక్టరీలాంటివి స్థాపిస్తామని ప్రభుత్వం ఒక సూచన చేసింది. యిది చాలా సంతోషకరమైన విషయం. ఈ బ్లాక్ మార్కెట్టును పూర్తిగా అరికట్టాలంటే త్వరగా ఈ ఫ్యాక్టరీని నెలకొల్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఈ ట్రాక్టర్ల కొరత గురించి, టైర్ల కొరత గురించి పదేపదే ఈ హౌసులో మంత్రిగారి దృష్టికి తెస్తున్నాము. ఆయన ఎప్పుడు చూసినా ప్రయత్నం చేస్తున్నాము, తెప్పిస్తాము, యిస్తాము అని ఎస్యూరెన్సెస్ యిస్తున్నారు. ఆగ్రో యిండస్ట్రీస్ కార్పొరేషను ద్వారా టైర్సు పంపకం చేస్తామని మంత్రిగారు చెబితే వాళ్లు Only for the tractors they are

being supplied by the Agro Industries Corporation. Only attached to the tractors......అంటారు. ఆగ్రో యిండస్ట్రీసు రాకముందు ఉన్నటువంటి ట్రాక్టర్సు గురించి అయితే అవవచ్చు. ప్రత్యేకించి మన రాష్ట్రంలో అగ్రో ఇండస్ట్రీసు నుంచి కొన్ని ట్రాక్టర్సు కాకపోయినా ఇదివరకు పర్చేజి చేసిన ట్రాక్టర్సు ఉన్నాయి కాబట్టి— ప్రభుత్వం ఈ దుస్థితిని గమనించి ఆర్డర్సు ప్లేస్ చేసాము అని చెప్పడం జరిగింది. కాబట్టి ప్రత్యేకించి దీనిని గురించి శ్రద్ధ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలి. ప్రభుత్వం జాప్యం లేకుండా వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ జె. చొక్కారావు:—అధ్యక్షా, ట్రాక్టర్లకు టైర్ల కొరత ఉన్నదన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. 197౩వ సంవత్సరంలో 10,156 టైర్లు మాత్రమే మన రాష్ట్రమునకు వచ్చినవి. ఈ సంవత్సరం జూన్ నెల ఆఖరువరకు 4,775 టైర్లు మాత్రమే వచ్చియున్నవి. ఇంతవరకు వచ్చిన టైర్లు 1973 సంవత్సరంలో వచ్చిన రీతిగా లేవు. కనుక ట్రాక్టర్ టైర్లలో కొరత అగుపించుచున్నది. ఈ కొరతను తీర్చుటకుగాను ఆగ్రో ఇండస్ట్రీసు కార్పొరేషన్‌ను దిగుమతి కాబడిన ట్రాక్టర్ల టైర్లు దిగుమతి చేసికొనుటకుగాను క్లియరెన్సు కొరకు, భారత ప్రభుత్వము ఆహార వ్యవసాయశాఖ వారిని అభ్యర్థించినది. 1973లో ఆ క్లియరెన్సు మంజూరి చేయబడినది దాని ప్రకారం భారత ప్రాజెక్ట్సు మరియు ఎక్విప్‌మెంటు కార్పొరేషను ఆ టైర్ల దిగుమతి ఏర్పాటు చేయవలసి ఉంది. భారత ప్రాజెక్ట్సు మరియు ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ జవాబు ఇవ్వలేదు. కావున కార్పొరేషను ప్రభుత్వ సహాయం కోరింది. ప్రభుత్వం వెంటనే ఈ విషయము భారత ప్రభుత్వ వాణిజ్య శాఖతో చేపట్టింది. వారుకూడ యీ విషయము తీవ్రమైన పరిశీలనలో ఉన్నట్లు తెలియజేసినారు. మన ప్రభుత్వం కోరినట్లు, భారత ప్రాజక్ట్సు మరియు ఎక్విప్‌మెంటు కార్పొరేషన్ టైర్ల దిగుమతికి ఏర్పాట్లు చేసిన తీరున దిగుమతి చేసుకున్న ట్రాక్టర్ల టైర్ల కొరత తీరవచ్చును.

ట్రాక్టరు టైర్లతోసహా ఆటోమొబైల్ టైర్లు ట్యూబులు దేశమంతట అవసరాల ప్రాతిపదికమీద సక్రమంగా పంపిణీ అయ్యేటట్లు చూడడానికిగాను కేంద్ర ప్రభుత్వము సెంట్రల్ కోఆర్డినేటింగ్ కమిటీని ఏర్పాటు చేసింది సెంట్రల్ కో ఆర్డినేటింగ్ కమిటి సమావేశం నిన్ననే అంటే 30-7-74వ తేదీన ఢిల్లీలో జరిగింది. రాష్ట్ర స్థాయి సంఘపు అధ్యక్షుడైన రవాణా కమీషనరు ఈ క్రింది విధముగా ఆదేశించడము జరిగినది. రాష్ట్రములో ట్రాక్టరు టైర్ల తీవ్రమైన కొరత గురించి సరఫరా పరిస్థితి మెరుగు పడినచో యీ పంట కాలములో వ్యవసాయదార్లు ఎటువంటి యిబ్బందులు ఎదుర్కోవలసియుందో సెంట్రల్ కోఆర్డినేటింగ్ కమిటీ అధ్యక్షుని దృష్టికి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలసిందిగా ఆదేశింపబడినది. సరఫరా పరిస్థితి మెరుగువడేవరకు ప్రభుత్వము చర్యలు తీసుకొంటుంది.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, పారం వ్రాసి ఇచ్చినది మంత్రిగారు చక్కగా చదివినారు. కనీసం మన రాష్ట్రానికి ఇస్తున్న కోటాలో 50 పర్సెంట్ అగ్రోఇండస్ట్రీస్ ద్వారా రైతులకు సక్రమంగా ఇప్పి చేయానికి ప్రయత్నం చేస్తారా? 10-10 a.m.

శ్రీ జె చొక్కారావు :—గత సంవత్సరం మన దగ్గర సుమారు 1, వేల టైర్స్ సరఫరా అయినవి. మనకు ఏడు వేల ట్రాక్టర్స్ ఉన్నవి. ఆ లెక్క ప్రకారం మనకు వచ్చే టైర్స్ సరిపోతాయి. ఈ సంవత్సరం జూన్ వరకు 4 వేల పై చిల్లర టైర్స్ రావటం జరిగింది ఇంకా ఎక్కువ టైర్స్ తెప్పించటానికి కేంద్రప్రభుత్వాన్ని కోరటము. ఆ మేనిఫేక్చరర్స్ మీద రాష్ట్ర ప్రభుత్వము వత్తిడి చేయటం జరిగింది. నాకు యీ మధ్యనే యీ ట్రాక్టర్స్ టైర్స్ కొరతగా ఉన్నదని, ఆ ఇబ్బంది ఉన్నదని తెలిసింది. ఇదివరకు లారీ టైర్స్ కొరత ఉన్నదని తెలిస్తే-దానిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరిగింది ఇప్పుడు ఉన్న టైర్స్ రెగ్యులరైజ్ చేయకుండా, 50 పర్సెంట్ అగ్రోఇండస్ట్రీస్ కార్పోరేషన్‌కు ఇస్తే ఎట్లా కొరత తీరుతుంది ? ఈనాడు ప్రభుత్వంగాని రైతుల ఆర్గనైజేషన్స్‌గాని-మన మందరం ప్రత్యేక శ్రద్ధతీసుకొని యీ రాష్ట్రానికి వచ్చినటువంటి టైర్స్ సక్రమంగా పంపిణీ అవటానికి ప్రయత్నం చేయవలసిఉంది మన ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ గారికి ప్రత్యేకంగా ఢిల్లీకి పంపించి—వారు అక్కడ కేంద్రకమిటీ వారితో కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించిన శాఖలతో సంప్రదించి మనకు యీ టైర్స్ ఎక్కువ కోటా వచ్చేటట్లు ప్రయత్నం జరుగుతున్నది అందుకు ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ గారిని ఢిల్లీ పంపించటం జరిగింది అ విధంగా మనకు ఎక్కువ కోటా వచ్చినప్పుడు మన రాష్ట్రములో కోఆర్డినేషన్ కమిటీ ద్వారా ఆ టైర్స్‌ను సక్రమంగా పంపిణీచేయటానికి ఏర్పాట్లు చేయవచ్చును అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు 50 పర్సెంట్ ఇవ్వాలంటే-ఆ అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ డీలర్ షిప్ తీసుకోవచ్చును. అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు అ మేనిఫేక్చరర్స్ నుండి డీలర్ షిప్ ఇప్పించటానికి రాష్ట్రప్రభుత్వం తప్పకుండా సహాకరిస్తుంది. దేశం మొత్తంమీద వీటి కొరత ఉంది. మన రాష్ట్రంలో ఎన్ని ట్రాక్టర్స్‌కు కొత్త టైర్స్ అవసరం ఉన్నవి, అన్న వివరాలు అగ్రోఇండస్ట్రీస్ వారు తెప్పించుకొని-మనకు వచ్చే ట్రాక్టర్స్ టైర్స్ అందుకు వాడుకోవచ్చును. ఇపుడు ట్రాక్టర్స్‌కు ఉన్న టైర్స్ డిస్ట్రిబ్యూటింగ్ కు మన గౌ.సభ్యులు సహాకారం ఇస్తే మనం యీ టైర్స్ పరిస్థితి మెరుగుపరుచుకోవచ్చును.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఇంతకు ముందు మంత్రిగారు టైర్స్ విషయం మాట్లాడుతూ డీకంట్రోలు చేయటం జరిగింది అన్నారు. అందువల్లనే ఇదంతా ఉత్పన్నం అవుతున్నది, మనకు తగినన్ని టైర్స్ లేనందువల్లనే యీరోజు టైర్స్ బ్లాక్ మార్కెట్‌లో అమ్మటం జరుగుతున్నది. కాబట్టి మళ్లీ కంట్రోలు చేసే ప్రయత్నం చేయాలి.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, మంత్రిగారు మేము సహాకారం చేయాలి అంటున్నారు. మేము చేస్తున్నదంతా సహాకారమేకదా. బ్లాక్‌మార్కెట్

జరుగుతున్నది. పట్టుకో డి లరి చెప్తున్నాము. ప్రెయారటి బేసెస్ మీద రైతులకు ఇవ్వండి అనిచెబుతున్నాము ఈ రకంగా మేము సలహాలిస్తూ సహకరిస్తున్నాము మనరాష్ట్రంలో ఉన్నడీలర్లకు ఎన్ని టైర్స్ వస్తున్నాయో ప్రభుత్వానికి తెలుసా? జిల్లాలలో ఎన్ని ట్రాక్టర్స్ ఉన్నవో ఆలెక్క తీసుకొని అ బేసిస్ మీద కలెక్టరుతో ఒక కమిటి వేసి—వారిద్వారా ఆ టైర్లు సక్రమంగా పంపిణీచేయడానికి ఒక మెషినరీ ఏడాపు చేయకపోతే రైతులకు టైర్స్ సక్రమంగా అందటం అన్నది సాధ్యపడదు. ఆటైర్స్ బ్లాక్ మార్కెట్ లో అమ్మబడకుండా, అవిసక్రమంగా పంపిణీ జరగటానికి కలెక్టరుద్వారా ఒక యంత్రాంగం సృష్టించాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం—ఇదివరకు లారీల టైర్స్ కొరతమాత్రమే తమకు తెలుసునని, ట్రాక్టర్స్ టైర్స్ కొరత తమదృష్టికి రాలేదని మంత్రిగారు అన్నారు. అసలు ఇప్పుడు మన రాష్ట్రంలో ఎన్ని ట్రాక్టర్లు ఉన్నవి వాటికొరకు మనకు వచ్చే టైర్స్ కోటా ఎంత? ఆ వచ్చిన టైర్స్ సక్రమంగా ఆయా జిల్లా కలెక్టర్స్ కు అప్పగిస్తే ఆ ట్రాక్టర్లకు కావలసిన టైర్స్ దొరికేఅవకాశం ఆ జిల్లావాసులకు ఉంటుంది. మంత్రిగారిని నిన్న చేసిన తీర్మానం యొక్క ఫలితాలుకూడ చెప్పమని కోరుతున్నాను

శ్రీమతి పి. సరోజిని పుల్లారెడ్డి (మలకపేట) :—అధ్యక్షా, మంత్రిగారు రీట్రేడింగ్ కు మా సహకారం కావాలి అన్నారు రిట్రేడింగ్ కు మా సహకారానికి సంబంధం ఏమిటి ? I did not quite understand what the Minister means by retreading పాత టైర్స్ రిట్రేడింగ్ చేయకపోతే నడవవు కొత్త టైర్స్ బ్లాక్ మార్కెట్ లో దొరుకుతున్నవి. వాటినిఅదుపులో పెట్టాలి. Retreading has got to be done by re treader. పాతవాటికి రీట్రేడింగ్ తప్పకుండా జరుగుతుంది దానికి ఎవరి సహకారం అవసరం లేదు.

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, ఇపుడు వివరాలన్నీ గౌరవ సభ్యులకు తెల్పటం జరిగింది. నిన్ననే మన ట్రాన్స్ పోర్ట్ మినిస్టర్ గారిని ఢిల్లీ పంపించాము మేనిఫేక్చరర్స్ పై, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి, మనకు వచ్చే టైర్స్ కోటా ఎక్కువ చేయించటానికి ప్రయత్నిస్తున్నాము. ఇపుడు చాలా ట్రాక్టర్స్ కు టైర్స్ అవసరం ఉన్నది ప్రెయారిటీ ఎవరికి ఇవ్వాలి ? నిజానికి కంట్రోలు పెట్టాలి అని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది అయితే దీనిని డీకంట్రోలు చేసి కేంద్ర ప్రభుత్వం ఇందుకు ఒక జాయింట్ సెక్రటరీ ప్రిసైడింగు ఆఫీసర్ గా, ఆ మేనిఫేక్చరర్స్ తో కమిటీ వేసింది. ఆ కమిటీలో మేనిఫేక్చరర్స్ రిప్రజెంటిటివ్స్ ఉన్నారు. ఆ కమిటీలో కేంద్ర ప్రభుత్వానికి మేనిఫెక్చరర్స్ మేము ప్రొడక్షన్ పెంచి యీ కొరత తీరుస్తాము అని హామీ ఇచ్చారు అయితే యీ డీకంట్రోలు వల్ల వచ్చిన ఇబ్బందులు మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పదేపదే చెబుతూ వచ్చింది నిన్న ఒక సమావేశం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తరఫున ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ గారు వెళ్ళారు. ఆ సమావేశంలో

వారు మన ప్రభుత్వం తరఫున ఈ విషయాలన్నీ చర్చిస్తారు వారు రేపు వస్తారు. మన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌కు యీ టైర్స్ పెరిమిషన్ ఇప్పించటాని మన ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయటం జరుగుతుంది. ఇపుడు ఉన్న పాత టైర్స్‌ను రీట్రెడింగు చేయించుకొని ఉపయోగించుకోవాలి. ఉన్న టైర్స్ పనికిరానప్పుడు కొత్త టైర్స్ కొనాలి. ఉన్న టైర్స్‌ను రెండునార్లు రీట్రెడింగు చేయించుకొని ఉపయోగించుకోవాలి.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) :—అధ్యక్షా, ఇప్పుడు మన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారు యీ టైర్స్ ఇంపోర్ట్ లైసెన్సు కోసం దరఖాస్తు పెట్టుకొన్న మాట వాస్తవమేనా ? వారు ఇంపోర్ట్ చేసుకొనటానికి లైసెన్సు మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా పరిశీలన చేస్తున్నదా ? కృషి చేస్తున్నదా ?

శ్రీ జె. చొక్కారావు : —సమాధానంలో చెప్పానుగదా ? ప్రయత్నం చేస్తున్నది.

## PAPERS LAID ON THE TABLE

Summary of recommendations of the Administrative Reforms Commission (Novembei 1969) 10-20 a.m.

Sri J. Vengal Rao;—Sir, I beg to place on the table a copy of the Recommendations ofthe Administrative Reforms Commission(November 'summary 1969)' in pursurance of the assurance given while answering L.A.Q. No. 3264 on 26-6-1974.

Mr. Speaker;—Paper laid on the Table.

## ANNOUNCEMENT

re : Time for receipt of amendments

Mr. Speaker;—I am to announce to the House that amendments to the following Bills will be received upto 9 a.m. on 1-8-1974.

1. The Andhra Pradesh Factories and Establishments (National Festival and other holidays) Bills, 1974.

2. The Andhra Pradesh (Andhra Area) Irrigation works Levy of Compulsory Water Cess) (Amendment) Bill, 1974.

3. The Andra Pradesh re-enacting and repealing Bill, 1974.

## STATEMENT BY MINISTER FOR HEALTH AND MEDICAL

re: Adulteration of Ghee

*Sri K. Rajamallu:— Sir, I want to give some information on adulteration of ghee. On 29.7.74 at 4 p. m , Oil and Ghee Stores situated at Badi Chawdi, Hyderabad, belonging to one Sri Raju who is the proprietor of the shop has been raided by the Food inspector of Hyderabad Municipal Corporation under the supervision of the Vigilence and Enforcement Cell of the Directorate of Public Health

Family Planning and Drug Control, Hyderabad, The Ghee was suspected to be adulterated; the stove. pans, etc, used in the process were also traced: salt was found to be added in order to increase the weight of ghee All these articles were seized, The value of the seized articles is about Rs. 7,000/- 27 tins of adulterated material were among the articles seized, The party will be prosecuted on receipt of result of analysis from the Government analyst.

## BUSINESS OF THE HOUSE

Sri C.V.K. Rao:— Under Rule 195 I have given notice of privilege. The rule is like this; "A member wishing to raise a question of privilege shall give notice in writing to the Secretary before the commencement of the sitting on the day on which the question is proposed to be raised. If it is based on any document, the notice shall be accompanied by the document'. I have given a notice quite early. I have also approached you in your chamber. So much so the importance of this particular privilege issue may be explained in Person and you were good enough to say that you would consider.

Mr. Speaker:— As I said I will take up tomorrow; you can see me after I go to the chambers.

## GOVERNMENT BILLS

The Registration (Andhta Pradesh Amendment) Bill, 1974.

M. V. Krishna Rao:— Sir, I beg to move:

"That the Registration (Andhra Pradesh Amendment) Bill, 1974 be taken into consideration.

Mr. Speaker:—Motion moved.

Sri C,V,K. Rao;— Sir, I beg to move "That the registration (Andhra Pradesh Amendment) Bill, 1974 be circulated for the purpose of eliciting public opinion thereon".

Mr. Speaker:—Amendment moved.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:— అధ్యక్షా, రెండు అమెండ్‌మెంట్స్ యిందులో పెట్టడం జరుగుతున్నది. కోఆపరేటివ్ యాక్ట్ ప్రకారం కోఆపరేటివ్ ఆఫీసర్స్ సర్టిఫికేట్ యిస్యూ చేస్తారు. సేల్ అయిన తరువాత ఆ సర్టిఫికెట్ కాపి లోకల్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు పంపించడం జరుగుతున్నది. ఇది ఆంధ్ర ఏరియాలో జరుగుతున్నది. అదే విధంగా తెలంగాణా ఏరియాలో ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. ఇక్కడ టెనెంట్స్ యాక్ట్ ప్రకారం తాసిల్దారుగాని ట్రిబ్యునల్‌గాని సర్టిఫికెట్ యిస్యూ చేస్తున్నారు. ఆ సర్టిఫికెట్ కూడ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు పంపించాలి. బుక్ 1 లో యిమిడియేట్‌గా ఎంటర్ చేసి

ట్రాన్స్‌ఫర్ చేయడానికి అవకాశం కల్పించే ఉద్దేశ్యంతో తీసుకువచ్చాము. ఈ రెండు చిన్న అమెండ్ మెంట్స్ పెట్టడం జరిగింది. ఈ రెండు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు యిదిఏదో టెక్నికల్ డిఫెక్ట్‌ని తొలగించడానిని తీసుకువచ్చినట్లు ఉన్నది, అయితే తెలంగాణ విషయంలో అవసరం లేదన్నట్లు, ఆంధ్రకు అవసరం ఉన్నట్లు—"...In order to secure uniformity of law through the State and to ensure completeness and continuity of the record of ti le to immovable property kept in the registration offices in the whole of the State, and as the A. P. Co-operative Societies Act 1964 has unified all the laws relating to Co-operative Societies in force in the State, the Government h.ve decided to incorporate provision similar to sub-section (5) of section 89 of the principal Act in its application to the whole of the State of Andhra Pradesh and to repeal Act III of 1936 referred to above Further, as there is no provision in the principal Act to act upon the copies of the certificates issued by the Tribunal or Tahsil lar under Sec. 38 (6), section 38–E (2), section 39 (2) or section 50 B of the A. P. (Telangana Area) Tenancy and Agricultural Land Act, 1950, there is no authoritative record in the registration offices, and thus the public are not in a position to know the encumbrances of several immovable properties. It is therefore proposed to amend the Registration act. so as to enable the registering officers to file such copies also in Book No. 1." ఇంతకుముందు పొజిషన్ ఏమిటో మంత్రిగారు వివరించలేదు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ఆంతకుముందు అమెండ్ చేయలేదు. ఇంతకుముందు రిజిష్టర్డ్ వాటి విషయంలో ఎందుచేత యిబ్బంది లేదు. అది క్లారిఫై చేయడం మంచిదని కోరుతున్నాను. దీని యింప్లికేషన్స్ ఏమిటో ప్రజలకు కూడ తెలియాలి. దీనికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యిస్తున్నారనే విషయం తెలియజేసి, ఏ బి లేకపోయేటట్లయితే గతంలో బుక్ 1 లో ఎంటర్ చేయకపోయేటట్లయితే దానియొక్క యింప్లికేషన్స్ ఏమిటో కూడ చెప్పవలసి ఉంటుంది, ఈ పరిస్థితిలో ప్రజల అభిప్రాయం కూడ తెలుసుకోవాలి. ఈ సభలోనే యింట్రడ్యూస్ చేసి ఈ సభలోనే పాస్ చేయాలని అంటున్నారు. ఆ తొందర ఏమి వచ్చినదో చెపితే బాగా ఉంటుందని కోరుతున్నాను. ప్రజలయొక్క అభిప్రాయాన్ని సేకరించడానికి కొన్ని రోజులు చూసి వచ్చే శాసనసభలో చేస్తే బాగా ఉంటుందని నేను భావిస్తున్నాను. దానిపైన మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ఇది ప్రజలకు ఉపయోగపడుతుంది. ఆంధ్ర ఏరియాలోయున్నది. కోఆపరేటివ్ ఆఫీసుల్లో సేల్ చేస్తే ఆ సేల్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు పంపిస్తాడు. పంపించినాక బుక్ 1 లో ఎంటర్ చేసి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఇక్కడ ఆ అమెండ్ మెంట్ యింతవరకు చేయలేదు. ఇప్పుడు చేస్తున్నాము. చేయడంవలన లీగలైజు అవుతున్నది మామూలుగా జరుగునప్పుడు అభ్యంతరంలేదు. అమెండ్ మెంట్ పెడితే లీగలైజ్ అవుతుంది.

చిన్న అమెండ్ మెంట్ ప్రజలకు సౌకర్యం కోసం వినియోగించేదే తప్ప దీనిలో ఏమి లేదు. కాబట్టి దీనిని ఆమోదించాలని కోరుతున్నాను

శ్రీ కె. రంగదాస్ :—ఈ అమెండ్ మెంట్ మూలాన ప్రజలకు కొంత మేలు జరుగుతుంది. అంధ్రలో జరిగింది తెలంగాణాలో జరుగుతుంది అంటు న్నారు. సహకారం ఏమి జరుగుతుందోగాని దీనివలన రైతులకు ఇబ్బంది కలగడం తప్పదు. ఇదివరకు తెలంగాణ ప్రాంతంలో ఏదైనా భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవలసి వస్తే క్రయవిక్రయాదులకు సంబంధించి తాసిల్దారు సర్టిఫికెట్ ఇస్తేగాని రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశం లేదు. దీనికి ఆంధ్రలో ఉన్న పద్ధతి ప్రకారం కో ఆపరేటివ్ ద్వారా ఏదో సర్టిఫికెట్ తీసుకురావాలి అంటున్నారు.

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—అప్పులు బకాయి ఉంటే వాళ్లు ప్రాపర్టి సేల్ చేస్తారు. చేసినది ట్రాన్స్ఫర్ కావాలి. సేల్ చేసినవారి పేరుతో సర్టిఫికెట్ పంపిస్తారు అది బుక్ 1 లో ఎంటర్ చేస్తారు. అది జరిగితే—

శ్రీ కె రంగదాస్:—ఏది ఎట్లా ఉన్నా ఈ రిజిస్ట్రేషన్‌లో జరుగుతున్న యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి తీసుకురాకతప్పదు. తాసిల్దారు సర్టిఫికెట్ తెచ్చినా వీరు చెప్పినట్లు ఏదైనా సర్టిఫికేట్ తీసుకువచ్చి మార్పుచేసేదానికి......

శ్రీ జె. వెంగళరావు :—రిజిస్ట్రేషనుకు దీనికి సంబంధం లేదు. కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ సేల్ చేస్తే ఆ సేల్ ఎఫెక్ట్ కావడానికి. రిజిస్ట్రేషన్ కాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—సేల్ జరుగుతుంది. ఎవరో అప్పు వుంటారు. కోఆపరేటివ్ డిపార్ట్‌మెంటు వేలం వేస్తుంది. వేలం వేశాము. ఫలానా వారి దగ్గర నుంచి అని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు యిన్‌ఫారమ్ చేస్తారు. వెంటనే తాలూకా ఆఫీసుకు యిన్‌ఫారమ్ చేయకపోతే పట్టా ట్రాన్స్‌ఫర్ కాదు అందువలన కో ఆపరేటివ్ డిపార్ట్ మెంట్ నుంచి ఒక కాపి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు పంపిస్తూ యింకో కాపి తాసిల్దారుకు పంపించగలిగితే వెంటనే పట్టా ట్రాన్స్‌ఫర్ అయ్యేదానికి అవకాశము ఉంటుంది. కొన్ని వాళ్లు తాలూకా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు గాని పట్టా ట్రాన్స్‌ఫర్ కావడంలేదు.

( Sri. M. Yellappa in the Chair)

శ్రీ యం. వి కృష్ణారావు:—అది ఏర్పాటు చేస్తాం. కాపీ తహసిల్దారుకు కూడా పెట్టమని చెబుతాం

10-30 a. m. శ్రీ కె. రంగదాసు:—అంతేగాక, కోర్టునుంచి సర్టిఫికేట్స్ యిస్తే కూడా ఇంతవరకు అమలుకాని పరిస్థితులున్నాయి. అటువంటివి ఎన్నో ఉన్నాయి. కోర్టు నుంచి వచ్చిన వాటికే అట్లా వున్నప్పుడు, కోఅపరేటివ్ సొసైటీస్‌నుంచి వేలం ద్వారా ఎవరికో దఖలు పరచినట్లుగా తీసుకున్నప్పటికి పట్టాలు కావడం కష్టం కాబట్టి వేలం వేసినది వెంటనే ఆ తహసిల్దారుకు పంపించి జమాబందీలో అమలు పరిచే పూచీ ప్రభుత్వమే తీసుకుని, యీ సవరణను తీసుకురావడం మంచిది.

(శ్రీ) యం. వి. కృష్ణారావు : - ఇమీడియేట్‌గా దీనిని లీగ_లైజ్ చేయడానికి, తెలంగాణా ఏరియాకు కూడా ఎప్లయ్ చేయడానికి తీసుకువస్తున్నాం. యాక్టు అయిన తరువాత పవర్స్ వస్తాయి. ఇమీడియేట్‌గా వారికి ఇన్‌ఫార్మ్ చేస్తారు. కాపీకూడా తహసిల్దారుకు పంపించడం జరుగుతుంది

(శ్రీ) సి హెచ్ పరుశురామనాయుడు :—అధ్యక్షా, ఈ అమెండింగు మాక్టు ఏర్పాటు బాగానే వుంది ఇది అవసరమైన ఏర్పాటే. తనంతట తానుగానే యీ కోఆపరేటివ్ ఆఫీసర్ సబ్-రిజిస్ట్రార్ గారికి పంపించడం, అది అతను రికార్డు చెయ్యడం అవసరం. ఇదివరకువున్న లోపాన్ని దిద్దుబాటు చేసుకోవడం సమంజసం. దీనివలన రైతులకు కష్టం వున్నదని కూడా అనుకోవడానికి అవకాశం లేదు. మిత్రులు (శ్రీ)నివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లుగా తహసిల్దారుకు కూడా పంపించడం చాలా అవసరం. అయితే నేను ఒక విషయం చెప్పాలి. ఈ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసెస్, బహుశా ఏ యాభై ఏళ్లక్రిందటనో, అరవై ఏళ్ల క్రిందటనో కట్టిపబడినవి యివి. ఈ రికార్డ్సు అక్కడ వుండాలి. ఇవి శాశ్వతంగా ఉండాలి. ఇది పర్మనెంట్ రికార్డు కాబట్టి దానికి కావలసిన స్థలం వుండాలి ఆ స్థలం లేదు. అక్కడయితే రికార్డు రూం వున్నది ఆ నాటికి, యీనాటికి ఒకే రికార్డు రూం. ఇంక ఆ కాగితాలు పట్టుకుంటే నాలుగు రోజుల్లో పోతాయి. రికార్డ్సు క్షేమంగా వుండడానికి, చాలాకాలం వుండడానికి అవసరమైన కెమికల్ ప్రాసెస్ వున్నది. ఆ విషయమై కూడ జాగ్రత్తపడవలసిన అవసరం ప్రభుత్వంపై వున్నదని మనవి చేస్తున్నాను.

ఇక, రిజిస్ట్రార్ ఆఫీసెస్, గవర్నమెంటు డిపార్టుమెంట్సు కంటే ఆల్ మోస్ట్ ఆటానమస్ ఆఫీసెస్ క్రింద నడుస్తున్నవి. అక్కడ జరుగుతున్న విశేషాలు పెద్దగా చెప్పనక్కర లేదు. అందరికి తెలుసు. ఆ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసెస్‌లో ఉద్యోగాలకు ఒక్కొక్కసారి జీతంకూడా లేకుండా కావాలని అప్లికేషన్స్ వస్తూ వుంటాయి. అందుచేత యీ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌ను డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో భాగంగా చేసి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టుకు ఎటాచ్ చేస్తే అక్కడ జరిగే విశేషాలు తగ్గుదలకు రావడానికి అవకాశం ఉంది. అక్కడి విశేషాలు అక్కడి గాలిలో కూడ ఆవరించిపోయినవి. విపరీతమైనవి అయినాసరే తగ్గుకల చేయడానికి మార్గంవున్నది. అన్వేషించాలని కోరుతున్నాను. ఈయన కూర్చోవడం కూడా డిస్ట్రిక్ట్ మున్సిఫ్ గారు, హెడ్ క్లర్కుగారు కూర్చునే అగదిలోనే కూర్చోబెట్టి వ్యవహారం జరిగితే అక్కడ చాలాకాలంనుంచి నాన్‌కరప్టు క్రెడిషన్ ఇంకా జుడిషియరీలో వున్నది కాబట్టి, దానికి ప్రయోగం కూడా వుండి, ఆ పలుకుబడికూడా వుండి అది బాగుపడడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం వారు యీ విధంగా చేయడానికి కూడా ఆలోచించడం ప్రజాక్షేమానికి అవసరం. రికార్డు గదులు పెంపుచేయడం వాటి క్షేమానికి చర్యలు తీసుకోవడం, వారిని జుడిషియరీ డిపార్టుమెంటులో భాగంగా ఏర్పాటు చేయడం అవసరమని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) పి. జనార్దనరెడ్డి :—అధ్యక్ష మహాశయా, ఎప్పుడు యీ రిజిస్ట్రేషన్ అనేది రికార్డు కొరకే మనం సృష్టించుకొనడం, ఆంధ్రలో యీ అమెండుమెంట్సు

ప్రకారంగా, భూమి తనఖా బ్యాంకువారు గాని, వేరే డిపార్టుమెంటు వారు గాని, భూములు వేలం వేసినప్పుడు–ఇక్కడ తెలంగాణాలో మాత్రం ఒకటే సర్వే నెంబరును డిఫరెంట్ కో ఆపరేటివ్ సొసైటీస్‌లో పెట్టి అప్పు తీసుకోవడం జరిగింది ; ఒకడు కాదు, నూటికి తొంభై మంది. ఇది ఆంధ్ర ప్రాంతంలోవలె తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేస్తే ఏ డిపార్టుమెంటు మొదట అమలు జరుపుతుంది ? భూమి తనఖా బ్యాంకువారు మొదలు అమలు జరుపుతారా ? విలేజ్ కో ఆపరేటివ్ సొసైటీవారు, మొదలు అమలు జరుపుతారా ? దీనిపై మొదటి చార్జి ఎవరిది ? అనేది నిర్ణయించకముందే ఎవరు పెద్ద ఆఫీసర్ అయితే వారు, డెప్యూటీ రిజిస్ట్రార్ కో ఆపరేటివ్ సొసైటీవారు పెద్ద ఆఫీసర్ అయితే ఆయన పెత్తనం క్రింద, వారే మొదట తీసుకుని, మిగతా వాటిని వదిలిపెట్టి–భూమి తనఖా బ్యాంకు వారుగాని, వేరేవారు గాని–వేలం వేసి, ట్రాన్స్‌ఫర్ చేస్తే ప్రైమరి గ్రామ సొసైటీ దెబ్బ తింటుంది.

(Mr. Deputy Speaker in the Chair)

అందుకని, యీ వేలం వేసే పద్ధతిలో మనం ఎవరిది ఫస్ట్ చార్జ్ అనేది చెప్పడం అవసరం. ఈ సేల్సు ఆఫీసర్ డెప్యూటీ రిజిస్ట్రార్ పర్మిషన్ గాని, పి ఎ టు కలెక్టర్ పర్మిషన్ గాని తీసుకుని వేలం వేయడం మంచిది. లేకపోతే కన్‌ఫ్యూజన్ ఏర్పడుతుంది లేక, మళ్ళీ రిజిస్ట్రేషన్‌కు ఫీజు పెడితే చాలా గందరగోళం వస్తుంది. ఇది ఉచితంగా చేయవలసి ఉంటుంది.

తరువాత, తెలంగాణా యీ 50–బి క్రింద తమ భూములు పట్టా చేయించడం జరిగింది. ఇక్కడి రైతులకు అలవాటు–అమ్ముకున్నప్పటికి, కొన్నప్పటికి ఆఫీసుకు పోయి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి లీగల్‌గా చేయించడం జరగదు. 1953 నుంచి యిదే నడుస్తున్నది. అందువలన 50–బి కార్యాయిలు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో అమలు జేయడం ఇబ్బంది అవుతుంది. పరశురామనాయుడుగారు చెప్పినట్లుగా, అక్కడ వుండనే వుండదు; సబ్–రిజిస్ట్రార్ కూర్చుంటాడు. క్లర్కు వుంటాడు. సిబ్బందిని పెంచకుండా యీ ఖానూన్ అమలు జరపడం కష్టం. అందువల్ల సిబ్బందిని పెంచడం అవసరం. ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించాలి. అలాగాకుండా,
10.40 a.m. రైతును రిజిస్ట్రార్ ఆఫీసుకు పొమ్మంటే రైతు యిబ్బంది పడతాడు తహశీల్దారు డైరెక్టుగా వారి ఆఫీసు ద్వారా రిజిస్ట్రేషను ఆఫీసుకు పంపి, ఫీజు లేకుండా రిజిస్ట్రేషను జరగాలనేది లేకపోతే మళ్ళా యిబ్బందుల పాలవుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కిషన్ రావు :—అధ్యక్షా, ఈ రిజిస్ట్రేషను సవరణ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఇందులోవున్న లోపాలను చెబుతూ యీ సవరణ ఇందులో చేర్చాలని కూడా నేను కోరుతున్నాను. 50 (బి) ప్రకారం రిజిస్ట్రేషన్ బుక్స్‌లో ఎంట్రీస్ వేయాలని వారు సూచించినది చాలా బాగుంది. ఆంధ్ర ప్రదేశ్ యీనాం ఎబాలిషన్ యాక్ట్ (తెలంగాణా ఏరియా) 1956 ను అమలు చేయడంలో దానిక్రింద చేసిన రూల్సు–దానికోసం నాయబ్ తహశీల్దారును నియమించారు. ఇందులోని సెక్షను ప్రకారం పట్టాలు యిస్తారు చట్టాలు యిచ్చినట్లయితే వారికి

కూడా-యిది రిజిష్ట్రిలో ఎంట్రీ చేయడానికి సవరణ చేయవలసినదిగా కోరుతున్నాను. ఈనాం ఎబాలిషను యాక్టు ప్రకారం నాయబ తహశీల్దారులు-తహశీల్దారులు పట్టా సర్టిఫికేట్లు యిస్తారు ఈ ప్రశ్న రేపు రాకుండా యిప్పుడే యిందులో చేర్చుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ సేల్సు విషయంలో తహశీల్దారులూ, కో ఆపరేటివ్ ఆఫీసరులూ కూడ సబ్ రిజిస్ట్రారుకు సైమల్టేనియస్‌గా యిన్‌ఫారం చేయాలని మంత్రిగారు కూడా యిప్పుడు ఒప్పుకున్నారు. దానికి యిప్పుడు ఎమెండుమెంటు తెస్తారా లేకపోతే ఎక్జిక్యూటివు ఆర్డరు ద్వారా పంపిస్తారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— దానికి ఎమెండుమెంటు అక్కరలేదు. అన్ని జిల్లాలకూ ఎక్జిక్యూటివు ఆర్డర్సు పంపిస్తాము.

శ్రీ డి. వెంకటేశం :-అధ్యక్షా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్సుకు సంబంధించి-ప్రత్యేకించి పట్టా ట్రాన్సఫర్సు జరగడానికి చాలా సంవత్సరాలు పట్టుతున్న విషయం పదే పదే మేము యీ సభద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము మొట్ట మొదటలో శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పినట్లుగా ఎవరి పేర భూముల పంపకాలు జరిగాయో వారి వారి పేర్లలో నమోదు కావడంలేదు దీనిగురించి శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది ఈ ఆఫీసులలో బ్రిటిషువారి కాలంలో వున్నంత సిబ్బంది మాత్రమే యిప్పుడూ వున్నది కానీ వర్క్ లోడునుబట్టి సిబ్బంది లేదు ప్రభుత్వం యీ సిబ్బందిని పెంచడానికి యోచన చేయాలని కోరుతున్నాను. రిజిస్ట్రేషన్ ఆఫీసుల దగ్గర యిదివరకు రైటింగ్ షెడ్స్ ఉండేవి. అవన్నీ పాడైపోయి శిథిలావస్థలో వున్నాయి వాటిని తిరిగి ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. రికార్డ్సు దెబ్బతింటున్నాయి కాబట్టి రికార్డ్సు సెక్షనుకు కూడా పదిలపరచవలసినదిగా కోరుతున్నాను. దీనిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, ఈ భూముల క్రయ విక్రయాలకు సంబంధించిన వ్యవహారం వచ్చినప్పుడు గ్రామాలలోని పరిస్థితి ఈవిధంగా ఉంటున్నది. రైతులు తమకున్న భూములనుపెట్టి రెవిన్యూవారిదగ్గర, గ్రామ సహకార పరపతి సంఘాలవద్ద—భూమి తనఖాబాంకులనుంచి కూడా అప్పులు తీసుకోవడం సర్వసామాన్యంగా జరుగుతున్నది. రైతు తిరిగి ఆ అప్పులను తీర్చలేని స్థితి వచ్చినప్పుడు రెవిన్యూవారు ఆ రైతు భూమిని వేలం వేయడానికి సిద్ధపడతారు, సహకార పరపతి సంఘాలు వేలం వేయడానికి ప్రయత్నం చేస్తారు, ఎల్. ఎం. బి. వారుకూడా వేలం వేయిడానికి పూనుకుంటారు. ఈ విధంగా అన్నివైపులనుంచి కూడా అదే భూమిని వేలం వేయడానికి రావడం జరుగుతున్నది. అటువంటిది లేకుండా చేయాలంటే భూములు రిజిస్ట్రేషను చేసే సందర్భంలోనే అతని భూమి మీద ఎంత అప్పు పొందగల అర్హత వున్నదో ప్రభుత్వంవారు తేల్చిచెబితే అంత అప్పుమాత్రమే రెవిన్యూనుంచిగాని, కో-ఆపరేటివు సొసైటీనుంచిగాని, మరోచోట

నుంచిగానీ పొందడానికి అవకాశం వుంటుంది అదేభూమిని నాలుగుచోట్ల తాకట్టు పెట్టే అవకాశం రైతుకు వుండదు, ఎక్కడ అప్పు దొరుకుతుందో అక్కడమాత్రమే అప్పు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల యీ పద్ధతిని మార్చవలసిన అవసరమున్నది. కొన్ని సందర్భాలలో భూమిపై కౌలుదారున్నప్పటికి పట్టాదారు అప్పు తీసుకోడానికికూడా ప్రయత్నం చేస్తుంటాడు. పట్టాదారు తీసుకున్న అప్పు తీరని సందర్భంలో కౌలుదారు స్వాధీనంలో వున్న భూమిని వేలం వేయడంవల్ల, కౌలుదారుకు నష్టం కలుగుతున్నది. ఇటువంటిదానిని అరికట్టాలంటే రైతుకు ఎంతవరకు అప్పు పొందడానికి అర్హత వున్నదో తెలిపే సర్టిఫికేటు ఒకటి యిప్పిస్తే సరిపోతుంది. దీనివల్ల ప్రభుత్వానికి ఉపయోగం వుంటుంది, అతని భూమిని మూడు వైపులనుంచి వచ్చి వేలం వేయడానికి అవకాశంకూడా వుండదు కాబట్టి ఈ పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ — అధ్యక్షా, ఇప్పుడున్న లోపాలను సవరించడం కోసం యీ ఎమెండుమెంటు తెచ్చి, మొత్తం రాష్ట్రమంతా వర్తించేటట్లు చేస్తున్నారు. ఆ మేరకు యిది బాగానే ఉన్నది కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో జరిగే అన్యాయాలగురించే దఫదఫాలుగా యీ సభలోనే ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది ఆ విషయం యీ బిల్లు మూవ్ చేసిన కృష్ణారావుగారికికూడా తెలుసు లాండ్ రిఫారమ్సు బిల్లు ప్రవేశపెట్టినప్పుడు కాని, ఆర్డినెన్సు ప్రకటించినరోజునగాని, అది అమలులోకి వచ్చినతరువాత కూడా ఒకరోజు రాత్రికి రాత్రి కూర్చుని జీరిజిస్ట్రార్సు వేలకొలది రిజిస్ట్రేషన్సు చేసిన సంగతి ఆనాడు మేము ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. నిడదవోలు, ఆచంట, రాజోలు మున్నగుచోట్ల జరిగినవి ప్రభుత్వదృష్టికి తెస్తే ఏమి చర్య తీసుకున్నారో అర్థం కావడంలేదు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో—యిక లంచాల గురించి మాట్లాడనక్కరలేదు. ఇన్నివేల రూపాయలకు యింత లంచం అని అక్కడ ఒక ఫిక్స్‌డ్ లా ఉన్నదన్నమాట. ఆ ప్రకారం డబ్బు యిస్తేగాని రిజిస్ట్రేషను జరగదు దానిని ప్రభుత్వం అరికట్టగలుగుతోందా? అక్కడ వెయికి 50 రూపాయలు అని ఒక లెక్క ఉంటుంది. సబ్ రిజిస్ట్రారు, హెడ్ క్లార్కు- యిట్లా అందరికి పర్సంటేజెస్ ఉంటాయి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ఎవరి ఆస్థినైనాసరే మరొకరెవరైనాసరే వెళ్లి రిజిస్ట్రేషను చేసేయవచ్చు. నాఅంతట నేను వెళ్ళి, ఈ భూమిని నేను కొన్నాను అని ఇంకొకరిని తీసుకువెడితే రిజిస్ట్రేషను చేసేస్తారు. ఆ అవకాశం ఉన్నది భూ సంస్కరణల చట్టాన్ని దెబ్బకొట్టడానికి తెలంగాణాలో—తణుకు తాలూకాలో ఒక రిజిస్ట్రేషను ఆఫీసులో శ్మశానభూమిని రిజిస్ట్రేషను చేసేశారు. భూ సంస్కరణల చట్టాన్ని దెబ్బకొట్టడానికి బాక్ డేట్ వేసి కొన్ని రిజిస్ట్రేషన్సు జరిగినాయి. తెలంగాణాలో రక్షిత కౌలుదారుల విషయంలోకూడా యిట్లా జరిగాయి ఈ ఎమెండుమెంటుద్వారా యీ జనరల్ ప్రాబ్లెమ్సు—లంచగొండి విధానాన్ని అరికట్టే చర్యలు తీసుకొగలుగుతారా? కఠినచర్యలు తీసుకుంటామని స్టాట్యూటరీ ప్రొవిజను పెడతారా లేదా? యూనిఫారంలా చేయడానికి మాకు అభ్యంతరం లేదు. కాని జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి. పదెకరాలకంటే అదనంగా ఉంటే రిజిస్ట్రేషను చేయడానికి వీలులేదు. ఒక్కొక్కచోట 9 ఎకరాల

చొప్పున నాలుగుచోట్ల కలిపి ౩6 ఎకరాలుందనుకోండి 9 ఎకరాలు, 9 ఎకరాల చొప్పున రిజిస్ట్రేషన్సు జరిగిపోతాయి. ప్రభుత్వ ప్రకటిత విధానాలను అమలు చేయడంలో, మంత్రివర్గంలో వున్న వారిలో కొంతమంది భూస్వాములున్నారుకూడ, యీ చట్టాల అమలుకు తగిన పకడ్బందీ చేయకపోతే కంచే చేను మేసినట్లవుతుంది. తప్పుడు విధానంతో రిజిస్ట్రేషనులు జరగకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. యూనిఫార్మిటి పేరుతో యిందులో తొర్రలు పెట్టకుండా వుండాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులు సవరణలకు సంబంధించే కాకుండా ఇతరంగా కూడా చాలా సూచనలు చేసారు ఆంధ్ర ఏరియాలో జరుగుతున్న పద్ధతినే ఇక్కడ కూడా జరపాలనే ఉద్దేశంతో తెచ్చిన సవరణలు. సేల్సు చేసినపుడు కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ఉద్యోగులు సర్టిఫికేటును రిజిస్ట్రేషన్ ఆఫీసుకు పంపాలని ఇందులో పెట్టబడింది. రిజిష్ట్రారు ఆఫీసులో బుక్ 1 లో ఎంటర్ చేసుకుని రికార్డు సరిగా ఉంచడానికి వీలుగా ఈ సవరణ తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తించబడింది తెలంగాణా ఏరియా టెనన్సీ చట్టానికి సంబంధించినంతవరకు ట్రిబ్యునల్ కాని తహసిల్దారు కాని అటువంటి సర్టిఫికేట్లను రిజిష్ట్రారు ఆఫీసుకు పంపాలని కూడా ఇందులో చేర్చడం జరిగింది. ఇవి కాకుండా వేరే సూచనలు కూడా గౌరవ సభ్యులు చేసారు. రికార్డు జాగ్రత్తగా ఉండడానికి చర్యలు తీసుకోవాలి అన్నారు. దీనికి సంబంధించి క్రిములు చేరకుండా కెమికల్స్ వాడి రికార్డులను భద్రంగా ఉంచేప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమైన రికార్డులుంటాయి కనుక సరైన భవనాలు కూడా అవసరమని పరశురామ నాయుడు గారు చెప్పారు. చాలా రిజిష్ట్రారు ఆఫీసులకు భవనాలు ఉన్నాయి. ఇంకా పెంచవలసి వస్తే ప్రభుత్వం పరిశీలన చేస్తుందని చెబుతున్నాను. వీటిని జిల్లా మునిసిఫ్ కోర్టులకు ఎటాచ్ చెయాలని అన్నారు. వారి సమస్యలు వేరు, ఇవి వేరు. కోర్టు వారు ఏదైనా తీర్పు ఇస్తే ఇక్కడకు తెలియచేస్తారు, చర్య తీసుకుంటారు. వీటిని మునిసిఫ్ కోర్టులకు ఎటాచ్ చేయవలసిన పనిలేదు. ప్రభుత్వ కంట్రోలు రిజిస్ట్రేషన్ వ్యవహారాలపై ఉండాలి కనుక అది సాధ్యపడదని తెలియచేస్తున్నాను. ఒకే సర్వే నెంబరును చాలా సొసైటీలలో చూపి అప్పులు తీసుకుంటున్నారని జనార్ధనరెడ్డి గారు చెప్పారు. ఇప్పుడు కో-ఆపరేటివ్ సొసైటీలు ఇ సి.సి. కూడా ఇన్‌సిస్ట్ చేస్తున్నారు. వేరే ఎక్కడైనా తాకట్టు పెడితే దానివల్ల తెలుస్తుంది. ఒక చోట తాకట్టు పెట్టిన భూమిని మరొక చోట పెట్టాలంటే సాధారణంగా ఎవరూ అప్పు ఇవ్వరు. స్టాంప్ డ్యూటీ ఎగ్జంప్షన్ గురించి ప్రభుత్వ ఆలోచనలో ఉంది. ౩ ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్టకు ఎగ్జంప్షన్ ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలన చేస్తున్నదని మనవిచేస్తున్నాను. తహసిల్దారులకు పంపే విషయం శ్రీ నివాసులురెడ్డి గారు చెప్పారు. ఆ విధంగా చేస్తామని మనవిచేస్తున్నాను. భూములకు ఏదైనా రేట్లు ఫిక్స్ చేస్తే మంచిదని వారు అన్నారు. ఇప్పుడే ఎల్.ఎమ్.బి. వారు భూములు మార్కెటు వాల్యూను బట్టి ఫిక్స్ చేసి ఇవ్వడం జరుగుతున్నది. రామశర్మ గారు చెప్పినట్లుగా, ఇష్టం వచ్చినట్లు అప్పులు ఇవ్వడం జరగడం లేదు. కో-అపరేటివ్ 10.50 a.m.

బ్యాంకులు కంట్రోలుచేసి వాటికి ఉన్న మార్కెటు వాల్యూ కొంత తగ్గించి ఇస్తున్నారు. భూసంస్కరణల సందర్భంలో జరిగిన రిజిస్ట్రేషన్స్ గురించి వంకా సత్యనారాయణ గారు చెప్పారు. అటువంటివి జరిగితే ఏమి చేయాలనే విషయం ప్రభుత్వం పరిశీలన చేస్తుంది లంచగొండితనం గురించి ఆయన చెప్పారు. లంచాలు ఇచ్చేది ఎవరు అనేది కూడా ఆలోచన చేయాలి. వారు అడిగితే మనం ఇస్తున్నాం. తొందరగా పని కావాలని ఇస్తున్నాం ప్రజలలో కూడా రెసిస్ట్ చేసే శక్తి రావాలి. అప్పుడే లంచం ఆగిపోతుంది. ఆ రోజునే ఐపోవాలనే ఉద్దేశంతో అడిగిన డబ్బు ఇస్తున్నాం. ప్రజలు కూడా రెసిస్ట్ చేసుకోవాలి

శ్రీ వంకా సత్యనారాయణ:— రిజిస్ట్రేషన్ కావాలని పెడతారు. వారు లంచం అడిగితే ఇవ్వము అంటారు. రిజిస్ట్రేషన్ జరుగదు. అటువంటప్పుడు అడిగే వారిది తప్పా? ఇచ్చే వారిది తప్పా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— మనం కూడా తొందరగా పని కావాలని ఇస్తున్నాం. లంచాలు ఇవ్వము అనే శక్తి ప్రజలలో రాకపోతే లంచం ఆగదు. వారిమీద చర్య తీసుకోకూడదని నేను అనడంలేదు, తప్పనిసరిగా చర్య తీసుకో వలసిందే. తీసుకుంటున్నాం కూడా.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉండిరి)

మన సమాజంలో కూడా మార్పు రావాలి. మనం ఎన్ని చర్యలు తీసుకున్నా, ఆ మార్పు రాకపోతే లంచం ఆగదు.

శ్రీ సి. వి కె. రావు :— ప్రభుత్వం తరపున మంత్రిగారు మాట్లాడుతున్నారు ప్రభుత్వంలో ఉన్న లంచగొండి తనాన్ని అరికట్టవలసిన అవసరం ఉందంటే ప్రజలే చూచుకోవాలి, వారు ఇవ్వకూడదంటే—వారిస్తే మీరు పుచ్చుకుంటారా? ప్రభుత్వ యంత్రాంగం నిష్కల్మషంగా ఉండే బాధ్యతను స్వీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మరొకరిపై బడ్జెజ్ పెట్టవద్దు.

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :— ఆ బాధ్యతను స్వీకరించే చెబుతున్నాను అరికట్టడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. కాని రజిస్ట్రారు ఆఫీసుకు వెళ్లి మనంత మనమె డబ్బు ముందుగా పని కావాలని ప్రయత్నం చేస్తుంటే ఎట్లా ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు కూడా సహకరిస్తేనే ప్రభుత్వం చేసే దానికి విలువ వస్తుంది. ఆ విధమైన సహకారం ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :— లంచగొండితనం విషయంలో మేము చర్య తీసుకోబోతున్నాం, కంట్రోలు చేయబోతున్నాం అని మూడు సార్లు చెప్పారు. తీసుకోబోయే చర్యలు ఏమిటో చెప్పండి.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— లంచాలు తీసుకోవద్దని తీసుకుంటే శిక్షిస్తారని ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారు. ఎ. సి. బి ఉంది. డిపార్టుమెంటల్ ఎంక్వైరీలున్నాయి. అంతా ఎలెర్టుగా పని చేస్తున్నారు. ఎన్ని చేసినప్పటికి, తమంత తాము వెళ్లి

డబ్బు ఇచ్చి రిజిష్టర్ చేయాలని కోరేవారు చాలామంది ఉన్నారు. ప్రజలు కూడా సహకరించాలి. ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె రావు :—అధ్యక్షా, నాది చిన్న సవరణ ఉంది. మంత్రి గారు కన్విన్స్ అవుతారనే ఆశతో చెబుతున్నాను. ఇక్కడ బిల్లును ప్రవేశపెట్టి నప్పుడు ప్రజల తరఫున ప్రతిపక్షం కొన్ని సూచనలు చేస్తుంది. సర్వసాధారణంగా వాటిని అంగీకరించరు. బిల్లును పైలట్ చేసే మంత్రి గారికి దగినంత వ్యవధి ఉండదు. అక్కడికక్కడ సమాధారం స్వీకరించవలసి ఉంటుంది. అందువల్లనే జాయింటు సెలక్టు కమిటీలకు పంపి సమగ్ర స్వరూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం. బిల్లు చిన్నది. పాస్ చేయండి అనడం పరిపాటి ఐపోయింది. బిల్లు చిన్నదే ఐతే ఇంత తొందర ఎందుకు? పనికి వచ్చే బిల్లు ఐనప్పుడు కొంచెం జాగ్రత్తగా చూడాలి. ఈ సందర్భంలో చాలమంది సభ్యులు మా సైడునుంచి చాల విషయాలు మంత్రిగారికి చెప్పారు. ఆయన సమాధానాలు కూడా సంతృప్తిగా లేవు. దీనిలో అన్నీ కూడా శాసనసభ్యుడైనంత మాత్రం చేత ప్రతి శాసనంలో సంపూర్ణమైన అనుభవం ఉంటుందనుకోడానికి వీలులేదు. లా డిపార్టుమెంటు ఉన్నంతమాత్రాన లా డిపార్టుమెంటు ఆఖరు జ్ఞానం కలిగి ఉంటుందనుకోవడానికి వీలు లేదు. కోర్టులకు పోయి లిటిగేషను వస్తుంది. ప్రజలకు సౌలభ్యం గురించి సర్క్యులేటు చేస్తే వారి అభిప్రాయం కూడా ప్రభుత్వ దృష్టికి వస్తుంది మా అభిప్రాయం చెప్పడానికైనా నోటీసు కూడా ఉండదు. ఏ బిల్లు వస్తుందో తెలియదు. మంత్రిగారు కొంచెం ఆలోచించాలని కోరుతున్నాను. ఈయన పోర్టుఫోలియో కాదు. ఎరువు పెట్టుకుని జరుగుతున్న వ్యవహారం. ప్రజల దృష్టికి తీసుకుని వస్తే బాగుంటుంది. సర్క్యులేషను చేస్తే వారు మనకు అభిప్రాయం తెలియ చేస్తారు. పోయేది ఏమీ లేదు. గడువు తక్కువ ఇవ్వవచ్చు. చిన్నకోరిక. దీనిని అంగీకరించాలని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. 11-00 a.m.

శ్రీ ఎం. వి. కృష్ణారావు : —ఒకరికోసం అంగీకరించడం న్యాయం కాదు. ప్రజలకు సౌకర్యం కలిగించాలని తెచ్చిన బిల్లు. ఆక్షను చేసినప్పుడు సేల్ చేసినప్పుడు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పంపించడానికి అవకాశం కల్పించాము. దీనిలో ఏమీ లేదు. బుక్ వన్‌లో ఎంటర్ చేయడానికి ట్రాన్స్‌ఫరు చేయడానికి తరువాత చేయవలసిన కార్యక్రమాలకు దోహదం చేస్తుంది. ప్రజలకు సౌకర్యం కలిగించే నిమిత్తం తెచ్చిన బిల్లు. వారికి ఏమైనా యిబ్బంది ఉంటే ప్రజల అభిప్రాయం తీసుకోవచ్చు. సి. వి. కె. రావుగారిని సంతృప్తిపరచడానికి ప్రజల అభిప్రాయానికి పంపవలసిన అవసరంలేదు.

Sri C. V. K. Rao:— That is objectionable. Is it for my satisfaction, I suggested? Is if for my satisfaction he has taken on his shoulder the entire responsibility of the people? That is not an individual business.

Mr. Speaker:—Now I put Sri C. V. K. Rao's amendment to vote. The question is:—

"That the Bill be circulated for the purpose of eliciting opinion thereon."

The amendment was negatived.

Mr. Speaker:— The question is

"That the Registration (Andhra Pradesh Amendment) Bill, 1974 be taken into consideration"

The Motion was adopted.

Mr Speaker: — I shall now put the clauses to vote.

The question is.

" That Clauses 2, 3, 1 and Long Title and enacting formula do stand part of the Bill."

The motion was adopted. Clauses 2, 3, and 1 Long title and Enacting formula were added to the Bill.

Sri M V. Krishana Rao:—Sir, I beg to move:

" That the Registration (Andhra Pradesh Amendment) Bill, 1974 be passed."

Mr. Speaker: — motion moved.
(Pause)

The question is:

That the Registation (Andhra Pradesh Amendment) Bill, 1974 be passed."

The motion was adopted and the Bill was passed.

THE HYDERABAD MUNICIPAL CORPORATION (AMENDMENT) BILL, 1974.

Sri C. V. K. Rao:—I would like to raise a point of order. Now this Assembly has been in session for the last one month. Assembly is the supereme body. Any piece of legislation that emanates in this House has the supremacy. There are certain States having Legislative Councils. We have the Council. Even if any piece of Legislation that it has to be passed, the Assembly is the finality. When this Assembly is having its deliberations, the Government in an arbitrary manner. without understanding the spirit of the Constitution have taken the steps to originate certain Bills in the other House. This Bill has originated in the other House. It was passed by the Council. I raise an objection to the way in which the Government is responsible. The Government is responsible to the supreme body of the legislature. Now the Government may say that it is not a Money Bill It is only a Money Bill, and it shall not be introduced in the Legislative Coucil. Since it is not a Money Bill it can be introduced in either House. I cannot indulge in the constitutional interpretation because our time is limited. This matter is of higher significance. Under Article 199 (3) "If any question arises whether a Bill introduced in the Legislature of a State which has a

Legislative Council is a Money Bill or not, the decision of the Speaker of the Legislative Assembly of such State thereon shall be final." In fact the Speaker is the supreme deciding factor in this. No doubt, in respect of the Money Bill, it has been stated about it.

But here there is a difference between introducing a Bill in the Legislature and originating the Bill in the Legislature. The Government has deliberately introduced this Bill in the Council."

I read Art. 196 (1)

"Subject to the provisions of Articles 198 and 207 with respect to Money Bills and other financial Bills, a Bill may originate in either House of the Legislature of a State which has a Legislative Council."

It is not the introduction of the Bill. It is the origination of the Bill. The Government introduces the Bill. Kindly read Art 198 (1) " A Money Bill shall not be introduced in a Legislative Council."

Mr. Speaker :—Explain to me what exactly you mean "originating the Bill" and "introducing a Bill."

Sri C. V. K. Rao :—Any member can intaoduce. Here when the Constitution has chosen a word, we have to go into the question, about the Bills coming before the Legislative Council and Legislative Assembly. Now it is the Legislative Assembly that has the supremecy over it. If the Legislative Assembly does not pass the Bill, it has no validity at all. It has no legislative validity. When the Legislative Assembly is functioning, it is indiscreet as well. The Government may say or use its retinue in any manner possible. When a Bill has been taken up, anybody can give a notice to the Speaker or the Chairman, Sir. The Speaker or the Chairman may permit when it may come up in the House. I cannot go into all these things or of the Constitutional technicalities etc. Now I want that the Honourable Speaker has to go fully into this matter and constitutional implications. This is an issue of the constitutional propriety which the Government totally violated. Now here it is not the stage of introduction. With regard to the Money Bill, it shall not be introduced in the Legislative Council. With regard to other things, they may originate as they say every time when they come up, For example, a private member's Bill. Here it is the Money Bill. Specifically Money Bills will be originated here, Normally for the Budget Government gives notice.

It has been made very specific. That is of a vital significance. 11-10 a.m.
The word 'introduce' is used. Here it is not that word that is used. My point is, the Government must realise its responsibility. When

the Legislative Assembly is functioning it should see to that. It has got the opportunity to introduce the Bill there. In this connection the Government had acted in a dictatorial, arbitrary manner in order to see that the dignity, the responsibility and the functioning of this House is being affected, Being a Member of the House, being elected by the electorate, if I don't question the Government about the way it has been functioning we will be doing an injustice Therefore I am seeking that should give a ruling. The Government had already erred I don't know whether it has sought the advise of Speaker. Though there is no provision in this things, nothing stops the Goverment to seek the advise of the Speaker. Normally the Chief Minister also 'originates' in the Assembly and there is a sort of convention there. And as such all these things are there and the Constitution does not give room that the 'Chief Minister may not originate. The convention has been established. Under these circumstances the Government had not consult d and taken your advice and in a dictatorial indiscreet fashion took the Bill into the Council as though it is a mechanical business. Since it commands a vast majority, its word is a law and therefore I seek now your assistance and guidance in this matter. It lays down under Article 199, provision 3. I have got a right, Suppose the Bill has been passed there. I question that it is a Money Bill. Your judgement is a nullity.

Mr. Speaker:—About Money Bill it is a different matter. How do we know whether it is a money or ordinary Bill.

Sri C.V.K. Rao:—It is only when it comes before you we know it. How do we know? They have no right at all. Have they made sure before stating that it is not a Money-Bill. Sir, you hear both the sides. You go deep into the matter and give your ruling and observation.

Mr. Speaker:—You explained to me one point. So far as this Bill is concerned, you agreed that it is not a money Bill.

Sri C.V K. Rao:—I will contend that this is a Money Bill Sir. That is one thing Of csurse you have got to give a ruling. At the same time, after the Bill has been passed I can question any time. Why should the Government give that kind of an opportunity. Even if it is not a Money Bill, they cannot introduce that Bill. It should 'originate'.

Sri M.V. Krishna Rao:—This is not a original Bill. It is only amendment.

Sri C.V.K. Rao:—A Bill may originate, మే ఒరిజినేట్ అన్నారు. కౌన్సిల్‌లో చేయవచ్చు కాని మిమ్మల్ని కన్సల్ట్ చేయ్యాలి. బిల్లు అక్కడ పాస్ చేయవచ్చు. ఇక్కడ రెయిజ్ చేస్తే మీ డెసిషన్ బైండింగ్.

Mr. Speaker;—Forget about what has happened in the Council. If it were to originate in the Assembly, what should be done?

Sri C. V. K. Rao:—In the Assembly it is a right.

Mr. Speaker;—It can originate in either House,

Sri C.V.K. Rao :—Assembly can pass resolution and the Council may not agree It is normally the dignity, respect and functioning of the House must be maintained. I am not speaking anything about the other House. It is alright. It will be a helpful instrument and another wing to this one.

Mr. Speaker :—It is said in 196 that 'a Bill may originate in either House of the Legislature of the State'. Certain procedure is followed by the Council. Forget about it. If it were to originate in the Assembly what is the procedure that has to be adopted?

Sri C.V.K. Rao :—Government has introduced it. My contention is Government has deliberately did it That particular word, when once it is used it is weghed and its meaning could have no other shade of meaning. Therefore this meaning is very guardedly used. They did not say 'originate'. They said 'introduce'. Why should they say the money Bill shall not be introduced in the Legislative Council. Suppose you give a decision wrongly. Excuse me for that proposition. Therefore the Government would have sought your advise in this matter. That is the very reason. The Constitution is not framed for the Government's is whims and fancies. The Government is functioning here in such a rigid manner. It is only action on its whims and fancies without any espect and regard. You know Sir, the other day the Chief Minister was introducing the Bill without a Bill in his hands. Could there be any Legislature where a very responsible authority in the Legislature introduce a Bill without the Bill in his hands. Could there be any Legislature where a dead man makes a statement in the House. Here a dead man made a statement, not once, twice. If it is for once it is an error. I will give respect to our Deputy Chief Minister who expired. What about the living man. They are callous, indifferent and are not keeping up the dignity of this House. For these reasons I would like that you should direct the Government. When the Assembly is sitting your direction must be taken. They can make a point clear, nothing will be lost. We will be on a very safe ground. Therefore you have got to give necessary direction to the Government. With that object I am raising these objections Sir. Thank you.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—నేను నిన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈ మునిసిపాలిటి బిల్లు వచ్చిన సందర్భంలో రెయిజ్ చేశాను: తమరు ఆ బిల్లు రాక ముందే రూలింగ్ ఇస్తామని అన్నారు. ఇది కౌన్సిల్‌లో పాస్ అయింది. ఇప్పుడు వున్న పాయింట్ ఏమిటంటే ఇది మనీ బిల్ అవునా కాదా అనేది స్పీకర్ గారికి రిఫర్ చేసి వుండాలి. కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టకముందే తమరు నిర్ణయించాలి, కాని ప్రభుత్వం తమకు రిఫర్ చేయలేదు, చేయకుండానే అక్కడ పాస్ చేయడం జరిగింది. మనీ బిల్ అవునా కాదా అనేది ఇప్పుడు నిర్ణయించ వలసి వస్తున్నది. నిర్ణయం ఏదైనా అక్కడి సభ్యులకు అది బాధ కల్గించవచ్చు. ఇక్కడి సభ్యులకు బాధ కల్గించవచ్చు. స్పీకరుగారని క్లిష్టపరిస్థితిలో పెట్టడం జరిగింది. కౌన్సిల్‌లో పెట్టకముందు మీకు రిఫర్ చేయలేదు కనుక సభాపతిని, సభను అవమానం, నిర్లక్ష్యం చేసినట్లు భావించాలి. ఈ విషయంలో తమరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

11-20 a.m. Sri Ch. Parasurama Naidu:—Sir, the word "originate" is the crucial word. I have just referred to the dictionary. Hon'ble Speaker may also kindly peruse the same. Originate means initiate, introduce means initiate so it makes absolutely no difference as to the process by which the bill can be piloted. Hence if the constitution has permitted initiation in either house, it is not open to anybody to question that in this House. With regard to the question as to whether this Bill is a Money Bill or not it is no doubt that Speaker is the final authority. When it is raised in the House whether a certain bill is a Money Bill or not, that does not take away the discretion of the Government which introduces the Bill from having its own opinion as to whether a certain bill is a Money Bill or not. Having exercised that discretion, it can introduce the bill in the other House. When it comes here, if finally the Speaker holds otherwise all unnecessary complications may follow. But it does not invalidate the introduction of the Bill, the 'orgination' of the Bill in the other House or in either house.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ప్రభుత్వానికి యీ సమస్య మీద వేరే ఒపీనియన్ వుండడానికి వీలులేదు. ఈ బిల్లును అక్కడ ప్రభుత్వం ఒరిజినేట్ లేక యింటర్ డ్యూస్ చేసేటప్పుడు మీ పర్మిషన్ పొందలేదు. మీ పర్మిషన్ లేకుండా అక్కడ యింటర్ డ్యూస్ చేశారు. మనీ బిల్లు అవునా కాదా అనేది కూడా మీ ఒపీనియన్ తీసుకోలేదు. ఈ బిల్లుకు సంబంధించినంత వరకు మనీ బిల్లు కాదు అని చెప్పడానికి అవకాశం లేదు. పన్నులు వేసేది, కలక్టు చేసేది అది మనీ బిల్లు గాకుండా ఎట్లా వుంటుంది? ఏ పరిస్థితులలో ఐదర్ హౌస్‌లో యింటర్ డ్యూస్ చేయవచ్చు. దీనికి మాత్రము స్పీకరుగారి పర్మిషన్ తీసుకొని యింటర్ డ్యూస్ చేయడమనేది సత్ సాంప్రదాయం. అది బ్రేక్ చేశారు. అది పొరపాటు అయిందని ప్రభుత్వం చెప్పిన తరువాతనే పాసీడు అయితే బాగుంటుంది. ఇది చెప్పకపోతే They must show you first. They must get your advice from you Sir.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ఇదివరకు మనము చేసుకున్నటువంటి రూల్సు అయితేనేమి. వున్న సాంప్రదాయాలు అయితేనేమి. ఏ బిల్లు అయినా ప్రప్రథమంగా యిక్కడ చర్చించిన తరువాత అప్పర్ హౌస్‌కు పోతుంది. అలాంటప్పుడు తమ ఒపీనియన్ తీసుకోకుండా చేశారు. కౌన్సిల్‌లో బిజినెస్ ట్రాన్జాక్ట్ చేయడానికి లేకపోతే అది అడ్జర్న్ చేయవలసి వుండెను. యిక్కడ పాసు అయ్యేవరకు-అది లేకుండా పాసు చేసి యిక్కడికి పంపించడం యీ హౌస్‌ను కించపరిచినట్లు అవుతుంది: దీని మీద ప్రత్యేకంగా యోచించి తమరు రూలింగు యివ్వవలసినదిగా కోరుతున్నాను.

**Mr. Speaker** :—Yesterday when this matter was raised by Sri N. Srinivasul Reddy I did say that I will give my ruling to-day. But when that point was raised yesterday, there were two Bills before me on which I conveyed the message. One relating to the present Bill

which we are going to take up and the other relatidg to the Municipalities which is coming up to-morrow.

So on this Bill, whether it is a Money Bill or not, I am sure you are very clear in your mind and I am also definite on that that it is not a Money Bill. When it is not a Money Bill, either House has got the right to discuss it first and rightly I feel that it was so done by the Council. So, I rule that there is no point now in putting it off and we can take up this Bill for discussion.

Now the other point raised by the Hon'ble Members was regarding the wording 'originating a Bill 'and 'introducing a Bill'. There seems to be some doubt on this point. So in view of the expressions you have made on the floor of the House just now, I will also get that examined. As you know similar thing might have happened in various other Houses of the Legislatures in the Country as well as in the Parliament. I will look into the proceedings and give my ruling to-morrow on this mattar as well as on the other Bill whether it is a Money Bill or not. I shall give my ruling to-morrow.

Now, we shall proceed with the Bill.

Sri M. V. Krishna Rao:— Sir, on behalf of the Minister for Municipal Administration, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill 1974 (as passed by the Legislative Council) be taken into consideration".

Mr. Speaker:—Motion moved.

శ్రీ యం. వి. కృష్ణారావు :—అధ్యక్షా, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ యాక్టు 55 కు యిప్పుడు మనము అమెండుమెంట్సు పెడుతున్నాము. చాలా చిన్నవి. మనీకి సంబంధించినవి కావు. మనీ బిల్లు గాదు. ముఖ్యంగా సీట్సు డిలిమిటేషన్‌కు ఒక అమెండుమెంటు. ఇదివరకు హైదరాబాదు సికింద్రాబాదు అని రెండు కార్పొరేషన్సు వుండేవి. అవి రెండు కలిపి హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ చేయడం జరిగింది. 66 సీట్సు హైదరాబాదుకు, 28 సీట్సు సికింద్రాబాదుకు మొత్తము 94 వుండేవి. 5 (I) (సి) ప్రకారము వంద కంటే ఎక్కువ వుండకూడదు; అని క్లాజు పెట్టడం జరిగింది. 71 సెన్సాస్ ప్రకారము డీలిమిటేషన్ చేయవలసి వచ్చింది. డీలిమిటేషన్ చేస్తే సికింద్రాబాదుకు 16 సీట్సు వస్తున్నాయి. 28 నుండి 16 కు తగ్గిపోతున్నది. అందుచేత సికింద్రాబాదు కార్పొరేషన్ సపరేట్ గా వుండేది. హైదరాబాదులో చేర్చినప్పుడు అక్కడ వున్న ప్రజలకు యిబ్బంది కలుగకుండా మొన్న చూడడం జరిగింది. అక్కడ వుండే ప్రజలు సీట్సు తగ్గిపోతున్నాయని ఆందోళన పడుతున్నారని దాని గురించి ఆలోచన చేసే 20 సీట్సుకు తక్కువ గాకుండా

నాట్ లెస్ దేన్ ట్వంటీ అని ప్రొవిజన్ కల్పించడం జరిగింది రెండవది రిజర్వుడ్ సీట్సు గురించి, యింతవరకు హైదరాబాదులో 8, సికింద్రాబాదులో 4, మొత్తం 12 వుండేవి, ఇప్పుడు హరిజన పాపులేషన్ మొత్తము పాపులేషన్ ప్రొపోర్షన్‌లో చూచి సీట్సు యివ్వాలని క్లాజు వుంది. ఆ క్లాజునుబట్టి ఆలోచన చేస్తే హైదరాబాదుకు 6, సికింద్రాబాదుకు 3, మొత్తము 9 వస్తుంది అంటే హరిజన్స్‌కు తగ్గిపోతున్నది దానిలో 2 (ఎ) సబ్ క్లాజు తీసివేయాలని కోరడం జరిగింది మూడవది, ఎక్స్‌అఫిషియో కౌన్సిలర్స్ గురించి. హైదరాబాదు సికింద్రాబాదుల నుండి ఎన్నిక అయిన శాసన సభ్యులు, లోకసభ సభ్యులు, శాసన మండలి సభ్యులు, వారందరు కూడా ఎక్స్‌అఫిషియో కౌన్సిలర్స్‌గా వుండాలని ప్రతిపాదన. వీరికి మేయర్ డిప్యూటి మేయర్ ఎన్నికలలో పాల్గొనే హక్కు వుండదు. శాసనసభలో లోక్‌సభలో, శాసనమండలిలో వారి సభ్యత్వం కొనసాగినంత వరకు యిక్కడ వారి టర్మ్ వుంటుందని క్లాజు పెట్టడం జరిగింది. నాలుగవది స్పెషల్ ఆఫీసరుకు సంబంధించింది స్పెషల్ ఆఫీసరును మొట్టమొదట రెండు సంవత్సరాలు నియమించడానికి, తరువాత ఒక సంవత్సరం, తరువాత మరొక సంవత్సరం, నాలుగు సంవత్సరాలు ఎక్స్‌టెండు చేసే పవరు వుంది. డిశంబరు నెలాఖరులో కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుపాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఎలక్షన్స్ ఏ పరిస్థితులలోను డిశంబరులో జరుగుతాయి. స్పెషల్ ఆఫీసరు టర్మ్ ఆగస్టు రెండుతో పూర్తి అవుతుంది ఎలక్షన్స్ జరిగేవరకు స్పెషల్ ఆఫీసరును వుంచవలసి వుంటుంది ఇంకొక సంవత్సరము ఎక్స్‌టెండు చేయవలసిన పరిస్థితి వుంది మొత్తము 5 సంవత్సరాలు మించకుండా స్పెషల్ ఆఫీసరు టర్మ్ అని దీనిలో పెట్టడం జరిగింది. ఈ అమెండుమెంట్సుతో యీ బిల్లును తెచ్చాము. సభవారు ఆమోదించాలని కోరుతున్నాను.

11-30 a.m. శ్రీ నలపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—అధ్యక్షా, యిక్కడ శాసన సభ్యులను శాసన మండలి సభ్యులను, లోక్ సభ సభ్యులను ఎక్స్-అఫిషియో మెంబర్సుగా చేస్తున్నారు. మంచిదే వీరంతా యీ మునిసిపల్ కార్పొరేషను సమావేశములకు హాజరైనప్పుడు యిక్కడి సమస్యలు తెలుసుకోవడానికి సిటీకి సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకోవడానికి అవి కేంద్ర ప్రభుత్వ దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకునిరావడానికి అవకాశం ఉంది. సిటీ అభివృద్ధికి తోడ్పడడానికి అవకాశం ఉంది. పోతే రాజ్యసభ సభ్యులను యిందులో చేర్చ లేదు. ఎందుకని చేర్చలేదో తెలియకుండా ఉంది. సిటీలో ఉన్న రాజ్యసభ సభ్యులను కూడా యిందులో చేర్చాలి. యిప్పుడే దానికి సంబంధించిన అమెండు మెంటు తీసుకుని రావాలని కోరుతున్నాను. రాష్ట్ర శాసన సభకు రాజ్యసభకు వెళ్లే వ్యక్తులు సెక్రటరివద్ద అంటె రిటర్నింగు అఫీసరుకు నామినేషనులు ఫైలు చేసినప్పుడు వోటర్సు లిస్టులో ఉన్న వ్యక్తిగా నామినేషను ఫైలు చేస్తే గెలిచిన తరువాత రాజ్యసభ మెంబరు ఎక్స్ అఫిషియో మెంబరుగా ఉండాలనే నియమం చేయాలి. తరువాత మేయరు డిప్యూటి మేయరు ఎలక్షన్సులో యం. యల్. ఎ. లు., యం. యల్. సి. లు, యం. పి. లు వోటు చేసే అవకాశం లేకుండా

చేశారు. మునిసిపల్ కార్పొరేషను సమావేశాలను యం. యల్. ఎ. లు., యం. యల్. సి. లు., యం. పి. లు హాజరు కావచ్చు. మేయరు ఎలక్షను సమావేశాలకు కూడా హాజరు కావడానికి అవకాశం లేకుండా చేశారు. అది మంచిది కాదు. యం. యల్. ఎ. లు., యం. యల్. సి. లు., యం. పి. లు జిల్లా పరిషత్తు చైర్మను ఎన్నికలలోనూ వైస్ చైర్మను ఎన్నికలలోనూ పాల్గొంటున్నారు; వోటు చేస్తున్నారు. అలాగ సమితి ప్రెసిడెంటు వైస్ ప్రెసిడెంటు ఎలక్షన్సులో కూడా పాల్గొంటున్నారు రాజ్యసభ మెంబర్సుకు మాత్రం అవకాశం లేదు. యిప్పుడైనా వెంటనే సవరణ చేసి మేయరు డిప్యూటి మేయరు ఎన్నికలలో వోటు చేసే అవకాశం కల్పించాలి. ఎందుకంటె అసెంబ్లీ నియోజకవర్గము నుంచి, లోక్ సభ నియోజకవర్గము నుంచి గెలిచినవారు సిటీలో ప్రాతినిధ్యం ఉన్న వారు కాబట్టి వారికి ఎవరు మేయరుగా ఉండడానికి అర్హులో వారికి బాగా తెలుస్తుంది. కాబట్టి మేయరు ఎన్నికలలో పార్టిసిపేటు చేయడానికి అవకాశం కల్పించాలి. మునిసిపాలిటీస్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్సుగా యం. యల్. ఎ. లను, యం. యల్ సి లను, యం. పి. లను రాజ్యసభ మెంబరునూ చేర్చాలి. దానికి కూడా ఒక ఎమెండుమెంటు తీసుకురావాలి. తరువాత అయిదు సంవత్సరముల టరము మంచిదే. ప్రభుత్వం యిది అమలు చేయడం సమంజసము. పోతే వన్ యియర్ కమిషనరు టరము ఎక్స్‌టెండు చేస్తున్నారు. 1-3-1975 నుంచి కొత్త మునిసిపల్ కార్పొరేషను వస్తుంది. నాన్-అఫిషియల్ బాడి వస్తుంది, బోర్డు ఆఫ్ మానేజిమెంటు వస్తుంది. కాబట్టి వన్ యియరు కాని లేక ఎన్నిక జరిగిన తేదీ నుంచి కాని వుచ్ ఎవర్ ఈజ్ లెస్ కాని వుచ్ ఎవర్ ఈజ్ ఎర్లియర్ అంటే బాగుంటుంది. వన్ ఇయరు అన్నారు. తిరిగి యిది ఎమెండు చేయాలో ఏమో ఆలోచించవలసి ఉంటుంది. సికింద్రాబాదుకు 20 సీట్లు తక్కువ కాకుండా యివ్వాలన్నారు. యిట్లాగైతే కార్పొరేషనులో ప్రాంతీయ అభిమానముకు ప్రాంతీయ దురభిమానముకు తావు కలుగుతుంది. కాబట్టి ఒకే ఒక కార్పొరేషనుగా ఏర్పాటు చేశారు కనుక మొత్తం మీద సీట్సు పెంచాలన్నప్పుడు ఏ ప్రాంతానికి ఎన్ని సీట్సు యివ్వాలో రి-డి-లిమిటేషనులో నిర్ణయించాలి. యీ క్లాజు మాత్రము ప్రాంతీయ దురభిమానముకు దారి తీస్తుంది. తరువాత 12 సీటులు షెడ్యూల్డు కాస్టుకు యిస్తున్నారు. వుమెన్‌కు మైనారిటీస్‌కు షెడ్యూల్డు కాస్టు వారికి ఒరిజినల్ ఆక్టులో రిజర్వేషను ఉన్నదో లేదో తెలియదు వారికి మాత్రము రిజర్వేషను చాలా అవసరము. షెడ్యూల్డు ట్రయిబ్సుకు వుమెన్‌కు మైనారిటిస్‌కు మునిసిపల్ కార్పొరేషనులో ప్రాతినిధ్యం ఉండాలని సూచిస్తున్నాను. నా సూచనలు ప్రభుత్వం గమనించి యిప్పటికిప్పుడే ప్రభుత్వం తరఫున అమెండుమెంట్సు తేవాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— అధ్యక్షా, నాకు యీ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. తమరు చైరులో ఉన్నారంటే నాకు సంతోషంగా ఉంది. ఆడవారికి అభిమానముతో టైము బాగా యిస్తారు. రెండు మూడు నిముషాలు టైము ఉందని ఊరికె బెల్

కొట్టరు. శ్రీనివాసులురెడ్డిగారు సికింద్రాబాదు, హైదరాబాదుకు యీ డిఫరెన్సి యేషను ఎందుకుండాలన్నారు. వారు ఆంధ్ర నుంచి నెల్లూరు నుంచి వచ్చారు. వారికి యిక్కడ పరిస్థితి తెలియదు. సికింద్రాబాదు వేరుగానూ హైదరాబాదు వేరుగానూ ఉన్నప్పుడు పండిత్ జవహరులాల్ నెహ్రూగారు రెండూ ఒకటే అయితే బాగుంటుందని సికింద్రాబాదుకు వేరే మేయరు, హైదరాబాదు వేరే మేయరు ఉండేవారు. యివి రెండూ కలిపి జంటనగరాలుగా చేసి ఒకే మేయరు ఉంటే బాగుంటుందని కాని సికింద్రాబాదుకు తగిన స్థానము యిస్తామని తగిన కౌన్సిలర్సును ఇస్తామని వాగ్దానం చేశారు. అప్పుడున్న 20 సీట్సుకూడా సికింద్రాబాదుకు చాలవు. ఇప్పటికి అందోళనగా ఉంది. అంతేకాకుండా Councillors shall not be entitled to participate in election of Mayor and Deputy Mayor. But what about the election of the Chairmen of various Standing Commi tees; the Health Committee, etc. etc. Will they be able to participate and become Chairmen of those differerce Committees. You have not clarified that point.

Old City has bigger Muslim population; therefore there should be greater reservation of seats for them.

As Mr. Owaisi said, "Baldia Kutch lia to kia"; but I would say, "Baldia khaya pia chal dia." శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు. వుమెన్‌కు మైనారిటీస్‌కు ప్రాతినిధ్యం ఉండాలని. హరిజనులు, గిరిజనుల మాదిరిగా వీరికి రిజర్వేషను ఉండాలి. హైద్రాబాదు ఓల్డ్ సిటీలో ముస్లిము లేడీస్ ఉన్నారు. అటువంటి స్త్రీలకు తగినట్లుగా సీట్సు అలాట్ చేయాలని కోరుతున్నాను. యీ విషయంలో అమెండుమెంటు రావాలి. అంతేకాకుండా డిరక్షను ఇందులో పోవాలి. సాలాఉద్దీనుగారు చెప్పారు. బల్దియా కుచ్ లియాతో కియా అన్నారు నేను మేయరుగా ఉన్నప్పుడు బల్దియా ఖాయా పీయా చల్ దియా అనేవారు. ఆశ్చర్యంగానూ బాధగానూ ఉన్నమాట చెప్పాలంటే యీ కరప్షను యీ కార్పొరేషనులో ఉన్న మాదిరిగా ఏ డిపార్టుమెంటులోనూ ఉండదు.

I do not want to name those Officers. But I will send to you in your Chamber the names of Officers. What corruption exists in the Corporation, it is shameful to repeat. I am really proud of Subramanayam-I do not get anything from him. He is a very good man. But about others-I can name several officers-there are several charges of corruption. I have seen and know of such things as I worked as a Mayor, as a Counciller and now as a Meber of Assembly I know all these things. I have been witnessing all these things since long. I am proud of the Chief Minister. He is looking to it. He must say that some of these officers will be immediately transferred.

I am sorry to criticise being a Congress Member. But I could not help. I am sure the Leader of the House, the Chief Minister would appreciate my point of view.

Thank you,

Sri N. Lakshminarayan (Maharajgunj) :—Mr. Speaker, Sir, I welcome the decision of the Government for conducting the elections in the very near future and it has also been assured that a new body will come into force by 1st January, next year. In respect of the clauses which are now for consideration some of the very important decisions have come through these amendments, firstly regarding delimitations. As has been pointed by Smt. Pulla Reddy earlier there were two corporations in Hyderabad and Secunderabad and there were separate mayors and though the Act was one, there were two corporations. The strength of the Hyderabad corporation was about 66 and that of Secunderabad was 28. In 1960 both the corporations were merged and at that time was agreed that the same strength be maintained for some time. So that strength was maintained but afterwards it has been felt and there were some demands that there was no uniformity in the constituencies. In Hyderabad constituencies there were 7000 to 10,000 voters whereas in Secunderabad the voters, strength was something like 2,500 to 5,000, That disparity was there The Government was thinking of delimitation to see that these anomalies are rectified, With that view in the year 1972 these delimitations have been notified. According to that notification the strength has been reduced in respect of Secunderabad area from 28 to 16 ; there was opposition, naturally, from the public as well as members there. So amendment has been brought after some understanding between the various representatives of Hyderabad and Secunderabad that 80 seats be given to Hyderabad and 20 for Secunderabad. Similarly with regard to reserved seats, earlier it was 8 and 4, totalling 12 ; in that notification it was reduced to 9. There was naturally a feeling among the Scheduled caste friends that at least the original strength should be maintained. Now it has been fulfilled with 12 reserved seats provided for in the amended clause. 11.10 a.m.

Regarding ex-officio members, the clause says that the ex-officio councillors shall not be entitled to participate in the meetings convened for the election of the Mayor or Deputy Mayor. We know that the Legislators and Members of Parliament are ex-officio members. I also feel that they should not be given the voting right but at least they should have the right to participate in the meeting. That provision should be there. That is the desire of some of our members. Mr. Narasimham has given a very elaborate report on the working of the Municipal Corporation. Hyderabad ; he has suggested that the Legislators and Members of Parliament should be on this Corporation. In view of that, this has been brought and it is very good that this step has been taken, as expressed by our friends like Sri Srinivasul Reddy.

Regarding the period of extension of the Special Officer what I feel is, instead of one year, it should be 6 months because within these 6 months the elections are to be completed. I do not feel there is any necessary for having this period as one year. Lastly, the Government has now come to a decision that the elections are to be conducted in the near future. Now the Bill has also been introduced for the speedy implementation of the decision so immediately after adopting this Bill, the formalities such as notification of the delimi-

tation, revision of voters list, etc. should be taken up so that we can complete this election work. I support the amendment which is before the House. Thank you.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, ఈ అమెండు మెంట్సులో ఇంకా కొన్ని తేవలసి ఉండగా ప్రభుత్వం ఎందుకు ఆ ఎమెండుమెంట్సు తీసుకొని రాలేదో అర్థం కావడం లేదు. ఇప్పుడు పెట్టిన ఈ అమెండుమెంట్సులో లెజిస్లేటర్సును, ఎమ్. పి లను మెంబర్సుగా పెట్టేదానికి అవకాశం కలిగిస్తూ వారిని ఓటింగు అర్హతలేని మెంబర్సుగా పెడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. సమితులలో కాని జిల్లా పరిషత్తులలో కాని లెజిస్లేటర్సు ఉన్నప్పుడు వాళ్లు ఆయా పదవులకు కాన్‌డిడేట్సుగా ఉండడాని వీలులేదు కాని ఓటింగులో పాల్గొనే అర్హత ఉన్నది. అందుచేత వాళ్లను కేవలం ఎక్స్ ఆఫీషియో మెంబర్సుగా ఉంచకుండా ఓటింగు అర్హత కలిగినటువంటి మెంబర్సుగాఉంచుతూ మేయర్ పదవికి కంటెస్టు చేయని పద్ధతిన అమెండుమెంటు ఉంటే బాగుంటుంది. వారు మేయర్ పదవికి కాని డిప్యూటీ మేయర్ పదవికి కాని ఓటు ఇచ్చే అర్హత మాత్రం తప్పకుండా ఉండాలి. ఈ కార్పొరేషనులో కొన్ని సబ్ కమిటీలు ఉంటాయి. వాటికి లెజిస్లేటర్సు చైర్మన్‌గా ఉండే దానికి అవకాశ కల్పించాలి ఓటింగు అర్హత ఉన్నప్పుడే ఇతర కమిటీలకు చైర్మన్‌గా ఉండడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ కమిటీలకు వీరు చైర్మన్‌గా ఉండే అవకాశం కల్పించాలి.

11-50 a.m. శ్రీ జె. వెంగళరావు :— ఇపుడు మేయర్ డిప్యూటీ మేయర్ ఎలక్షన్స్‌కు తప్ప మిగతా అన్నింటిలో రైట్ ఉంది. వారు స్టాండింగ్ కమిటీ చైర్‌మన్ అనవచ్చు. ఎలక్టెడ్ బాడీ ఫోర్స్ తగ్గకుండా ఉండటానికి అది అవసరము జిల్లా పరిషత్‌లలో కూడ ఇది ఆలోచించాలని ఉంది.

శ్రీ కె. రంగదాసు :— వారు మెంబర్సుగా ఉన్నప్పుడు—కౌన్సిలర్స్‌కు వోటింగ్ పవర్ ఉంచి, వీరిని వోటింగ్ పవర్ లేకుండా ఉంచటం మంచిదికాదు.

శ్రీ జె. వెంగళరావు :— అట్లా ఇస్తే—మెజారిటీ ఉన్న బాడీ మైనారిటీ అయిపోతుంది. మైనారిటీ ఉన్న బాడీ మెజారిటీ అవుతుంది, ఇదే పద్ధతి జిల్లా పరిషత్‌ల విషయంలో కూడ ఆలోచించాలి అనుకొంటున్నాము. కష్టపడి ఎలక్షన్స్‌లో గెలిచినవారియొక్క, ఆ కౌన్సిలర్స్‌యొక్క మెజారిటీ తగ్గించటానికి— నలుగురు ఎం. ఎల్. ఏలను, నలుగురు ఎం. ఎల్. సి. లను వేస్తే—ఆ మెజారిటీ పోతుంది. కాబట్టి అది ఆలోచించాలి.

శ్రీ కె రంగదాసు :—అది సహజంగా జరుగుతూనే ఉంటుంది. కౌన్సిలర్ ఉండినా అదే జరుగుతుంది. లెజిస్లేటర్స్‌కు వోటింగ్ పవర్ ఇచ్చినా అదే జరుగుతుంది. ఏ పార్టీ బలంగా ఉంటుందో అది చేయగలుగుతుంది.

శ్రీ జె. వెంగళరావు :— అట్లా తలక్రిందులు చేయకుండా ఉండటానికే ఇది పెట్టాము. అసలు గా సభ్యులు కోరినది పవర్‌తో ఉన్న మా పార్టీవారమే మేము కోరాలి. మేము అట్లా కోరకుండా ఇంపార్షియల్‌గా ఉన్నాము.

శ్రీ కె. రంగదాసు :— నేను లెజిస్లేటర్‌ను కాబట్టి ఏ పార్టీవారైనా—వారికి న్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యముతో మాట్లాడుతున్నాను. డిశంబరులో ఎలక్షన్స్ జరుపబోతున్నారు. ఆ జరుపబోయే ఎలక్షన్స్‌లో బాలట్ సిస్టమ్ మార్చాలి. ఇవాళ గ్రామపంచాయతీకి మొదలుకొని మునిసిపల్ కార్పొరేషన్ వరకు జరిగే ఎలక్షన్స్‌లో ఆయా కేండిడేట్స్ పేరుమీద చంద్రుడు అని, సూర్యుడు అని, పువ్వుఅని, చెట్టు అని—వేరు వేరు డబ్బాలు పెడుతున్నారు. కాని అసెంబ్లీ ఎలక్షన్స్‌కు, పార్లమెంట్ ఎలక్షన్స్‌కు బాలట్ పేపరుపై కేండిడేట్స్ పేర్లు వ్రాసి—ఒకటే డబ్బా పెట్టి—అందులో బేలట్ పేపర్ వేయిస్తున్నారు. అదే ప్రకారం యీ కార్పొరేషన్ ఎలక్షన్స్‌కు కూడ పెట్టటం సబబు. అసెంబ్లీ జనరల్ ఎలక్షన్స్‌లో ఏ పద్ధతి అయితే నడుపుతున్నారో, అదే పద్ధతిన బాలట్ పేపర్, బాలట్ బాక్స్ యీ కార్పొరేషన్ ఎలక్షన్స్‌లో పెట్టాలి. లేకపోతే అది న్యాయం అనిపించుకోదు. కార్పొరేషన్‌కు డిశంబరులో ఎలక్షన్స్ పెడితే—ఎలక్షన్ అయి డిక్లేర్ అయిన కేండిడేట్స్ జనవరిలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎలక్షన్ జరుపుకొంటారు. వారు జనవరినుండి పరిపాలనా రంగంలో ప్రవేశిస్తారు. అటువంటప్పుడు ప్రత్యేక అధికారికి ఒక సంవత్సరం ఎక్స్టెన్షన్ ఎందుకు కోరుతున్నారో అర్థం కావటంలేదు. జనవరిలో ఎలక్ట్ అయిన బాడీకి పరిపాలనాధికారం అప్పగిస్తే స్పెషల్ ఆఫీసర్‌కు ఒక సంవత్సరం ఎక్స్టెన్షన్ కోరవలసిన అవసరంలేదు. ఆ స్పెషల్ ఆఫీసర్‌కు కావలసింది. ఎక్స్టెన్షన్ 5 మాసాలే. కాబట్టి 5 మాసాలకు ఎక్స్టెన్షన్ మీరుకోరితే సరిపోతుంది. ఇపుడు వారికి ఒక సంవత్సరం ఎక్స్టెన్షన్ చేసిన తరువాత—మళ్లీ ఐదు మాసాలలోనే వారిని తీసివేసే అధికారం మీకు ఉన్నా—అది వారికి బాగుండదు. కాబట్టి వారికి ఎక్స్టెన్షన్ 5 మాసాలకొరకు సవరణచేసి—డిశంబరు ఆఖరువరకు ఆ స్పెషల్ ఆఫీసర్‌ను ఉంచితే బాగుంటుంది. ఇపుడు ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలు అసంపూర్తిగా ఉన్నవి. మిగతా సవరణలు కూడ తెస్తే బాగుండేది. చాలా సవరణలు తేవలసిఉంటుంది. జనరల్ ఎలక్షన్స్‌లో పెట్టే బేలట్ సిస్టమ్ ఇక్కడ కూడ పెట్టేటట్లు—అందుకు దీనిలో సవరణ తీసుకు వచ్చి పాస్ చేయాలని కోరుతున్నాను.

Sri Ch. Parasurama Naidu:—Mr. Speaker Sir, these amendments in so far as they provide for the membership of Legislators as ex-officio Councillors, is good. In so far also as it provides for the representation to the Scheduled Castes and Scheduled Tribes, is good. But I have certain observations.

Firstly, I am not able to agree with the provision as regards Second class membership. Either there shall be members, or shall not be members. If they have been made members, They shall not be made less effective members of the reason that they will be put to public ridicule. Once they are members, the public expect of them to discharge certain local obligation, local duties. These persons are also elected representatives of the same people, perhaps a larger section of the people, than the directly elected Councillors. They are also equally responsible. The one reason given by the Hon'ble Chief Minister that is likely upset

the election does not appear to be an impressive one. After all, the Councillors who are directly elected would be about 70 or 80 and the number of legislators in the entire Hyderabad area will, I think, 14—I am not accurate about the figure—but it is a minor fractions. When they have been allowed in Zilla Parishads, where the Legislators are almost 50% and they have the right to participate in the election, where is the question of upsetting the election? There is absolutely no reasion why they shall not be permitted to vote in the matter of Mayoral election. I do want a clarification in all the Committes and as office bearers also. Here I can say there is some reason in the matters pertaining to the offices of the Mayor and the Deputy Mayor. Therefore so far as the voting right is concerned, he has to be elevated to the equal membership with the other Councillors. Otherwise there is a difficulty. The member suffers from a disability, He fails to discharge his obligations. After the elections are over, however much we say, it is from the Mayor that we have got to get things done. Therefore, the reconsideration may be on the part of the Ministry and Clause 5 of the Amending Section 6 and the Explanation of the amending Section 7 may be delated. It is a simple process and not a very difficult one. The Hon'ble Minister can rise up and say that nothing will happen and the whole thing will be all right. It does not require any labour process. Certainly, I do not understand why these Legislators should be relegated to the second class citizenship. They have been participating in the local administration. There are the Samithis. We have provided them with full membership. They are not only entitled to voting the election of the President but they are automatically Members of the Committees. In every Committee they can participate. Of course, in this case, in the case of the Corporation that may not be possible to make them automatically members because it is a large number and the Committee may consist of a smaller number. Therefore, so far as the right to vote for the election of the Mayor is concerned, it has to be conceded in the interests of justice, fair play, equity and good conscience.

Next Sir, with regard to the reservation for Secunderabad. I do differ with the Hon'ble Member Mrs. Sarojini Pulla Reedy. She has simply said that there was a separate history for secunderabad and therefore the right of reservation had been conceded by late Revered Pandit Jawaharlal Nehru, All those things are past history.

Reservation have a nack of perpetuity. It was these reservations that has brought in Pakistan ultimataely. These reservations are very bad things. They breed the psychology of previlege and perpetuity. Therefore, the sooner these reservations go, the better it will be for the society and the administration. There may be a provisions whereby atleast these reservations automatically lapse. Even if you can not afford to eliminate the reservations just now, there may be an automatic provision provided and that will be healthy and wholesome one. 12-00 noon

Then, with regard to the local administration. I have to state a few things here. The local administration is 54 years old. It was in the year 1920 that the local adminstration had been introduced. Even when under the Montague Chelmsford reforms, when the legislative council were first instituted, then similtaneously also came forth this local administration. After 54 years of administration we are still in a stage of the most unsatisfactory condition of sanitation. I think Hyderabad may be a little better. But taking local administration as a whole in the entire State, we see, Sir, very despicable conditions, very horrible condition unsatisfaction. Every where, it is stinking, And there must be some remedy. I see that one of the biggest difficulties of this local administration is the dual administration, dual responsibility. The Mayor is not thoroughly powerful, nor the Secretary thoroughly independent. The unfortunate thing is everyone knows about this, still we have not arrived at a stage when we can make in the local administration also, the public the supreme the supreme authority to which all administration shall be subjective. Here the same gentleman comes and happens to become a Minister, the Chief Minister and then the supremacy of the power is exercised. All officers are subordinate to him. So also why not the mayor the supreme excutive We are still hesitating after 54 years of local administration, 25 years of Swaraj Government. The principle has been accepted, the officers have accepted the princeple. they have been functioning under the supreme legislature and supreme executive consisting of the Ministry. When this is so, why not the principle now be translated into action in the local administration also and implemented?

It is because of this dual responsibility that may weaknesses of the administration in the local authorities had come into being. There is indiscipline, there is inefficiency and there is very other thing, to which we have been daily howling. They are being continued without perhaps being very much heeded for. But still Sir, it is a principle which has to be accepted and which is good and wholesome. The same principle has been already accepted in the case of Samithis, in the Samithis Act. Under. Sec. 24 of the Samithis Act it had been provided that the President of the Samithi has administrative control over the B. D. O. in the matter of implementation of the resolutions of the Samithis. That

means over all excutive field. And the Thasildar is a Gazetted officer, a very senior revenue officer. When that gentleman could be very convenient be placed under the administrative control of sometimes. Even an unlettered President is it not possible? Is it very difficult to place these Secretaries of Municipalities under the adminstrative control? After all the Secretaries of the Municipalities are not greater than, are not bigger than the B. D. Os. They could be easily under the administrative control of the Mayor. That will help in the efficient administration, in clean administration, in solving many of these conflicts. I do not know why the administration has failed to besow thought over this.

I hade bestowed little thought over it. There has to be staff. The staff is locally recruited They are the natives of the place. Some times they are relatives of the powerful men, they are recruited by the Mayor or at the request of the Municipal councillors. The staff has been there for many years, for perpetuity and they shall not be there. It is against the principle of good administration, efficient administration, neat administration that this should take place. and it is going on. Sometimes the teachers and the staff are greater politicians in lhe local area, more powerful politicians than the representatives of the people. So, there shall be a provision for transfer of these teachers, for transfer of the staff. Because they are locally recruited men, they shall not be permitted for more than two years to be there. Unless this principle is adopted, the local administration cannot be improved at all.

(Bell).

So, Sir, there seems to be some anxiety to have this closed. Therefore, I resume my seat.

Sri Syed Hassan (Charminar):—Sir, again that complaint would remain that we should have received the Bill a day earlier which we got to-day. And after going through that whatever we can express, we are forced to do that. Sir, the last paragraph of the statement of the objects and reasons specifically states that the Government have decided to hold elections to the Muncipal Corporation of Hyderabad in such a way as to enable the Councillors to come into office on the 1st January, 1975, whereas the Government is asking for one more year. Hardly four or five months are left for the elections to take place and the Government is still asking for one year. In view of the previous experience we had with the Government, it becomes doubtful whether the elections would be held by the end of the year or not. Before the President's regime started categorical assurances were given, not once but often by the previous Minister, which were never honoured. So there is a doubt whether the Government is keen in holding elections by the end of this year. This strengthens my view because the Congress organisation as such does not exist in the city and till such time the Congress organisation is set in the city, there is a doubt whether the Government would be keen in conduction elections

till then. So, I propose an amendment. "In the Hyderabod Municipal Corparation (Amendment) Act, 1970 as amended by the Hyderabad Municipal Corporations (Amendment) Amending Act, 1973 (President, Act 5 of 1973), in section 2, in the provise to clause (1), for the words 'four years', the words 'till 31st December 1974', shall be substituted".

If the Government is anxious, is honest and wants to hold elections, this would give the Government sufficient time and it would help the people of Hyderabad City who had suffered a lot all these years during the Special officer's regime. This would also give a ray of hope that the elections would actually be held in time as promised or the Government is keen enough to hold the elections in time. People of Hyderabad were having a ray of hope that during the 5 12-10 p.m. yeaas Special Officer's regime elections would take place. But it was not happened. I propose that Local Bodies Election Commission be formed for elections to all the Municipal Authorities and under this Commission. elections to the Municipal Corporation should be held so that elections can be held impartially.

There can be no two opinions that the entire Act needs review and drastic changes. Therefore, we hope that the Advisory Committee of the Ministry of Municipal Administration consider the issues and make suggestions so that drastic changes can be brought and a Bill be brought to the House for approval.

In the year 1970, this Municipal Corporation was dissolved and the reasons for dissolution was that they had mis-utilised the funds and the funds were exhausted and the conditions of Corporation were horrible. One has to make a honest survey, assessment whether these conditions were prevail and whethere any improvement has been made in the conditions and whether the Special Officer's regime has done any better actions to improve the situation of the City, either old or new City. It is horrible and no one can deny that the conditions of the Corporation is horrible. When the Chief Minister took over the charge, he has given an assurance to me personally that he would inspect the City and he would make a survey and assessment of the conditions of the old city or the Municipal Corporation area. Though the promises are there, for the reasons best known to him, it was not materialised or fulfilled. When the Chief Minister has got time to go to districts and to other places, he could not spare time to see these people who are living i miserable conditions just like orphans. I may say that the thinking was that most of the people who live are muslims and since the Congress Member was not elected' they feel Let them suffer and let the people realise the mistake I do not know about Mr. Vengal Rao whether he is also holding the same opinion It is high time for him to go over to the City with his own Congress people and see and make an assessment of the conditions of the people as to how

miserably they are living, without lights, without sanitation and in a horrible condition In regard to lights, inspite of repeated requests, no action is being taken. Even on the other day, in the City Legislators meeting, this point was raised but no action was taken.

There was some hope about the Municipal Corporation and till today the Special officer, who was working is known for his honesty and hard working. He was doing something good and was removed. Against whom there were lot of complaints for about 5 to 6 years, he is being promoted: and a good worker is being transferred. Urdu can not sweep or clean the lanes and by-lanes of the Municipal Corporation. If this is the case, I think nothing to say about the administration and it would go to dogs. It is going to dogs. It has already gone to dogs. During the previous Special Officer's regime, a Kamati was raised to the position to Asst. Planner. This is because of the Speeial Officer's malicious action. If this is to be the case' what would be the fate of Graduates or who work hardly. Can they expect any thing in return from the Authorities?

For construction of Houses. We know how corrupt persons are there and how much money they ask. I have given instances but no one is here to hear any thing or admit. There is no courage to admit that they are incompetent. When the realities are being told in this House. For allotment of quarters, partiality is shown. Much money has been received through Central Government and was not properly utilised. Can any one deny this situation Whether the Chief Minister would like to answer these points which are being raised or the Minister who takes the responsibility of the affairs or just passes on all these objections raised ?

In regard to condition of employment in the Muncipal Corporation, there is some thing to be informed, Even the Factories, they call for the candidates for employment through Employment Exchanges. But here it is seen all the employments are being made on the whims and fancies of certain officers and money is being accepted for this. The Special Officers who would testify this statement of mine and this is being done for the last 4 to 5 years. Even in Nizam days, he used to recommend a person for obsorption in certain post but if the Council of Ministers or Officer in charge informs that he is not suitable for the post, he used agree with the views. But the previous Spec al Officer appointed a team of officers. They are corrupt womenisers, drunkards. If any thing was went wrong, they were not touched, but a peon or some other lower officer used to be punished. Because of these big persons, no action is being taken inspite of specific charges against them.

In the name of Defence Fund, so much money was collected and no account was furnished. Previous Government tried to shield. I do not know what the present Government would do.

These persons are incompetent. The Health Officer is incompetent. Instead of he himself supervising he asked the Additional Commissioner to look into the hygenic conditions No water facilities are there in so may localities. No transport facilities and no minimum facilities which a human being can expect, are there. Still the Government wants to have one year extension. Is the Government thinking that a few persons are left who could not make money? Let them be multimillionaires. Is it the intention of the Government? Reasonable view may be taken. It has been repeatedly told in the House. Urdu would never solve this problem. Within four or five months if you want to do something, experienced person may be brought so that he would never spare any culprit or the person at wrong. I hope these considerations would be looked into. 12.20 p.m.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాల విషయంలో-మునిసిపల్ కార్పొరేషన్ ఫంక్షనింగు గురించి మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుగారు ఒక రిపోర్టు తయారు చేశారు. అది గతంలో వచ్చింది. ఆ రిపోర్టును సభ్యులకు అందచేయలేదు. ఎందుకో నాకు తెలియదు. అందులోని కొన్ని సూచనలను చర్చించాము కాని వాస్తవంగా ఆరిపోర్టు మాచేతికి రాలేదు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనును ఉద్ధరిస్తున్నామని యీ బిల్లు తెచ్చామంటున్నారు. కానీ యిందులో ఏమీ లేదు మునిసిపాలిటీలను ఉద్ధరించడానికి ప్రభుత్వం పూనుకుంటే మునిసిపాలిటీలే గవర్నమెంటును ఉద్ధరించేస్తాయి. నాకు తెలుసు. డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషనుగా వున్నవారు యిచ్చిన రిపోర్టులోని అంశాలను తీసుకొని సమగ్రమైన బిల్లు తీసుకు రావడానికి ఎందుకు పూనుకోలేదు? అప్పుడు దానితో ఆ పని అయిపోయిందన్న మాట. తెలంగాణా యాజిటేషను రోజుల్లో-చాలా ఫోర్సెస్ వున్నాయి అందులో రెండు మూడు, నాలుగు -గ్రూపులు, కులాలు, మతాలు, తత్వాలు, సిద్ధాంతాలు స్వార్థాలు, కుట్రలు ఇవన్నీ మూర్తీభవించి వున్నాయి. నేనూ ఒకప్పుడు మునిసిపల్ ఛైర్మనుగా వున్నాను యీ బాధ్యతలన్నీ అనుభవించాను, నేను బాధలను చూచి అనుభవించాను, ముఖ్యమంత్రిగారి వంటివారు యీ బాధలను ఎంకరేజి చేసి అనుభవిస్తారు.

శ్రీ జె. వెంగళరావు :—వారికి బాగా అనుభవం వుండి వుండాలి......

శ్రీ సి. వి. కె. రావు :—నేను యీ బాధలు అనుభవించాను మునిసిపాలిటీ అంటే నాకు చాలా భయంకూడాను. ఇక్కడ శాసన సభ వున్నది, విశాలమైనది. విశాలమైన శాసన సభ వున్నప్పుడు నాలుగున్నర కోట్ల ప్రజలున్న యీ రాష్ట్రంలో ఆరు సూత్రాల పథకం అని చెపుతున్న యీ కాపిటలులో మునిసిపాలిటీలను సరిదిద్దడానికి పూనుకోకపోతే యిక ఏమీ ఉద్ధరిస్తాము. గోతులుంటాయి, లైట్లు వుండవు—మునిసిపాలిటీ సిగ్గుపడాలి, దీనిని సక్రమమైన ఆర్డరులో పెట్టుకోలేని మనరి ఆంధ్ర ప్రదేశనంతటిని ఏమి బాగు చేస్తాము? ఇది పెద్ద బ్రహ్మాండమైన

సెన్ట్ ప్రభుత్వానికి, వెంగళరావుగారు మునిసిపల్ చైర్మను, కార్పొరేషను చైర్మను చేసివుంటే బాగుండేది. అయన గ్రామాలకు వెళ్లారు. అక్కడ కొంచెం సుళువు. కార్పొరేషను చైర్మను అయితే తుణ్ణంగా రాజకీయాలు తెలిసే-ఆయన వెర్రి బాగుల తనానికి కారణం వారు మునిసిపల్ చైర్మనుగా వుండకపోవడమే అను కుంటాను. మునిసిపాలిటీలలో చాలా కుళ్లు వున్నదనే విషయం డైరెక్టర్ అఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ తయారుచేసిన రిపోర్టులోవున్నది గవర్నమెంటు తయారు చేయమని ఒక బ్లాంక్‌చెక్ యిచ్చింది పూర్తిగా ఏమి వ్రాశాడో తెలియదు కాని, అది చాలా ఘోరమైన రిపోర్టు అనుకుంటున్నాను. లేకపోతే ఆ మనిషి చేతకాని రిపోర్టు తయారు చేసి అయినా వుండాలి. ప్రభుత్వం ఆ రిపోర్టును ఎందుకు పబ్లిష్ చేయడం లేదు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—చదవనిదే ఎట్లా తెలిసింది వారికి ?

శ్రీ సి. వి కె. రావు :— వారందరినీ చూస్తుంటే లోతుపాతులు తెలిసి పోతున్నాయి నాకు ఆ రోజులలో వారు విద్యామంత్రిగారు ఇక్కడ లేరు. మునిసిపాలిటీ కుళ్లు పట్టిపోయింది, దానిని బాగుచేయాలి సమగ్రమైన బిల్లు తెస్తే నేను సంతోషించేవాడను. ఎలక్షన్సు గవర్నమెంటుకు యిష్టమో కాదో నాకు తెలియదు కాని ఎలెక్షన్సు అంటున్నారు. మునిసిపల్ కార్పొరేషనుకు ఎలెక్షన్సు ఉండకూడదు అంటాను. మనమే—ఎన్నుకున్న మనుషులమైనా ఒక సంచి పట్టు కొని కులము గోత్రము అని చెప్పుకొని తీరా యిక్కడకు వచ్చిన తర్వాత ట్రెజరీ బెంచస్‌కు ఎప్పుడుపోతామా అని చూస్తున్నప్పుడు—యీ కార్పొరేషన్సు ఎంత అధ్వాన్నంగా వున్నాయో చెప్పడానికి వీలులేదు. బంట్రోతునుంచి కమిషనరువరకు యిది పాడైపోతున్నదంటే-యిదంతా చెడ్డసరుకు అన్నమాట. కులతత్వం, స్వార్థం, అవినీతి మూర్తీభవించి వుండడంవల్ల నన్నమాట దానిని ఆర్డరులో పెట్టాలంటే— ఢిల్లీలో ఒక భాగం ఎలెక్షన్సు లేకుండా సమర్థులైన సభ్యులను పెట్టి ప్రభుత్వం యింప్రూవ్ చేస్తున్నది అది కొంత వింతగా కనబడవచ్చు. కానీ కొన్ని విషయాలు ధైర్యంగా చెప్పకపోతే జయప్రకాశ్‌వంటి పిచ్చివాళ్ల త్రోవ అవుతుంది. కనుక మునిసిపల్ కార్పొరేషనులలో స్పెషలు ఆఫీసరులను పెట్టేస్తే బాగుంటుంది అంటే అది కూడా బాగుండదు. వారు కూడా మనుషులే. గట్టి స్పెషలు ఆఫీసరును పెట్టినప్పటికి కూడా టౌనుప్లానింగు ఆఫీసరు కానీ, బిల్లు కలెక్టరు కానీ, హెల్త్ ఆఫీసరుగానీ చెడ్డవారు అయితే స్పెషలు ఆఫీసరు వారిచేతిలో కీలుబొమ్మఅవుతారు,

12.30 p m స్పెషల్ ఆఫీసరు చెడ్డవాడైతే మిగతా వారు వాని చేతుల్లో కీలు బొమ్మలు అవు తారు. ఇది ఒక ఎక్స్‌పెరిమెంటేషన్. బ్రిటీషువాడు మునిసిపల్ కార్పొరేషన్స్ పెట్టారంటే ఎక్కువ దూరం పోకుండా అందులోనే పడి కొట్టుకుంటూంటారు నేర్చుకుంటారు. తరువాత తయారైన తరువాత మదుపు ఇవ్వవచ్చునని చూపాడు. కాని బ్రిటిషువాడు తెచ్చిన దానిని ఇంకా అధ్వాన్న దశకు తీసుకు పోతున్నాం. ఇవన్నీ అవినీతి కేంద్రాలుగా డెన్స్ ఆఫ్ కరప్షన్‌గా తయారై వాయి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ అటువంటి ఎగ్జాంపుల్ దీనికి ఎవరి మీద నెపం వేయాలి ? నీతి నిజాయితి కలిగిన సమర్థవంతమై

స్టాఫ్‌ను అక్కడ పెట్టాలి. కంప్లీట్‌గా మార్చవలసి ఉంటుంది. ఎవరెవరు ఎటువంటి వారో రికార్డులుంటాయి. పర్సనల్ ఫైల్సు ఉంటాయి. రాజకీయ నాయకులకు పర్సనల్ ఫైల్సు ఉండవు కాని ఉద్యోగులకు ఉంటాయి. ఎవరు త్రాగుబోతో. ఎవరు లంచగొండో పర్సనల్ ఫైల్సులో ఎవరో ఒకరు ఒక అక్షరం ముక్క వ్రాస్తే అట్లాగే ఉంటాయి. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో పేదవారిని పీల్చివేస్తున్నారు. ధనవంతులు పెద్ద భవనాలు కడుతున్నారు, ప్రతి ఎక్స్ మినిస్టర్ ఒక బంగళా కడుతున్నాడు. ప్రతి శాసన సభ్యుడు ఒక బంగళా. అక్కడక్కడ నేను చూడడం తటస్థించింది. ఎక్కడైనా స్థలం ఉంటే ఆక్రమించుకోడం, దబాయించడం. పేదవానిని తొలగించడం, అక్రమాలు చేయడం. అన్యాయాలు చేయడం అట్టడుగున ఉండే స్కావేంజర్లు,ఎటెండర్ల పని దుర్భరం. వారికికూడా తప్పులు నేర్పడం అవుతోంది. ఈ విషయమై ప్రభుత్వం ధైర్యసాహసాలతో ప్రవర్తించాలని కోరుతున్నాను. కుళ్లు రాజకీయాలలో పడిపోయి గ్రూపులు, ఫ్రాక్షన్స్‌తో సతమతం అవుతున్నారు ఎక్కడకు పోయినా వాసన. హోటల్సులో కూడా దొంగలు చేరుతున్నారు. వారికి కూడా కంట్రోలు చేసే పరిస్థితి పోయింది. ఇది ఒక రహాదారి ఐపోయింది మునిసిపాలిటీలపై గట్టిచర్య తీసుకోవలసిఉంది. ఇందులో షెడ్యూల్డ్ తరగతులకు 12 సీట్లు, మినిమం సీట్లు 20 ఇటువంటి విషయాలు ఇందులో వ్రాసారు శాసన సభ్యులనుకూడా వీటిలో ఎక్స్ఆఫిషియో సభ్యులుగా చేసారట. పార్లమెంటు మెంబర్లుకూడా ఉంటారట. వారి అజమాయిషి ఉండవలసిందే నేను కాదనడం లేదు. అది కాదంటే వాస్తవానికి డిక్టేటరుషిపుకు పోవలసి ఉంటుంది. వారిని ఒక ఎడ్వైజరీ బాడీగా పెట్టుకుని అవినీతిపరులను తొలగించి సమర్థులైన స్టాఫ్‌ను పెట్టి వివిధ మార్గాలలో సరిదిద్దవచ్చునని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు కొన్ని చెణుకులు విసురుతూంటారు లెజిస్లేటర్సు విషయంలో ఆయన ఏదో అన్నారు. నేను దానిని సమర్థించడం లేదు. సరైన పద్ధతులలో సివిక్ ఎమినిటీలను ఏర్పాటు చేసే జవాబుదారీ శాసనసభకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని నేను భావిస్తున్నాను. నేను చెప్పినంతమాత్రంచేత ట్రెజరీ బెంచీల మీద కూర్చున్నవారికి జ్ఞానోదయం కాదుకదా. కొందరు ఏకీభవించవచ్చును, కొందరు ఏకీభవించకపోవచ్చును. గ్రుడ్డియో, మెల్లయో ఈ నాటకం సాగుతూండడం మంచిదని వారికి అనిపించవచ్చును. అది కాలం నిర్ధారణ చేయవలసి ఉంటుంది. శాసన సభ్యులను పార్లమెంటు మెంబర్లను ఇందులో పెడుతున్నారు. ఎందుకు ? వారు కొట్లాడ్డం చూడడానికా ? లేక, వీరు కూడా కొన్ని క్లిక్స్ అక్కడ తయారు చేసుకోవాలనా ? ఎందుకు పెట్టినట్లు, బుద్ధి ఏమైనా ఉందా ? ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—అది చాలా అబ్జెక్షనబుల్. ఆ ప్రశ్న ఎవరిని అడగాలి ?

శ్రీ సి వి.కె.రావు :—లేదు కాబట్టి అడగడం పొరపాటు. ప్రజాప్రతినిధులంటే—

శ్రీ ఎమ్ వి.కృష్ణారావు :—బుద్ధిఉన్నవారు అడుగవలసిన ప్రశ్న కాదు.

శ్రీ సి.వి.కె. రావు :—నాకు లేకపోతే మీకు మాత్రం ఎక్కడిది? నేను మనవిచేసేది ఏమిటంటే-శాసన సభ్యులను ఇందులో ఉండాలని అంటున్నారు కదా ఎందుకు? ముద్రవేయడానికా? ఏమైనా ఆలోచించారా? రాజ్యాంగంలోని ప్రొవిజన్ ఆలోచించారా? రెండు లక్షల మంది ఒక శాసన సభ్యుని ఎన్నుకుంటే కార్పొరేషన్‌లో 60-70 మందిని ఎన్నుకుంటారు. నేను సరిగ్గా లెక్క వేయలేదు అనుకోండి. ఇందులో ఒక ముఠా కలిసి మేయరును ఎన్నుకుంటారు. ఆయనకు ఒక గ్రూపు ఉంటుంది. శాసనసభ్యుడు మంచివాడో చెడ్డవాడో ప్రజలు నిర్ధారణచేయాలి. జయప్రకాశ్ ఒక ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నాడు. శాసన సభ్యుడు ఏమి చేయాలి అక్కడ? ఊరికే కూర్చోవాలి అన్న మాట.

శ్రీ ఎమ్.వి.కృష్ణారావు :—ఇప్పుడేకదా జయప్రకాశ్‌ను పిచ్చివాడన్నారు.

శ్రీ సి.వి.కె.రావు : —ఏం.ఆయన మీ స్నేహితుడా ?

శ్రీ ఎమ్.వి.కృష్ణారావు :—పిచ్చివాడని అనడం మంచిదికాదు.

శ్రీ సి.వి.కె.రావు :—మీరు నాకేమీ బాస్వెల్ కానక్కరలేదు. శాసన సభ్యులు అక్కడ చేసేది ఏమిటి? చివరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకుకూడా లోకువ ఐపోతాడు. ప్రక్క కూర్చుంటాడు. తను కూడా ఒక డిసెంట్ పెట్టుకోవాలి నేనుకూడ ఛేర్మన్‌గా ఉన్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—గౌరవ సభ్యుల శక్తియుక్తులను గురించి మరొక గౌరవసభ్యుడు అంత తేలిగ్గా మాట్లాడకూడదు.

శ్రీ సి. వి కె. రావు :—మీ తెలివితేటలు నా మీద ప్రయోగిస్తున్నారు

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వీరు లొంగిపోతారు, మరొకరు లొంగిపోతారు అనడం న్యాయమా ?

శ్రీ సి. వి. కే. రావు :—హైదరాబాదు కార్పొరేషన్‌లో కౌన్సిలర్లు, శాసన సభ్యులు, పార్లమెంటు మెంబర్లు పోయి కూర్చుంటారు. వారు ఏదైనా పాలసీ డిసైడ్ చేయగలరా? చేయలేరు. మంత్రిగారు ఎన్నిక లేకుండా వచ్చారు. దీక్షిత్‌గారి పుణ్యమా అని. అక్కడ పాలసీని గ్రూపులు నిర్ధారణ చేస్తాయి. అంగీకరించకపోతే డిసెంట్ ఇవ్వాలి. అప్పుడైనా ప్రభుత్వం గుర్తిస్తుందో లేదో. లేకపోతే ఇక్కడ చాకిరేవు పెట్టాలి. అది మంచిది కాదు. వారు ఎన్నికకు అర్హులు కారు, అంటున్నారు. తమ నియోజక వర్గం నుంచి ఎందుకు ఎన్నిక కాకూడదు? కొంత ఎగ్జిక్యూటివ్ పవర్ వీల్డు చేసినవారవుతారు.

వారికి మేయరుకు ఉండే హోదా ఐనా ఉందా? బహుజనం డైరెక్టుగా ఎన్నుకున్న వారు కదా. రియల్ మెయర్‌షిప్ ఉండాలని కాదు. వీరి సలహాలు ఎవరైనా తీసుకునే అవకాశంఉందా? వీరినీ డిబార్ చేస్తున్నారు. నేను విన్నది ఏమిటంటే—ముఖ్యమంత్రిగారు అన్నారట కౌన్సిలర్లు కష్టపడి ఎన్నికైన వారు, వీరు కష్టపడకుండా ఇందులో కూర్చునేవారు అని. కనుక ఎం.ఎల్.ఏలు 12.40p.m. కష్టపడకుండా ఎక్స్-అఫిషియో కౌన్సిలర్లుగా ఉన్నారు. వీరికి వోటింగు అర్హతలు కమిటీలో ఉండడానికి అర్హులు కారంటున్నారు. ఇది మంచిది కాదు.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలలో పాల్గొనకూడదు కాని, తక్కినవాటిలో పాల్గొనవచ్చు.

శ్రీ సి.వి.కె. రావు :—వీరిని కూడా ప్రజలు ఎన్నుకున్నారు. తమ కాన్‌స్టిట్యూయన్సీలో లెజిస్లేటర్సుకు కొంత అధికారం కొన్ని పనులు చేయడానికి అవకాశం ఉంటుంది. అది మోనోపలీ కానే కాదు. ఇన్‌డైరెక్ట్ కదా. ఆ అవకాశం కూడా యిస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. కాంట్రాక్టర్సు ఉన్నారు. మునిసిపాలిటీ అంతా కూడా కాంట్రాక్టరు చేతిలో కీలుబొమ్మలా ఉంది. దానిని అరికట్టడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, ఈ మునిసిపల్ కార్పొరేషన్ అమెండింగ్ బిల్లులో కార్పొరేటర్సుయొక్క సంఖ్య పెంచబడినది. 1970లో ఈ కార్పొరేషన్‌ను డిసాల్వ్ చేయడం జరిగింది. దానికి కారణాలు చెబుతూ ఉండవచ్చు. ఇనెఫిషియన్సీ లేక కరప్షన్ అటువంటివి చెప్పవచ్చు. అయితే కొద్దిమంది చేయవచ్చు. దాని తరువాత స్పెషల్ ఆఫీసరు వచ్చినారు. అందరూ సుబ్రహ్మణ్యంలాగ ఉండరు. 100 కౌన్సిలర్సు స్పెషల్ ఆఫీసరు పని చేసేటప్పుడు ఒక స్పెషల్ ఆఫీసరు 100 మంది కౌన్సిలర్లు సంపాదించినంత సంపాదించాడు. ఏదైనా అడ్మినిస్ట్రేషను సక్రమంగా నడపాలంటే సుబ్రహ్మణ్యం గారిని అందరూ మెచ్చుకుంటారు. అది వేరు. అది వ్యక్తిమీద ఆధారపడి ఉంటుంది. ఇది రద్దు చేసినందువల్ల స్పెషల్ ఆఫీసరు ఏమిచేశాడంటే కోకొల్లలు ఉన్నది వారిలిస్టు. చాలమంది చెప్పారు. అందుకని అడ్మినిస్ట్రేషనులో వ్యక్తులను బేసిస్ చేసేటప్పుడు దాని మీద ఆధారపడి కౌన్సిలర్సు బాగా చేయలేదని కార్పొరేషన్‌ను రద్దు చేయడంలో దానికంటే అధ్వాన్న పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం బిల్లులో కాంట్రావర్షియల్ యిస్యూస్ రెండు మూడున్నాయి. సికింద్రబాదు, హైదరాబాదు సంఖ్యలో సికింద్రబాదుకి రెండు వేల మందికి ఒక కౌన్సిలరు, హైదరాబాదులో 7 వేల మందికి ఒక కౌన్సిలరు. మేము ఆంధ్ర తెలంగాణా అంటే చీఫ్ మినిస్టరు అట్లా లెక్క పెట్టవద్దు అంటారు. ఆంధ్ర గుడిసెలు కాలితే తెలంగాణా డబ్బు ఎక్కడనుంచి యిస్తామంటారు. మేము అనేది అట్లా అడగలేదు. ఆ క్లాసిఫికేషన్ బాగా లేదు. అది వాస్తవం. అయితే యిక్కడ వేరే క్లాసిఫికేషన్ పెట్టుకోవచ్చు. స్లం ఏరియాస్, డెవలప్డ్ ఏరియాస్ ఉంటాయి. ముఖ్యమంత్రిగారుండే ఏరియా బేగంపేట ఏరియా బాగా ఉంది, ఆబిద్‌షాప్స్ ఏరియా బాగా డెవలప్ ఏరియా. అక్కడ కరెంటు క్రొత్తగా ఏమీ అవసరం

లేదు. అన్ని హంగులు ఉన్నాయి. అక్కడ కౌన్సిలరు రిప్రజెంటేషను అవసరం లేదు. స్లం ఏరియాస్‌కు you must give more weightage స్లం ఏరియాలు హైదరాబాదులో ఉన్నప్పటికి సికింద్రాబాదులో ఉన్నప్పటికి రెండు వేలు కాదు వెయ్యి మందికి ఒక కౌన్సిలరు రిప్రజెంటేషను యివ్వాలి. ఆ తీరుగా సంఖ్య పెంచితే స్లం ఏరియాస్ డెవలప్ కావడానికి అవకాశం ఉంది. నెహూర్రిగారు చెప్పారంటే కొన్ని మంచి చెప్పారు. కాని ఆయన చెప్పిందే వేదం కాదు స్లం క్లియరెన్సు కొరకు ప్రత్యేకంగా సంఖ్య ఎక్కువ పెట్టడంవల్ల చాలా మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాను లోకల్ బాడీస్ ఎలక్షన్సులో పోయిన పంచాయతీ ఎన్నికల మీద కొందరు సభ్యులు వెలిబుచ్చారు ఆఫీసర్సును పెట్టి ఎలక్షన్సు జరుపుతామంటే చాలా విడ్డూరంగా ఉంటుంది. పంచాయత్ రాజ్ ఎన్నికలలో ఆర్ డి. ఓ. వచ్చి ఏమి చేస్తాడో తెలియదు అందుచేత లోకల్ బాడీస్ కొరకు ఎలక్షను కమిషను నిర్ణయించుకుంటే దానిలో మినిస్టర్సుకు పార్టీ యిన్‌పవరుకు సంబంధం లేకుండా న్యాయసమ్మతంగా ఎలక్షన్సు జరగవు చాలా మందికి ఆఫీసర్సు మీద నమ్మకం లేదు. మేయరును ఎన్నుకొనుటలో ఎం. ఎల్. ఏ. లకు, ఎం ఎల్. సి. లకు ప్రత్యక్షంగా వోటు హక్కు లేదనడంలో చీఫ్ మినిస్టరు చెప్పినదానితో చాలా అగ్రీ అవుతాను. వాస్తవంగా పార్టీ యిన్‌పవర్ ప్రక్కను ఉంటేనే గాని వారు సమంజసంగా ఆలోచించరు. ఢిల్లీ ప్రభుత్వంలో ఇందిరా గాంధీ ఉన్నప్పటికి మునిసిపల్ మేయరు వారి పార్టీవారు గెల్చుకోలేకపోయారు ఆ పరిస్థితి అట్లా ఉంటుంది. న్యాయంగా విచారించాలి అక్కడ 14-15 ఉంటే బ్యాలెన్స్ అవుటు అవుతుంది. అదనంగా కాంగ్రెసువారు వోటు చేస్తే పూర్తిగా బ్యాలెన్సు పోతుంది. ఏ పర్పస్‌కోసమని కౌన్సిలర్సు అనుకున్నామో అది దెబ్బ తింటుంది.

శ్రీ జె. వెంగళరావు :—రంగదాసుగారికి చెప్పండి.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— మునిసిపల్ కార్యక్రమాలలో పార్టీలు లేవు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషను అధికార వికేంద్రీకరణ కొరకు పెట్టుకున్నాము. చిన్న ఏరియాలో ఎట్లా అడ్మినిస్ట్రేషను నడుపు కొంటాము అనేది ఈ అక్టుద్వారా నిరుపయోగం అయిపోయింది. నాలుగుసార్లు అయిదుసార్లు రద్దు చేయడం జరిగింది. అధికారులు సరిగా పని చేయకపోతే చీఫ్ మినిస్టరుగారు గుంజేయడం జరుగుతుంది. అట్లా కార్పోరేషనును రద్దు చేయడం కాదు. రీకాల్ సిస్టం పెట్టుకోవాలి పొరపాటు చేసిన కౌన్సిలరును కాని మేయరును కాని రీకాల్ చేసి వెనక్కు పిలచే అధికారం వోటర్సుకివ్వాలి. మునిసిపాలిటీలకు పంచాయత్సుకి రీకాల్ సిస్టం పెడితే బాగా నడుస్తుంది. బెటర్మెంటు టాక్సు కడుతున్నాం కాని ఏమీ రాదు. గజానికి నాలుగున్నర రూపాయలు ఆరు రూపాయలు కడుతున్నాం కాని నల్లా ఉండదు, లైటు ఉండదు. ఇల్లు కట్టుకోవాలంటే 200 గజాలుంటేనేగాని హైదరాబాదులో పర్మిషను యివ్వరు. ఢిల్లీలో 50 గజాలకు 100 గజాలకు పర్మిషను యిస్తారు. 200 గజాలు కొనుక్కోవాలంటే

50 రూపాయలు గజం చొప్పున కొనడానికి హరిజనులకు. గిరిజనులకు సాధ్యం కాదు. 50 గజాలున్న వారికి యిల్లు కట్టుకొనడానికి పర్మిషను యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. వెంకటేశం :- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. యిచ్చిన నోట్‌లో "In order to reserve twelve seats for the Scheduled Castes residing within the limits of Hyderabad Municipal Corporation and to provide a minimum number of twenty constituencies for the city of Secunderabad, the Government considered it necessary to amend the Act suitably." అన్నారు. చాలా సంతోషం. మునిసిపల్ ఆక్టు ప్రకారం కొన్ని సీట్సు రిజర్వు చేశారు. కొన్ని రిప్రజెంటేషన్సు వచ్చినవి షెడ్యూల్డుకాస్టు సీట్సు పెంచడానికి సికిందరాబాదులో ఉన్న సీట్సు పెంచడానికి 20 సీట్సు పెంచడానికి ఆక్టును అమెండు చేస్తున్నారు. దీనివల్ల యితర ప్రదేశాలలో ఉన్న జనాభాకు అన్యాయం జరుగుతుందని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. బేసిక్ ప్రిన్సిపుల్ అన్నింటికి ఒకటే ఉండాలి అని రిపోర్టు వచ్చింది. కొన్ని ఏరియాస్‌లో కౌన్సిలర్సు సంఖ్య పెంచడానికి మిగిలిన ఏరియాస్‌లో అన్యాయం జరుగుతుందని చెప్పకతప్పదు. మునిసిపల్ కార్పొరేషన్ యాక్టు ప్రకారం షెడ్యూల్డు కాస్ట్సుకు 12.50 p.m. రిజర్వ్ చేశాము అన్నారు. కాని పీపుల్స్ రిప్రజెటేషన్ యాక్టు కార్పొరేషన్‌కు ఎప్లయి కాదు. There are so many things which have not been taken into consideration. పాపులేషన్ బేసిస్ అంటే రూరల్ ఏరియాస్‌లో షెడ్యూల్డు కాస్ట్సుకు వేరే కాలనీస్ వున్నాయి ఇటువంటిచోట్ల అయితే ఆల్ ఆర్ మింగిల్డ్ టుగెదర్. పాపులేషన్ బేసిస్ ప్రకారం సీట్స్ పెట్టినప్పుడు there are other backwards which are more down-trodden than the Scheduled Castes. వారి డబ్బు నుంచి పెట్టాము. దాని కోసం వారి రిప్రజెంటేషన్ వచ్చినందు వల్ల సీట్స్ ఎన్‌హాన్స్ చేయడం జరిగిందని చెప్పడం సమంజసం కాదు. There is no particular area-therefore it should be taken into consideration based on the population of Hyderabad in 1965. ఇది పెట్టినప్పుడు ఇతర కమ్యూనిటీస్‌ను కూడ గమనింపవలసివుంటుంది. దీని రిప్రజెంటేషన్ పెంచి, ఇతరులకు అన్యాయం చేయడం సరైనది కాదు పాపులేషన్ బేసిస్ మీద 100 సీట్స్ మించకూడదన్నారు. 1955 లో హైదరాబాద్ పాపులేషన్ ఎంత, 1972 లో ఎంత ? ఇది సివిక్ బాడి కాబట్టి సీట్స్ పెంచవలసిన అవసరం ఏర్పడిందనీ చెప్పటం సరైనది కాదు. సివిక్ ఎమినిటీస్ హైదరాబాద్ లో హావ్ లెస్‌గా వున్నాయి. ది స్టాండింగ్ కమిటీస్ ఆర్ మోర్ పవర్‌ఫుల్ దాన్ ది మైన్ బాడీ. స్పెషల్ ఆఫీసర్ టరమ్ ఆగస్టు 74 లో అవుతుంది. అతని టరమ్ ఇంకో వన్ ఇయర్ అనడం కంటె అన్‌టిల్ ది ఎలక్షన్స్ ఆర్ హెల్డ్ పొడిగిస్తే బాగుంటుంది.

ఇక, ఎలక్షన్స్ విషయంలో ఓల్డ్ సిస్టమ్ విల్ కంటిన్యూ అన్నారు. In the old system of election so much of malpractice has been allowed. Even at the time of election of Mayor only rich classes can get a chance and the ordinary people do not come into picture at all, Compared to other Corporations' the Hyderabad City is an expanding one and its population is growing day by day. We have received lot of funds from the Centre. In this connection my sincere appeal

to the Corporation as well as to the Government is to see that the development of the City should be taken up as speedily as possible, so that this City which is the Capital of Andhra Pradesh is beautified.

శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, ఒక్క ప్రక్క మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ఎన్నికలు డిసెంబరు లోపు పూర్తి చేస్తామని చెప్పుతూ మరో ప్రక్క స్పెషల్ ఆఫీసర్ టరమ్ ఒక్క సంవత్సరం పొడిగిస్తామని చెప్పడం వల్ల ఎన్నికలు తిరిగి వాయిదా పడతాయేమోనన్న అనుమానం కలుగుతున్నది. అందువల్ల డిసెంబరు ఆఖరువరకే స్పెషల్ ఆఫీసర్ టరమ్ పొడిగించాలని కోరుతున్నాను. ఇక, ఎన్నికలలో పాత పద్ధతి కాకుండా జనరల్ ఎన్నికలలో మాదిరి ముద్ర వేసే పద్ధతి ప్రవేశపెట్టాలని మనవి చేస్తున్నాను. వార్డుల విభజన విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. అలా కాక సక్రమంగా విభజన జరిగేటట్లు చూడాలి కార్పొరేషన్‌లో లంచగొండితనం తీవ్రంగా వున్నట్లు చాలామంది సభ్యులు చెప్పారు. సరోజని పుల్లారెడ్డిగారు ఇదివరకు మేయర్‌గా పని చేశారు. వారు చేసిన ఎలిగేషన్స్ సామాన్యమైనవి కావు. కార్పొరేషన్‌లో గట్టి చర్యలు తీసుకొని అటువంటి వాటికి అవకాశం ఇవ్వకూడదని మనవి చేస్తున్నాను కార్పొరేషన్‌లో ఇంజనీరింగు సిబ్బంది, వారి క్రింద పనిచేసే వర్క్ చార్జ్‌డ్ సిబ్బంది వున్నారు వారు 15 సంవత్సరాల నుండి పని చేస్తున్నా ఇంతవరకూ పర్మనెంట్ కాలేదు. వారిని పర్మనెంట్ చేస్తూ వారికి సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను. వారిని పర్మినెంట్ చేసి లీవ్ ఫెసిలిటీ, ప్రమోషన్ ఫెసిలిటీలు కల్గించాలి యం.యల్.ఎ లను ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా పెట్టారు. అది బాగానే వుంది. మేయర్ ఎన్నికలలో పాల్గొనేటట్లు చేస్తే యం. ఎల్. ఎ. తన పలుకుబడి ఉపయోగించే ప్రమాదం వుంది కనుక ఇప్పుడున్న పద్ధతి బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇక పాత సిటిలో అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ అమలు జరుగడంలేదు. మురికి, కుళ్లు ఎక్కువగా వుంటున్నది అక్కడ డ్రయినేజ్ సౌకర్యాలు లేవు. ఆ ప్రాంతాన్ని కూడ పరిశుభ్రంగా వుంచవలసిన బాధ్యత వుంది. కార్పొరేషన్ సిబ్బంది, స్కావెంజెర్స్ పరిస్థితి మెరుగు పరచాలి. వారికి లీవ్ సౌకర్యాలు కలుగ చేయాలని కోరుతూ, వార్డుల విభజన సక్రమంగా జరగాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ యం. వి. కృష్ణారావు :—అధ్యక్షా, దాదాపు 10 మంది సభ్యులు దీనిపై మంచి సూచనలు చేశారు. కొందరు సభ్యులు డిలిమిటేషన్ ఆఫ్ సీట్స్ విషయంలో హైదరాబాదు, సికింద్రాబాదుకు ఎందుకు తేడా చూపాలు అని అడిగారు. ఇదివరలో ఈ రెండు కార్పొరేషన్స్ సెపరేట్‌గా వుండేవి. వాటిని మెర్జ్ చేసినప్పుడు వారు కొన్ని కావాలని కోరడం జరిగింది. వారికి
1.00p. m. సరైన అవకాశాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది 24 నుండి 16 కు తగ్గిపోతుంది చాలా డిస్పారిటీ వస్తుంది సీట్సు ఎక్కువ కావాలని కోరారు. అందుకని 20 సీట్సుకు తగ్గకుండా ఏర్పాటు చేయడం జరిగింది. రిజర్వుడు సీట్సు ఒక హరిజనులకే గాకుండా యితర ట్రైబ్స్‌కు మైనార్టీస్‌కు యివ్వమని చెప్పారు. యిది హరిజనులకు ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్స్ అఫిషియో కౌన్సిలర్స్

గురించి గౌరవ సభ్యులు సూచనలు చేశారు. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలలో ఓటింగు హక్కు వుండాలని అన్నారు. దానికి ముఖ్య మంత్రిగారు జవాబు చెప్పారు. అక్కడ డైరక్టుగా ఎన్నుకోబడినవారికే ఆ హక్కు వుండాలనుకోవడం జరిగింది. మిగతా కమిటీస్ లో హక్కు వుంటుంది. స్పెషల్ ఆఫీసరు టర్మ్ యిదివరకు 4 సంవత్సరాలు వుండినది. యిప్పుడు 5 సంవత్సరాలకు పెంచడానికి నిర్ణయము తీసుకోవడం జరిగింది. ఏ పరిస్థితుల లోను ఎన్నికలను వాయిదా వేసే సమస్య లేదు. ఎన్నికలు జరిగిన తరువాత వారి టర్మ్ అయిపోతుంది. దీనిలో ఎక్స్ ఆఫిషియో మెంబర్సుగా శాసనసభ్యులు, డైరక్టుగా ప్రజలచేత ఎన్నుకోబడినవారు, అట్లాగే లోకసభ మెంబర్సు, ఎం.ఎల్.సి లు కూడా వున్నారు. రాజ్యసభ మెంబర్సుకు లేదు. వారు చాలాకొద్దిగా వుండవచ్చు, ప్రజల సంబంధాలు లేని పరిస్థితులు వుండవచ్చు...

శ్రీ సి వి. కె. రావు :—మంత్రిగారు చెప్పేది లాజికల్ గా వుందా?

శ్రీ యం. వి. కృష్ణారావు :—సమితుల్లో కూడా రాజ్యసభ మెంబర్సుకు ఓటింగు హక్కు లేదు. ఎం.ఎల్.ఏస్ కు లోకసభ మెంబర్సుకు వుంది. అవసరము వుంటే దానిని పరిశీలన చేసుకోవచ్చు. జనరల్ గా సభ్యులు యీ విషయాల మీద డిస్కషన్ చేశారు. భోతే కరప్షన్ గురించి చెప్పారు. కరప్షన్ లేకుండా చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఎక్కడైనా ఏదైనా జరిగిందని తెలిస్తే ప్రభుత్వం ఎంక్వయిరీ వేసి చర్యలు తీసుకుంటున్నది. కరప్షన్ లేకుండా చేయాలని ప్రభుత్వ వుద్దేశం. లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ ఓటింగు విషయం చెప్పారు. స్పెషల్ ఆఫీసరు 31 డిశంబరు వరకు పెడితే బాగుంటుంది అన్నారు. ఎలక్షన్ అయిన తరువాత ఆగిపోతుందని మనవి చేస్తున్నాను. బ్యాలట్ పేపర్సు వుండాలని రంగదాసుగారు చెప్పారు ఇదివరకు జరిగిన పద్ధతిలోనే ఓటింగు సిస్టం జరుగాలని నిర్ణయం చేయడం అయింది. అది సరైన పద్ధతి కాదని తెలితే నెక్స్ట్ టైము పరిశీలన చేసుకోవచ్చు.

శ్రీ కె. రంగదాసు :—అందులో ఏమి కష్టం వుంది ? ఎలక్షన్సులోగా పెడితే బాగుంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—జనరల్ ఎలక్షన్సు మాదిరి మార్కింగ్ సిస్టం పెడుతారు.

శ్రీ యం. వి. కృష్ణారావు :—ముఖ్యంగా సి.వి.కె. రావు గారు చెప్పారు. వారు చాలా మేధావులు, బుద్ధిజీవులు, వారు దయతో యీ వాడు మహాతు రిమార్క్సు పాసు చేశారు. వీరేశలింగం పంతులు గారిని బ్రిటిష్ వారి తొత్తు అన్నారు. జయప్రకాశ నారాయణ గారిని పిచ్చివాడు అన్నారు. మూడవది, ప్రభుత్వానికి బుద్ధిలేదు అన్నారు. ఆయన బుద్ధిజీవులు, పెద్ద మేధావులు. బ్రిటిష్ రాజ్యానికి వెళ్లి చదువు నేర్చుకొని వచ్చినారు. అటువంటి రిమార్క్సు పెద్దవారిని గురించి చేయకూడదని మనవి చేస్తున్నాను. వ్యక్తులను పట్టుకొని మాట్లాడడం భావ్యం కాదు. ఇక ముందు అలా చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—నలుపు నలుపు అని, తెలుపు తెలుపు అని చెబితే తప్పు ఏమి వుంది ?

శ్రీ యం. వి. కృష్ణారావు :— ఆయన సిద్ధాంతం ప్రకారము ఆయన పోతున్నాడు, వీరేశలింగం పంతులుగారు ఆయన నమ్మిన సిద్ధాంతం ప్రకారం పోయాడు. మీకు నమ్మకం లేకపోవచ్చు, అంతమాత్రం చేత యితరులను విమర్శించవద్దు అని మనవి చేస్తున్నాను. పోతే యివి చిన్న అమెండుమెంట్సు. యీ బిల్లును పాసు చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1974 (as passed by the Legislative Council) be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker :—The question is:

"That Clauses 2 to 8 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2 to 8, Clause I, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. V. Krishna Rao:—Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1974 (as passed by the Legislative Council) be passed."

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That the Hyderabad Municipal Corporation (Amendment Bill, 1974 (as passed by the Legislative Council) be passed".

The motion adopted.

## MESSAGE

### (From the Chairman, Legislative Council)

re : RETURNNING, WITHOUT ANY RECOMMENDATION, THE A. P. APPROPRIATION (No. 4) BILL, 1974.

Mr. Speaker :—There is a message from the hon. Chairman, Legislative Council which reads as follows:

" In accordance with Rule 150 of the Rules of Procedure and the conduct of Business in Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1974 which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 27-7 74 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

## ANNOUNCEMENT

### re: LAST DATE FOR WITHDRAWAL OF NOMINATIONS FOR ALL COMMITTEES.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, హౌస్ కమిటీస్‌కు యివాళ లాస్ట్ డేట్, అడ్జస్ట్ చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 8వ తేదీ వరకు వాయిదా వేయించాలని ప్రతిపక్షము తరఫున కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—8 వ తేదీవరకు అంటె వప్పుకుంటాము, తరువాత అంటే గాదు.

Mr. Speaker :—Why not we have it up to 7th The time fo withdrawals with the consent of the House is extended upto 7tl August, 1974, (1-30 p.m. on 7-8-74).

The House now stands adjourned till tomorrow at 8-30 a.m.

(The House then adjourned to meet again at 8-30 a. m on Thursday, the 1st August, 1974.) 1.10 p.m